జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## డిసెంబర్ 1నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

**మంత్రి కిరణ్ రిజిజు అధికారికంగా వెల్లడి**

న్యూఢిల్లీ,నవంబర్8(ప్రజాజ్యోతి): భారత పార్లమెంట్ శీతాకాల సమావేశాల తేదీలు ఖరారయ్యారు. ఈ మేరకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అధికారికంగా వెల్లడించారు. మొత్తంగా 19 రోజులు

మిగతా12లో..

## న్యూస్ పేపర్‌లో భోజనం వడ్డింపా

**మధ్యప్రదేశ్ ప్రభుత్వంపై రాహుల్ మండిపాటు**

న్యూఢిల్లీ,నవంబర్8(ప్రజాజ్యోతి): మధ్యప్రదేశ్‌లో కొంతమంది చిన్నారులకు న్యూస్‌పేపర్‌లో మధ్యాహ్న భోజనం వడ్డించినట్లు కనిపిస్తున్న

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 09 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 244 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:12 AM , సూర్యాస్తమయం : 05:53 PM. దిన ఆనందాది యోగము : గదా యోగము , ఫలితము: కార్య నాశనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు

**పూర్తిగా గతితప్పిన ఆటోమేటిక్ వ్యవస్థలు**

**విమానాల రద్దు.. ప్రయాణికుల ఆందోళన**

హైదరాబాద్,నవంబర్8(ప్రజాజ్యోతి): రెండు రోజుల నుంచి భారత్‌లోని పలు విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి ఢిల్లీలోని ఏటీసీ ఆటోమేటిక్ వ్యవస్థ పని చేయలేదు. దీంతో వందల విమానాలు రద్దు చేయాల్సి వచ్చింది. మధ్యాహ్నానికి ముంబైలో అదే పరిస్థితి ఏర్పడింది. ఇంకా అక్కడ పరిస్థితులు ఇప్పుడిప్పుడే కొలిక్కి వస్తున్నాయి. ఇప్పుడు తాజాగా హైదరాబాద్‌లో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. ఇలా వరుసగా విమానాశ్రాయాల్లో జరుగుతున్న మిగతా 2లో..

## భారత కంట్రోల్ వ్యవస్థపై సైబర్ దాడి?

**సాంకేతిక లోపంపై పలు అనుమానాలు**

**ఆలస్యంగా నడుస్తున్న 800 విమానాలు**

న్యూఢిల్లీ,నవంబర్8(ప్రజాజ్యోతి): ఇప్పటివరకు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన సైబర్ దాడులు ఎక్కువగా ఎదుర్కొన్నాం. ఆ ఘటనలకు సంబంధించిన వార్తలు విన్నాం. ప్రస్తుతం ఏకంగా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టంపై సైబర్ దాడి జరగడం ఇప్పుడు పెద్ద తలనొప్పిగా మారింది. ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆటోమేటిక్ మెసేజ్ స్విచ్చింగ్ సిస్టంలో సాంకేతిక లోపం ఏర్పడి మిగతా 2లో..

## రాష్ట్రంలో రహదారులకు మహర్దశ

**రూ.60,799 కోట్లతో రోడ్ల నిర్మాణం**

**మంత్రి కోమటిరెడ్డి వెల్లడి**

హైదరాబాద్, నవంబర్ 8(ప్రజాజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా రహదారులకు మహర్దశ పట్టనుందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. వీటి నిర్మాణానికి సర్కార్ శ్రీకారం చుట్టింది. దాదాపు రూ.60,799 కోట్లతో రోడ్లను నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నిధుల మంజూరు సర్కార్ ఆమోద ముద్ర వేసింది. రహదారుల నిర్మాణానికి నిధుల మంజూరు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,

మిగతా 12లో..

# ఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తోంది

- బీజేపీ కుట్రలు మేం బయటపెట్టాం
- అయిఆ చర్యలు ఈసీ తీసుకోవట్లేదు
- బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది
- ఓట్ చోరీపై రాహుల్ ఎనలేని పోరాటం
- 5 కోట్ల మందికిపైగా మద్దతు ఇచ్చారు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్,నవంబర్8(ప్రజాజ్యోతి): దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా భారతీయ జనతా పార్టీ అవకతవకలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. గాంధీ భవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మిగతా 2లో..

## వేడెక్కుతున్న బీహార్ ఎన్నికల ప్రచారం

**బీహార్ చేపల కోసం పెద్దపెద్ద వాళ్లు వస్తున్నారు**

**రాహుల్ చేపలవేటపై మోడీ వ్యంగ్యాస్త్రాలు**

పాట్నా,నవంబర్8(ప్రజాజ్యోతి): బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికార, విపక్ష పార్టీలు పదునైన వ్యాఖ్యలతో విమర్శలు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల చేపలవేట కోసం మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగారు. దానిని ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. బిహార్ చేపలను చూడటానికి పెద్దపెద్దవాళ్లు వస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో మిగతా 12లో..

## పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఘర్షణలు

**శాంతి చర్చలు విఫలమవడంతో ఘర్షణ**

**సైనికులు, పౌరులతో సహా వందల మంది మృతి**

ఇస్లామాబాద్, నవంబర్8(ప్రజాజ్యోతి): పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య నెలకొన్న సరిహద్దు ఉద్రిక్తతలను తగ్గించేందుకు జరిగిన శాంతి చర్చలు విఫలమయ్యాయి. ఖతార్, టర్కీ దేశాల మధ్యవర్తిత్వంలో ఇస్తాంబుల్‌లో రెండు రోజుల పాటు జరిగిన ఈ సమావేశాలు ఎటువంటి ఫలితం తేలకుండానే ముగిశాయి. చర్చలు విఫలమవడానికి పాకిస్థాన్ మిగతా 2లో..

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై పోలీసుల ప్రత్యేక ఆంక్షలు

**మద్యం దుకాణాలు, హోటళ్లు మూసివేత**

**నియోజకవర్గం పరిధిలో 144 సెక్షన్ విధింపు**

హైదరాబాద్,నవంబర్8(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉపఎన్నికను పురస్కరించుకుని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు వీలుగా నియోజకవర్గ వ్యాప్తంగా కఠిన ఆంక్షలు విధిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఉపఎన్నిక పోలింగ్ సందర్భంగా ఈ నెల 9వ తేదీ (ఆదివారం) సాయంత్రం 6 గంటల నుంచి 11వ తేదీ (మంగళవారం) మిగతా 2లో..

# రేవంత్ సభలకు జనం కరువు

**కొడంగల్ నుంచి జనాలను రప్పిస్తున్నారు**

**జూబ్లీహిల్స్ ప్రచారంలో హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్,నవంబర్ 8(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి కర్రు కల్చి వాత పెట్టబోతున్నారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి రోడ్ షోలకు జూబ్లీహిల్స్ ప్రజలు రావడం లేదని తన సొంత నియోజక వర్గం కొడంగల్ నుంచి జనాలను ఇక్కడికి రేవంత్ రెడ్డి తరలిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు మిగతా 2లో..

## రేవంత్‌లో జూబ్లీహిల్స్ భయం

**మీడియా సమావేశంలో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి**

హైదరాబాద్,నవంబర్8(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలో భయం మొదలైందని.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల తర్వాత పదవీగండం పొంచి ఉందని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి అజెండాపైనే జూబ్లీహిల్స్ ప్రజలు ఓటు వేయబోతున్నారని జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎస్ నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిగతా 2లో..

## నోబెల్ శాస్త్రవేత్త జేమ్స్ డి వాట్సన్ కన్నుమూత

**వృద్ధాప్య సమస్యలతో మరణించినట్లు ప్రకటన**

న్యూయార్క్, నవంబర్8(ప్రజాజ్యోతి): జీవం ఉనికికి కారణమైన జన్యు పదార్థం డీఎన్ఏ నిర్మాణాన్ని కనుగొన్న అమెరికన్ శాస్త్రవేత్త జేమ్స్ డీ వాట్సన్ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్య సంబంధిత సమస్యలతో 97 వయసులో కన్నుమూశారు. న్యూయార్క్‌లోని కోల్డ్ స్ప్రింగ్ హార్బర్ లేబొరేటరీ ఈ విషయాన్ని

మిగతా 12లో..

## ఆఫ్రికా పర్యటనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**రాష్ట్రపతితో వెళ్లనున్న డీకే అరుణ**

హైదరాబాద్,నవంబర్8(ప్రజాజ్యోతి): రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఆఫ్రికాలో జరిపే అధికారిక పర్యటనలో మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ పాల్గొననున్నారు. భారత ప్రతినిధి బృందంలో సభ్యురాలిగా ఆమె ఈ పర్యటనకు ఎంపికయ్యారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై తెలంగాణకు

మిగతా 2లో..

## బిజెపికి ఎల్లవేళలా ప్రవాసుల ఆదరణ

**జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ అండగా నిలవాలి**

**కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్**

హైదరాబాద్,నవంబర్8(ప్రజాజ్యోతి): ఇద్దరు సభ్యుల బీజేపీ.. ఇప్పుడు దేశంలోనే ఎక్కువ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీగా నిలవడంలో ప్రవాసీల పాత్ర మరువరానిదని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్థిరపడిన ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులతో కలిసి భారతీయ జనతా పార్టీ ప్రత్యేకంగా ఆత్మీయ సమ్మేళనాన్ని సోమాజిగూడలోని ఓ హోటల్‌లో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలోనూ భారతీయ జనతా పార్టీ జెండా రెపరెపలాడించడంలో ప్రవాసీలు అత్యంత కీలక పాత్ర పోషించారన్నారు.ఎన్నో ఉద్యమాల తరువాత తెలంగాణ పుట్టిందన్న ఆయన పదేళ్ల పాటు కుటుంబ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందన్నారు. మిగతా 2లో..

## ఆట మొదలు పెడతా.. తడాఖా చూపిస్తా

**కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఆగం**

**మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్,నవంబర్ 8(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పాలనలో ప్రజలు అవస్థలు పడుతున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. రానున్న రోజుల్లో ఆట మొదలు పెట్టినప్పుడు తానేంటో చూపిస్తానని.. బీఆర్ఎస్, కాంగ్రెస్ కాళ్ల కింద భూమి కదలాలన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. .. తెలంగాణ బిడ్డలు బలిదానం చేసింది కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా కాదా అని ప్రశ్నించారు. బలిదానం చేసుకున్నది కేసీఆర్ కుటుంబానికి బానిసలుగా ఉండడం కోసం కాదని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అధికారం ఉన్నప్పుడు మజ్లిస్ పెత్తనం చేస్తుందని ఆయన ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధి కోసం మిగతా 2లో..

# సంపాదకీయం

## ప్రభుత్వ సంక్షోభ హాస్టళ్లు !

సంక్షేమ హాస్టళ్లు సంక్షోభ హాస్టళ్లుగా మారుతున్నాయి. ఉమ్మడి ఎపిలో ఎలా ఉన్నాయో..ఇప్పుడు రాష్ట్రం రెండుగా విడిపోయాక కూడా వాటి స్వరూప స్వభావాలు మారలేదు. పిల్లల పేరు చెప్పి కొందరు పందికొక్కుల్లా బలుస్తున్నారు. వార్డెన్లు భయం లేకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. అన్నింటికి మించి సంక్షేమ హాస్టళ్లో కాలం వెళ్లదీస్తున్న పిల్లల జీవితం ఎప్పుడు ఎలా ముగుస్తుందో తెలియడం లేదు. అమ్మాయిలైతే బలవంతపు అత్యాచారాలకు గురవుతున్నారు. ఇదో రకమైన హింస. ఇందులో బయటకు వచ్చే కేసులు కొన్ని మాత్రమే. ఇకపోతే సరైన ఆహారం ఉండదు. సరైన వసతి ఉండదు. నాసిరకం ఆహారంతో వాంతులు విరేచనాలతో ఆస్పత్రి పాలు కావడం, అందులో కొందరు మృత్యువాత పడడం... తలంలిదండరులకు క్షోభ మిగల్చడం అన్నది భేతాళ కథల్లా సాగుతున్నాయి. ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ హాస్టళ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. హాస్టళ్లలో ఉండే పిల్లలను పురుగుల్లా చూస్తున్నారు. ఎలాంటి రక్షణ ఉండదు. తల్లిదండ్రులకు దూరంగా ఇక్కడ ఇంత తింటూ చదువుకుందామని వచ్చిన వారికి ఈసడింపులు షరామామూలే. పదేళ్లపాటు తెలంగాణను ఏలిన కల్వకుంట్ల కుటుంబం హాస్టళ్లను బాగుచేసివుంటే ఇవాళ జరుగుతున్న ఘోరాలు జరిగేవా అన్నది ఆలోచించాలి. కానీ వారు చేయలేదు. తమ కాలంలో జరిగిన అనర్థాలే ఇప్పుడూ జరుగుతున్నాయి. వీటిపై గగ్గోలు పెట్టడం కెటిఆర్, హరీష్ రావులకు అలవాటయ్యింది. ఎపిలో కూడా ఇంతకుమించి ఘటనలు జరుగుతున్నాయి. ఘనత వహించిన చంద్రబాబు పాలనలో కూడా వాటి రూపురేఖలు ఏమీ మారడం లేదు. విద్య,వైద్యానికి పెద్దపీట వేయాల్సిన పాలకులు ఓట్ బ్యాంకు రాజకీయాలతో డబ్బు వృధా చేసే పథకాలను మోస్తున్నారు. ఇకపోతే అక్షరాస్యతలో బాగా వెనుకబడిన గిరిజన ప్రాంతాలపై ప్రేమ ఒలకబోయడమే తప్ప నిజంగానే వారిని ఉద్ధరించే కార్యక్రమాలు శూన్యం. గిరిజన ప్రాంతాలలో అక్షరాస్యత పెంచాలనే లక్ష్యంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 గిరిజనులకు విద్య, రక్షణ, సదుపాయాలు కల్పించాలని పేర్కొంది.గిరిజనుల విద్య కోసం చేసిన కృషిని కూడా విస్మరించలేం. అయితే అది వారు స్వయంగా ఎదిగేలా చేయడం లేదన్నదే బాధ. ఈ క్రమంలో ఆశ్రమ, గురుకుల పాఠశాలలు, గిరిజన ప్రాథమిక పాఠశాలలను నెలకొల్పి అక్షరాస్యత కోసం, విద్య కోసం సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేసినా వాటిని బలోపేతం చేయడంలో ఇరు రాష్ట్రాల్లో పాలకులు విఫలం అయ్యారు. గిరిజనులకు విద్యను అందిస్తూ వారిని అన్ని విధాలా సామాజిక వివక్షతల నుంచి, దోపిడీ నుంచి రక్షించాల్సి ఉంది. వారు చదువుసంధ్య లేక కేవలం గూడేలకు పరిమితం కాకుండా చూడాలి. షెడ్యూలు ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలను ప్రకటించింది. అయినా వారి గూడాలకు నేటికీ రోడ్డు లేదు. సరైన చదువు, వైద్యం లేదు. అనేక ప్రాంతాల్లో గిరిజన హాస్టళ్లు బాలారిష్టాలతోనే కొనసాగుతున్నాయని ఆయా ప్రాంతాలలో జరిగే సంఘటనలే నిరూపిస్తున్నాయి. నేటికీ గిరిజన ప్రాంతాల నుండి ఆసుపత్రికి రావాలంటే డోలీ మోతలు చూస్తున్నాము. ఆ ప్రాంత ప్రజలపైగల బాధ్యతా రాహిత్యం విద్యార్థులు చదువుకునే సంక్షేమ గృహాలపై కూడా కొనసాగుతున్నది. ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్నపుడు తాగునీరు లేక, మరుగుదొడ్లు లేక రోగాల బారినపడి చనిపోయిన ఘటనలను చూశాం. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లోని కురుపాం మండల కేంద్రంలోగల గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన ఘటన వరకు రాష్ట్రాన్ని కుదిపివేశాయి. ఇద్దరు బాలికలు చనిపోవడం, 138 మంది పచ్చ కామెర్లతో ఆసుపత్రిపాలు కావడం సంక్షేమ హాస్టళ్ల పట్ల ప్రభుత్వం ఏ విధంగా శ్రద్ధ చూపుతున్నదో అర్థం అవుతున్నది. క్వాంటం కంప్యూటింగ్, ఎఐ అంటూ నిత్యం వ్లలె వేస్తున్న చంద్రబాబు ఈ హాస్టల్ల దుస్తజతి తెలుసుకోక పోవడం దురదృష్టకరం. తెలుగు రాష్ట్రాల్లో గిరిజన సంక్షేమ హాస్టళ్లు ఎక్కువ శాతం సౌకర్యాల లేమితో కునారిల్లుతున్నాయి. బాలికల వసతి గృహాలు సరిపడినన్ని లేక అత్యంత దయనీయంగా వున్నాయి.. పాఠాలు బోధించడానికి, బాలికలు నిద్రించడానికి, సామానులు భద్రపరచడానికి, భోజనాలు చేయడానికి అన్నింటికీ ఒకటి రెండు గదులతో సరిపుచ్చు తున్నారు. చెప్పాలంటే గురుకులాలు సమస్యల నిలయాలుగా ఉన్నాయి. బాలికల ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు ఒక్క ఆశ్రమ పాఠశాలలో కూడా ఎ.ఎన్.ఎం లు లేరు. గురుకులాలలో ఉన్నప్పటికీ తగిన మందులు, సౌకర్యాలు కల్పించడంలేదు. ఆశ్రమ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు భయపడి ఆందోళనతో స్వంత డబ్బులతో ఆరోగ్య కార్యకర్తలను నియమించుకుంటున్నారు. రెండు దశాబ్దాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. పాలకులు మారుతున్నా పరిస్థితులు మారడం లేదు. వార్డెన్ పోస్టులు శాశ్వత ప్రాతిపదికన లేనందున ఉపాధ్యాయులే ఒకవైపు బోధన మరోవైపు, పిల్లల బాధ్యత చూడటం జరుగుతోంది. వైద్యపరమైన సేవలు అందించడానికి సిబ్బంది లోపం కూడా విద్యార్థులకు శాపంగా మారుతున్నది. విద్యార్థుల అనారోగ్య పరిస్థితులలో మెడికల్ ఖర్చు భరించేందుకు తగిన నిధిని సమకూర్చడం లేదు. సంక్షేమ హాస్టళ్లలో చిన్నపిల్లల ఆలనా పాలన చూసే ఆయాలు గాని, టీచర్లు గాని ప్రత్యేకంగా లేకపోవడం వలన పిల్లల మానసిక, శారీరక, విద్యాపరమైన అంశాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. నిజానికి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలను ఏర్పాటు చేసి గుణాత్మక విద్యను అందివ్వాలి. తద్వారా సామాజికంగా, ఆర్థికంగా మెరుగైన జీవన పరిస్థితులు కల్పించాలి. బడులు లేక, ఉన్నాబడుల్లో టీచర్లు లేక, అసంపూర్ణ భవనాలు, చాలీచాలని వసతులు ఎక్కడికి వెళ్లినా దర్శనమిస్తున్నాయి. తాగునీటిది పెద్ద సమస్య. గిరిజన సంక్షేమ హాస్టళ్లలో పిల్లలు రోగాల బారినపడి పిట్టల్లా రాలిపోవడం చూస్తున్నాం. విషజ్వరాలు, పచ్చకామెర్లు, మలేరియా వంటి వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే ఈ రంగంపై నిర్లక్ష్యం తగదు. ఎప్పటికప్పుడు మౌలిక వసతులు కల్పించే విషయంలో బ్జడెట్ కేటాయింపులు పెంచాలి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా, మరమ్మతులు, వైద్య అవసరాలు, పోషక విలువలతో కూడిన మెనూ చార్జీల పెంపునకు నిధులు వుండాలి. పేదరికం, దోపిడీ, వెనుకబాటుతనం నుండి విముక్తి జరగాలంటే హాస్టళ్లను బలోపేతం చేయాలి. పాఠశాలలకు ఆయా హాస్టళ్లను అటాచ్ చేయాలి. ప్రత్యేకించి నిధులు పెంచాలి. అప్పుడే పేదలకు విద్య అందుతుంది.

బిజెపికి ఎల్లవేళలా

## ప్రవాసుల ఆదరణ

మొదటిపేజీ తరువాయి..

అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ఎంఐఎంతో ఒప్పందాలు చేసుకుని తమ ప్రభుత్వాలను నడిపాయని ఆరోపించారు. నవీన్ యాదవ్ అప్పుడు ఎంఐఎం.. ఇప్పుడు కాంగ్రెస్ తరఫున పోటీపడుతున్నాడని, ఈ పార్టీల ఒప్పందం ఎలా ఉందో తేటతెల్లం అవుతుందన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలు జూబ్లీహిల్స్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ఘనమైన బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దివాలా తీసిందన్నారు. కాంగ్రెస్ వచ్చాక పరిస్థితులు మరింత దిగజారాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ రానుందని, అందుకు జూబ్లీహిల్స్ గెలుపు నాంది కావాలని ఆకాంక్షించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు మాట్లాడుతూ దేశం, సమాజం కోసం బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఆట మొదలు పెడతా.. తడాఖా చూపిస్తా

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పే రోజులు ఎంతో దూరంలో లేవని అన్నారు. తెలంగాణ ప్రజలు అసలైన మార్పు కోరుకున్నారని కేంద్రమంత్రి తెలిపారు. రెక్కాడితే గానీ డొక్కాడని పేదల ఇళ్ళు కూల్చుతామంటే ప్రాణాలు తెగించి బీజేపీ పోరాడుతోందన్నారు. మూసీ పేరుతో పేదల గూడు కూల్చితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సోషల్ మీడియా చూడాలని.. భాష, పద్ధతి మార్చుకోవాలని ఆ రెండు పార్టీల నేతలకు హితవుపలికారు. అలాగే కేటీఆర్, కిషన్‌రెడ్డిని ఉద్దేశిస్తూ బ్యాడ్ బ్రదర్స్ అంటూ సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై కూడా కేంద్రమంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎవరు ఎవరికి బ్రదర్స్ అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పెద్ద బ్రదర్ కేసీఆర్, తర్వాత చిన్న బ్రదర్ హరీశ్ రావు అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజలకే తాము బ్రదర్స్ అని చెప్పుకొచ్చారు. మునుగోడులో భారత సైనికులను చైనా సైనికులు కొట్టారని కేసీఆర్ అంటే.. జూబ్లీహిల్స్‌లో భారత సైనికులను ముడ్డి మీద తన్నారని రేవంత్ రెడ్డి అంటున్నారని... అసలు పాకిస్థాన్ ఉగ్రవాదులను భారతదేశం ఏం చేసిందో ప్రపంచం అంతా లైవ్‌లో చూసిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

### రేవంత్‌లో జూబ్లీహిల్స్ భయం

మొదటిపేజీ తరువాయి..

మాగంటి గోపీనాథ్ తల్లితో ఎవరు మాట్లాడిస్తున్నారో అందరికీ తెలుసునన్నారు. రేవంత్ రెడ్డి ఓటమి భయంతో చేసే పనుల్లో ఇది ఒకటని.. రేవంత్ రెడ్డి డ్రగ్స్ మత్తులో మాట్లాడుతున్నట్లుగా ఉందన్నార్గు ÷ళివంత్ రెడ్డి సీఎంగా వచ్చాక డ్రగ్స్ సంబంధ నేరాలు ఎక్కువయ్యాయని.. పోలీస్ కమిషనర్లే నేరాల రేటు పెరిగిందని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపారన్నారు.సీఎం మానసిక స్థితి దెబ్బతిన్నట్లుందని.. సందర్భం లేకుండా మాట్లాడుతున్నారని.. ఆయనను చూసి సిగ్గు సిగ్గుపడేలా ఉందని విమర్శించారు. నిఘా పెట్టేందుకు కేసీఆర్ కమాండ్ కంట్రోల్ కడితే.. రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్‌లో కూర్చొని తమపై నిఘా పెడుతున్నాడని ఆయన ప్రశ్నించారు. ప్రగతిభవన్‌లో బుల్లెట్ ప్రూఫ్ కిటికీలు ఉంటే చూపించాలని సవాల్ విసిరారు. బు÷-లలెట్ ప్రూఫ్ కిటికీలు, కమాండ్ కంట్రోల్, సెక్రటేరియట్‌పై కమీషన్ వేయవచ్చు కదా.. బుల్లెట్ ప్రూఫ్ కిటికీలు చూపిస్తావా ప్రగతి భవన్‌ల ఎన్ని రూములున్నాయో చూపిస్తావా అంటూ ప్రశ్నించారు. దేశంలో ఎవరూ తిట్టని విధంగా వైఎస్సార్‌ను, సోనియా గాంధీని తిట్టింది రేవంత్‌రెడ్డియేననన్నారు. ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలను ఎన్ని రోజులు భయపెడుతావంటూ నిలదీశారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై పోలీసుల

## ప్రత్యేక ఆంక్షలు

మొదటిపేజీ తరువాయి..

సాయంత్రం 6 గంటల వరకు నియోజకవర్గం పరిధిలోని అన్ని మద్యం దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, క్లబ్బులను పూర్తిగా మూసివేయాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు జరగనున్న 14వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 15వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఈ ఆంక్షలు మళ్లీ అమల్లో ఉంటాయని వివరించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటంపై నిషేధం విధించారు. అదేవిధంగా, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై టపాసులు పేల్చడం, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం వంటి వాటిపై నిషేధం ఉంటుందని తెలిపారు. పోలీసు ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు.

## ఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తోంది

మొదటిపేజీ తరువాయి..

నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పోరాటంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ఇప్పటివరకు 5 కోట్ల మందికిపైగా ప్రజలు మద్దతు తెలిపారని వెల్లడించారు. లోక్‌సభతో పాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేసిన అవకతవకలను కాంగ్రెస్ పార్టీ ఆధారాలతో సహా నిరూపిస్తోందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కర్ణాటకలోని మహదేవ్‌పుర నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో జరిగిన భారీ తప్పిదాలు, బీజేపీ చేసిన మోసాలను రాహుల్ గాంధీ ఆధారాలతో సహా బయటపెట్టినా ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ చేసిన కుట్రలను రాహుల్ గాంధీ స్పష్టమైన రుజువులతో నిరూపించారని ప్రస్తావించారు. హర్యానాలో 25 లక్షలకుపైగా నకిలీ ఓటర్లు, 5 లక్షల డూప్లికేట్ ఓటర్లు, వందలాది తప్పుడు చిరునామాలు, వేలాది తప్పు ఫోటో వివరాలు ఉన్నాయని మహేష్ గౌడ్ వెల్లడించారు.

### భారత కంట్రోల్ వ్యవస్థపై సైబర్ దాడి?

మొదటిపేజీ తరువాయి..

దాదాపు 800 పైగా విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. శుక్రవారం సాయంత్రం నాటికి పరిస్థితులు సద్దుమణిగినా కానీ మన భారత కంట్రోల్ వ్యవస్థపై సైబర్ దాడి జరిగింది. ఇది ఆకాశంలో సిగ్నలింగ్ వ్యవస్థపై జరిగిన ఓ సైబర్ దాడి. దీన్నే జీపీఎస్ స్పూఫింగ్ అని పిలుస్తున్నారు.ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టంపై ఈ ప్రభావం పడింది. తద్వార విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అందించే కమ్యూనికేషన్ వ్యవస్థపై దీని ప్రభావం పడుతుంది. ప్రతిరోజు కొన్ని వేల విమానాలు ఆటోమేటిక్‌గా నడుస్తాయి. అయితే ఈ ప్రక్రియలో సమస్యలు ఏర్పడినప్పుడు మ్యానువల్ గా పనులు చేయాల్సి ఉంటుంది. తద్వారా ఈ ప్రక్రియ కూడా నెమ్మదిస్తుంది. అందుకే విమానాలు ఆలస్యంగా నడిచాయి. అయితే ఇటీవలి కాలంలో జీపీఎస్ స్పూఫింగ్ సంఘటనలు పెరుగుతూ వస్తున్నాయి. దీని ప్రభావమే ఢిల్లీ విమానాశ్రయం విమాన రాకపోకలపై పడింది. జీపీఎస్ స్పూఫింగ్ అనే సైబర్ దాడి విమానం లేదా పరికరాన్ని తప్పుదారి పట్టించడానికి ఇది ఒక నకిలీ సంకేతం అని చెప్పవచ్చు. అంటే నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకునే బదులుగా అది భిన్నమైన స్థానాన్ని ఎంచుకుంటుంది. జీపీఎస్ స్పూఫింగ్.. జీపీఎస్ జామింగ్ కంటే భిన్నమైంది. జామింగ్ సిగ్నల్స్ బ్లాక్ చేస్తుంది. కానీ జీపీఎస్ స్పూఫ్ విమానాన్ని తప్పుదారి పట్టిస్తుంది తప్పుడు సంకేతాలను ఇస్తుంది. అంటే ఒక విమానం హైదరాబాద్ మీదుగా ప్రయాణం చేయాల్సి వస్తే దాని నావిగేషన్ సిస్టం తమిళనాడు వైపుగా చూపిస్తుంది. దాని స్థాన డేటా పూర్తిగా గందరగోళంగా ఉంటుంది. కచ్చితంగా కోల్పోతుంది. ఇప్పుడు ఢిల్లీ విమానాశ్రయంలో కూడా ఇదే జరిగింది. తద్వారా సమస్య మరింత తీవ్రతరంగా మారింది. ఇక డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ డీజీసీఏ కూడా ఈ జీపీఎస్ స్పూఫింగ్ ఘటనపై దర్యాప్తు ప్రారంభించింది.

## విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు

మొదటిపేజీ తరువాయి..

పరిణామాలపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టింది. దేశంలోని వివిధ విమానాశ్రయాల్లోని ఏటీసీ ఆటోమేటిక్ వ్యవస్థ పని చేయలేదు. 36 గంటలు దాటిన తర్వాత ఢిల్లీ, ముంబై, శివమొగ్గ ఎయిర్‌పోర్టుల్లో పరిస్థితులు కంట్రోల్‌లోకి వస్తున్నాయి. అందుకే శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ ప్రాంతాలకు వెళ్లే విమానాలను రద్దు చేశారు. ఈ విషయాన్ని ప్రయాణికులకు చెప్పకుండా రద్దు చేయడం గందరగోళానికి కారణమైంది. తమకు ముందస్తు సమాచారం లేకుండా ఇలా చేయడం ఏంటని ప్రయాణికులు ఆందోళనబాట పట్టారు. దీంతో ఎయిర్‌పోర్ట్‌లో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి కౌలాలంపూర్, వియత్నాం, గోవా వెళ్లే విమానాలను అర్ధాంతరంగా రద్దు చేశారు. సాంకేతిక కారణాలతో ఈ చర్యలు తీసుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఢిల్లీ, ముంబై, శివమొగ్గ వెళ్లే విమానాలను కూడా రద్దు చేశారు. దీనికి మాత్రం అక్కడ ఏటీసీ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు. అర్ధరాత్రి వేళలో ఇలా నిర్ణయం తీసుకోవడంతో ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. ఎందుకు ఇలాంటి పని చేశారని సిబ్బందిని ప్రశ్నిస్తే రూడ్‌గా సమాధానం చెప్పారని మండిపడ్డారు. గంటల తరబడి ఎదురు చూస్తున్నా వారి నుంచి సరైన స్పందన రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రేవంత్ సభలకు జనం కరువు

మొదటిపేజీ తరువాయి..

రూ. 2, 500 ఇస్తామన్నారని.. అవి ఇవ్వకుండా ఈ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. మహిళలకు రూ. 2,500 రావాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఓటర్లకు సూచించారు. హామీలు ఎగ్గొట్టినా గెలిపించారని సీఎం రేవంత్ రెడ్డి మీకు ఇచ్చిన హామీలు అమలు చేయడని వివరించారు.శనివారం సాయంత్రం షేక్ పేట అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ.. దురదృష్టం కొద్ది మీరంతా అమితంగా ఇష్టపడి గెలిపించుకున్న మాగంటి గోపీనాథ్ అనారోగ్య కారణంగా చనిపోయారన్నారు.

## న్యూస్ పేపర్‌లో భోజనం వడ్డింపా

మొదటిపేజీ తరువాయి..

దృశ్యాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. ఇది చూసి తన హృదయం తల్లడిల్లిందన్నారు. ఇంత దయనీయ స్థితిలో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతు న్నందుకు అధికార నేతలు సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్‌లో కొంతమంది చిన్నారులకు మధ్యాహ్న భోజనాన్ని న్యూస్‌పేపర్‌లో వడ్డిస్తున్నట్లు తెలుసుకుని నా హృదయం ముక్కలైంది. ఈ పిల్లలపైనే మన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది. కానీ, వారికి కనీస గౌరవం దక్కడం లేదు. అక్కడ అభివృద్ధి అంతా భ్రమే. వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకొని అధికారంలోకి వస్తున్నారు. ఇటువంటి దుర్భర స్థితిలో పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నందుకు అధికార నేతలు సిగ్గుపడాలని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.శ్యోపుర్ జిల్లాలోని ఓ పాఠశాలలో ఈ వీడియో తీసినట్లు సమాచారం. ఈ వ్యవహారం కాస్త నెట్టింట వైరల్‌గా మారడంతో.. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌పై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలుస్తోంది. స్వయం సహాయక సిబ్బంది సేవలను నిలిపివేశారు. నెటిజన్లు దీన్ని ఖండించారు. మధ్యాహ్న భోజనం అనేది పిల్లల హక్కు అని పేర్కొన్నారు. పోషకాహారం పేరిట అనారోగ్యాన్ని వడ్డిస్తున్నారంటూ విమర్శించారు.

## డిసెంబర్ 1నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

మొదటిపేజీ తరువాయి..

సమావేశాలు కొనసాగనున్నాయి. డిసెంబర్ 1వ తేదీ నుంచి డిసెంబర్ 19వ తేదీ వరకు సమావేశాలు జరగనున్నాయి. శీతాకాల సమావేశాల నిర్వహణకు సంబంధించి కేంద్రం పంపిన షెడ్యూల్ కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారు. ఈ క్రమంలో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు.''పార్లమెంటరీ వ్యవహారాల అత్యవసర పరిస్థితులకు లోబడి, డిసెంబర్ 1 నుంచి 19 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహణ కేంద్రం ప్రతిపాదనను రాష్ట్రపతి ఆమోదించినట్లు కిరణ్ రిజిజు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో.. అతి త్వరలోనే సమావేశాల్లో చర్చించాల్సిన అజెండాలపై కూడా కేంద్రం కసరత్తులు ప్రారంభించింది. మరోవైపు ఈసారి శీతాకాల సమావేశాలు మరింత వాడివేడిగా జరగున్నట్లు తెలుస్తోంది.

## పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఘర్షణలు

మొదటిపేజీ తరువాయి..

బాధ్యతారహిత వైఖరే కారణమని ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ పాలకులు తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో ఇరు దేశాల మధ్య ఘర్షణలు కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. శనివారం ఉదయం తాలిబన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేశారు. "ఈ చర్చల్లో పాకిస్థాన్ తన భద్రతా వైఫల్యాలన్నింటినీ ఆఫ్ఘనిస్థాన్‌పై నెట్టే ప్రయత్నం చేసింది. అదే సమయంలో ఆఫ్ఘన్ భద్రతకు గానీ, తమ సొంత భద్రతకు గానీ బాధ్యత వహించడానికి ఎలాంటి సుముఖత చూపలేదు. పాక్ అనుసరించిన బాధ్యతారహితమైన, సహకరించని వైఖరి వల్లే చర్చలు విఫలమయ్యాయి" అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, పాకిస్థాన్ కూడా చర్చల్లో ఎలాంటి పురోగతి లేదని శుక్రవారమే అంగీకరించింది. అంతర్జాతీయ సమాజానికి ఇచ్చిన హామీ మేరకు తాలిబన్లు ఉగ్రవాదాన్ని అరికట్టడంలో విఫలమయ్యారని పాక్ ఆరోపిస్తోంది. ముఖ్యంగా, తమ దేశంలో అనేక దాడులకు పాల్పడుతున్న తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులకు ఆఫ్ఘన్ ప్రభుత్వం ఆశ్రయం కల్పిస్తోందని ఇస్లామాబాద్ ఆరోపిస్తోంది. అయితే ఈ ఆరోపణలను తాలిబన్లు ఖండించారు. ఏ దేశంపైనా దాడికి తమ భూభాగాన్ని ఉపయోగించుకోనివ్వబోమని, అదే సమయంలో తమ సార్వభౌమత్వానికి భంగం కలిగించే చర్యలను గట్టిగా ప్రతిఘటిస్తామని వారు స్పష్టం చేశారు. గత కొన్ని నెలలుగా ఇరు దేశాల సరిహద్దుల్లో ఘర్షణలు తీవ్రమయ్యాయి. అక్టోబర్ ప్రారంభం నుంచి జరిగిన దాడుల్లో ఆఫ్ఘన్ వైపు 50 మంది పౌరులు మరణించారని, 447 మంది గాయపడ్డారని ఐక్యరాజ్యసమితి తెలిపింది. మరోవైపు, తాలిబన్ల దాడుల్లో 23 మంది సైనికులు మరణించారని, 29 మంది గాయపడ్డారని పాక్ సైన్యం ప్రకటించింది. చర్చలు విఫలమవడంతో మధ్యవర్తిత్వం వహించిన ఖతార్, టర్కీలకు పాకిస్థాన్ కృతజ్ఞతలు తెలుపుతూనే, తమ ప్రజలను, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

### ఆఫ్రికా పర్యటనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

మొదటిపేజీ తరువాయి..

ప్రాతినిధ్యం వహించే ఈ కీలక పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా వాణిజ్యం, వ్యవసాయం, సాంకేతికత, సాంస్కృతిక మార్పిడి వంటి కీలక రంగాల్లో భారత్, ఆఫ్రికా దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడంపై ప్రధానంగా చర్చలు జరపనున్నారు. తెలంగాణ మహిళా నాయకత్వాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టేందుకు ఇదొక గొప్ప అవకాశంగా డీకే అరుణ భావిస్తున్నారు. గ్రామీణాభివృద్ధి, మహిళల పురోగతి, రైతుల సంక్షేమం కోసం ఆమె చేసిన సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిన నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ, "ప్రపంచ ప్రగతిలో తెలంగాణ పాత్రను మరింత బలంగా నిలబెట్టడమే నా లక్ష్యం. ఈ పర్యటన ద్వారా మహిళలు, రైతులు, యువతకు ఉపయోగపడే అవకాశాలను మన రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ పర్యటనతో భారత్-ఆఫ్రికా సంబంధాలు కొత్త దిశగా పయనిస్తాయని, అదే సమయంలో తెలంగాణ ప్రతిష్ఠ అంతర్జాతీయంగా ఇనుమడిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ

## మండల అధ్యక్షుడు గురునులే నారాయణ నారాయణ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా, నవంబర్ 8 ప్రజాజ్యోతి క్రైమ్ రిపోర్టర్ :** వాంకిడి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్నూల్ నారాయణ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా సీఎం చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు పండ్లు, మందులు పంపిణీ చేస్తూ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కార్యకర్తలు చెట్లు నాటారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గురు నారాయణ మాట్లాడుతూ, "సీఎం జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం కాంగ్రెస్ పార్టీ సంప్రదాయం. ప్రజల సమస్యలను పరిష్కరించడం మా ధ్యేయం. ఈ కార్యక్రమాలను గ్రామస్థాయికి విస్తరించి కొనసాగిస్తాం," అని తెలిపారు. అలాగే ఆయన మాట్లాడుతూ, "ప్రజల ప్రయోజనాలను విస్మరించి ప్రదర్శనాత్మక పాలనకే పరిమితమైందని, నిజమైన అభివృద్ధి ప్రజల మధ్య నుంచే వస్తుందని" విమర్శించారు. "ప్రజల సమస్యలు విని వాటి పరిష్కారానికి కృషి చేయడం నాయకుడి ప్రధాన బాధ్యత" అని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సెల్వ ట్కార్, పెంటు కోబ్రాగడే విలాస్, మాండోకర్ దాదాజీ, జాబోరే గణేష్, పొర్ల శంకర్, పందిట్ల గుండయ్య, దుర్గం ప్రశాంత్, శ్యామల రమేష్, పిరి సురేష్, మాజీ ఎంపీటీసీ ఉషారాణి, డి.కొండ మహేష్, మేస్త్రిరం ప్రభు, బెందరే కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని వాంకిడి, కమన, బంబర, సోనాపూర్, చిచిపెల్లి, నౌదరి, ఆర్లి గ్రామాల్లో కూడా కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీకి తమ మద్దతు ప్రకటించారు. కార్యక్రమం జాతీయ గీతంతో ముగిసింది.

## 16న నిర్మల్ జిల్లాలో చాత్తాద శ్రీ వైష్ణవ వివాహ పరిచయ వేదిక

**ఖానాపూర్ నవంబర్ 8(ప్రజాజ్యోతి) :** చాత్తాద శ్రీవైష్ణవ వివాహ పరిచయ వేదిక నవంబర్ 16న నిర్మల్ జిల్లా కేంద్రంలోనీ పెన్షనర్స్ భవన్ మున్సిపల్ కోర్టు కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా సంఘ అధ్యక్షులు వకుళ భరణం మధుసూదన్ నిర్మల్ డివిజన్ అధ్యక్షులు దాస్యం కృష్ణ స్వామి వివాహపరిచయ వేదిక కన్వీనర్ వకుళా భరనం కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఖానాపూర్ డివిజన్ చాత్తాద వైష్ణవ సంఘ అధ్యక్ష కార్యదర్శులు బండపాటి మనోహర్ స్వామి మంత్రరాజం దేవేందర్ తోపాటు సంఘ వ్యవస్థాపకులు శ్రీ పెరంబదూరి వెంకట్ నరసయ్యలను ఆహ్వానించారు వివాహ పరిచయ వేదికలో పాల్గొనే కుటుంబాలు 16 ఆదివారం ఉదయం 10గంటలకు 216 రూపాయలతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు పాల్గొనే అబ్బాయి అమ్మాయిలకు సంబంధించిన చాత్తాదశ్రీ వైష్ణవ (సాతాని) బిసి-డి 28 కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి ఉండాలన్నారు కార్యక్రమం నిర్మల్ జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవన్ మున్సిపల్ కోర్టు కార్యాలయాల సమీపంలో ఉందన్నారు వివాహ పరిచయ వేదిక ఉదయం 12 గంటల నుంచి ప్రారంభించబడతాయని ఈ కార్యక్రమంలో పెళ్లిళ్లు కాబోయే అబ్బాయి అమ్మాయిలతో పాటు వారి తల్లిదండ్రులు సంబంధించిన బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు కోరారు పూర్తి వివరాల కోసం 9347399485, 9849 881454 సెల్ నంబర్లను సంప్రదించాలని ప్రకటనలో కోరారు.

## కంకాలమ్మ, కేతేశ్వర స్వామి జాతర ఆహ్వాన పత్రిక డీసీసీ అధ్యక్షులకు అందజేత

**ఆసిఫాబాద్ నవంబర్ 08 ప్రజాజ్యోతి :** కుమురంభీం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావుకి, మాజీ ఎంపీపీ బాలెశ్వర్ గౌడ్‌కి కౌటాల కంకాలమ్మ, కేతేశ్వర స్వామి స్వయంభూ ఆలయం జాతర ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు రాపాల శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమం ఆసిఫాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు నవంబర్ 16, 2025న జరగనున్న కౌటాల జాతరలో పాల్గొని కంకాలమ్మ అమ్మవారిని దర్శించుకోవాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో రెబ్బెన మండల కాంగ్రెస్ అధ్యక్షులు లావుడ్య రమేష్, మైనార్టీ నాయకులు అసద్ భాయ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గం దేవాజీ, రెబ్బెన టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు వనమాల మురళీ, కలీమ్ భాయ్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్‌లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

**ఖానాపూర్ నవంబర్ 8 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రజా ప్రభుత్వ ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 56వ పుట్టినరోజు వేడుకలు ఖానాపూర్ లో శనివారం ఘనంగా మండల పార్టీ అధ్యక్షులు దొనకని దయానంద్ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయంలో ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా ఆయన కుటుంబంతో పాటు రాష్ట్రం సుభిక్షంగా శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని పార్టీ శ్రేణులతో సహా ప్రత్యేక పూజల్ని వేద పండితులు చక్రపాణి నరసింహా మూర్తి చే గావించారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు అనంతరం మోటార్ సైకిల్ల పై ర్యాలీగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంచారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మాజీద్ మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు యూసుఫ్ ఖాన్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్లు రాజురా సత్యం అంకం రాజేందర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలి సంతోష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల గంగా నరసయ్య పట్టణ మైనార్టీసెల్ అధ్యక్షులు షౌకత్ పాషా నాయకులు జన్నారం శంకర్ ఆసిఫ్ అలీ శెట్టి శామ్ మడగెల గంగాధర్ సార్ల నరసయ్య మదిర సత్యనారాయణ ద్యావతి రాజేశ్వర్ రాజు సంతోష్ ముషీర్ రాజేశ్వర్ అశోక్ జహీర్ భాయ్ సయీమ్ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ కుమారం సందీప్ సిబ్బంది తో పాటు పలువురు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# బేలలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఆదిలాబాద్ టౌన్ నవంబర్ 8 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను బేల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బేల మండల అధ్యక్షులు ఫైజుల్లా ఖాన్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు సమాచిత న్యాయం కలిపించాలనే ఉద్దేశ్యంతో ప్రజా ప్రభుత్వంను ఏర్పాటు చేసి విజయవంతంగా నడిపిస్తున్నారని అన్నారు.అదేవిదంగా రైతులకు,నిరుపేద వర్గాల ప్రజలకు, మహిళలకు అందరికి సంక్షేమ అభివృద్ధి పథకాలు చేరేలా ఆయన ఒక ఆశ కిరణంల వచ్చారని కొనియాడారు. ఇండ్లు లేని నిరుపేద కుటుంబనికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని అన్నారు. మరొక్కసారి కాంగ్రెస్ పార్టీ మరియు మండల ప్రజలందరి తరపున సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనసారా కోరుకుంటూ తెలంగాణ రాష్ట్రానికి మరో ఇరవై ఏండ్లు ముఖ్యమంత్రిగా సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజయ్ గుండవార్, మాజీ జెడ్పిటిసి రాందాస్ నాక్లే, మార్కెట్ వైస్ చైర్మన్ విలాస్ పటేల్, వామన్ వాంకడే, ఘన్ శ్యామ్ గవండే, మినుకు సుదాం రెడ్డి, రూప్ రావు వాంఖడే, అడే శంకర్, గేడం మాదవ్, చంద్రకాంత్ మడావి, కన్నె రాజు, అవినాష్ ఖడ్సే,ఘన్ శ్యామ్ గోడే, రమేష్ పటేల్, భీం రావ్, యువజన నాయకులు అవినాశ్ గోడే, సాగర్ టాక్రే శంకర్ భోక్రే, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్జపూర్ నల్ల పోచమ్మ పంచమ వార్షికోత్సవం

**ఖానాపూర్ నవంబర్ 8(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలం సూర్జపూర్ పరివాహక ప్రాంతంలో గల భక్తులతో నిర్మించిన శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ పంచమ వార్షికోత్సవం శనివారం ఉదయం ప్రారంభమైంది. ఆలయ వ్యవస్థాపకులుతోకల బుచ్చన్న ఆధ్వర్యంలో కార్యక్రమం కాగా ఇందులో మొదటి రోజు హోమానికి రాష్ట్ర బిజెపి నాయకులు రావుల రామనాథ్ పాల్గొని ప్రత్యేక పూజలు జరిపి అనంతరం ఆలయ కమిటీచే సన్మానింపబడ్డారు ఈ కార్యక్రమంలో యాగ్నిక పూజలు వేద పండితుడు చక్రపాణి నరసింహా మూర్తి సూర్జపూర్లొ స్వయంభుగా వెలిసిన లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ అర్చకులు, కోటపల్లి అనీష్, నితీష్ ఆచార్యుల పర్యవేక్షణలో జరుగుతున్నాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు హారతి మధ్యాహ్నం అన్నదానం కాగా 9న ఆదివారం అమ్మవారికి బోనాలు పోతరాజుల విన్యాసం ఉంటుందని ఆలయ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమాన్ని సుర్జాపూర్ గ్రామ స్తులతోపాటు పలు ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన విజయవం తం చేయాలని ఆలయ వ్యవ స్థాపకులు తోకల బుచ్చన్న కోరారు. బిజెపి నాయకులు దాద మల్లయ్య నాయుని సంతోష్ సత్య సాయి ట్రస్ట్ సభ్యులు విశ్రాంత ఉపాధ్యాయుడు చింతపండు సత్తెన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను బలోపేతం చేయండి

**- అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షురాలు సునీత**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 8, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీలను బలోపేతం చేయాలని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షురాలు సునీత ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన రెండో మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాట్లాడుతూ పోషన్ ట్రాకర్ యాప్ లో ఎఫ్ ఆర్ ఎస్ (ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్) విధానాన్ని రద్దు చేయాలని, ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ (ప్రైం మినిస్టర్స్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) విద్యను అంగన్వాడి సెంటర్స్ లోనే నిర్వహించాలని పిలుపునిచ్చారు. పియం శ్రీ విద్యను, ప్రీ-స్కూల్ విద్యను స్కూల్స్‌కు మార్చితే, పిల్లలు అంగన్వాడి సెంటర్స్ లో నిర్వహించే పోషకాహారం, ఆరోగ్య పరీక్షలు కోల్పోతారన్నారు. అంగన్వాడీ కేంద్రాలు పిల్లలకు చదువుతో పాటు ఆహారం, ఆరోగ్య సంరక్షణ కలిపి ఇస్తాయి, ఇది పిల్లల ఆకలి, ఆరోగ్య సమస్యలను తగ్గిస్తుందన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు చిన్న పిల్లల చదువు బోధనలో శిక్షణ పొంది ఉన్నారు. పల్లెల్లో లక్షలాది అంగన్వాడీలు ఉండటం వల్ల పేద, గ్రామీణ పిల్లలు సులభంగా అంగన్‌వాడీ కేంద్రాలలో చేరి, అందరికీ చదువు అందుతుందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు జి కిషన్,ఆదివాసీ గిరిజన సంఘం కార్యదర్శి తొడసం. శంభు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గంగారాము నూతన జిల్లా కమిటీ ఎన్నిక జిల్లా గౌరవ అధ్యక్షులు రాజమణిజిల్లా అధ్యక్షులు బి. లలిత ఉపాధ్యక్షులు .పద్మ, కమల, రజియా, లావణ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వి. శైలేజా సహాయ కార్యదర్శి కవిత, కళ,రాధా,భాగ్య, రమ్య,గీత జిల్లా కోశాధికారిబి. ప్రసాద జిల్లా కమిటీ సభ్యులు అనురాధ,జయశ్రీ, ఎమ్.సత్య, రాధా,హేమలత, ట్.రాతవ్వ, రాణి, మునేంద్ర, రత్నమాల, రాజేశ్వరి, సావిత్రి, నర్సమ్మ,

## అక్రమ కలప పట్టివేత

**జన్నారం, నవంబర్ 8 (ప్రజాజ్యోతి) :** జన్నారం డివిజన్ ఇంధనపెల్లి రేంజ్‌లోని లోతొర్రే గ్రామంలో ఇంధనపెల్లి ఎఫ్ఆర్వో లక్ష్మీనారాయణ, జన్నారం ఎఫ్ఆర్వో మమతల ఆధ్వర్యంలో శుక్రవారం సోదాలు నిర్వహించగా అక్రమంగా నిల్వ ఉంచిన 24 టేకు దుంగలను పట్టుకోవడం జరిగిందని,పట్టుకున్న కలప విలువ సుమారు రూపాయలు లక్ష ఉంటుందని తెలిపారు. అక్రమంగా కలప నిలువ ఉంచిన నేరస్తుని కోసం విచారణ చేస్తున్నామని తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు అనాధికార టేకు కలపను వాడకూడదని యూపీవీసీ, డబ్ల్యూ పిసి లాంటి రెడీమేడ్ దర్వాజలు తలుపులు వాడుకోవాలని ఇంధనపెల్లి రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. అంతేకాకుండా అక్రమంగా కలప రవాణా చేసిన, ఇసుక రవాణా చేసిన వన్యప్రాణాలను వేటాడిన వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడును హెచ్చరించారు. ఈ సోదాల్లో డిఆర్ఓ విజయ్, సెక్షన్ అధికారులు హనుమంతరావు, శివకుమార్, పురుషోత్తం, భోజ నాయక్, బీట్ అధికారులు పోచయ్య, తన్వీర్, మక్బూల్, అమృత రావు, లవన్, విజయ్ బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయిలో కిష్టాపూర్ విద్యార్థినుల ప్రతిభ

**జన్నారం, నవంబర్ 8 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర కళోత్సవాలలో భాగంగా రాజేంద్రనగర్ లోని తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ హైదరాబాద్ వేదికగా నిర్వహించిన ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్ ఇన్ ఇంగ్లీష్ రాష్ట్రస్థాయి పోటీల్లో మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు అత్యుత్తమ ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి రెండో బహుమతి సాధించారు. విద్యార్థినులు ఎస్ అరవిందరాణి, కే వర్షిత లు అత్యుత్తమ ప్రతిభతో రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతి అందుకున్నారు రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ చేతుల మీదుగా మెమెంటో, సర్టిఫికెట్ లతో పాటు రూపాయలు 3000 నగదు బహుమతి అందుకున్నారు. విద్యార్థులను ప్రోత్సహించిన ఎస్కార్ట్ మరియు గైడ్ టీచర్ బాణావత్ ప్రకాష్ పాఠశాల ఉపాధ్యాయులు దాముఖ కమలాకర్ లు పాల్గొన్నారు. విజేతలను జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య, సెక్టోరల్ ఆఫీసర్లు సత్యనారాయణమూర్తి, చౌదరి, లక్ష్మి,భరత్, మండల విద్యాధికారి విజయకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మంగ మరియు ఉపాధ్యాయులు అభినందించారు

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**జన్నారం, నవంబర్ 8 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి నిరుపేద ప్రజలకు అండగా నిలిచారన్నారు. కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత కరెంటు, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రైతు రుణమాఫీ గ్యాస్ సబ్సిడీ ఆరోగ్యశ్రీ రైతు భరోసా పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య, సుధాకర్ నాయక్, దాముక కరుణాకర్, దుమల్ల రమేష్, మామిడిపల్లి ఇందయ్య, ముత్యం సతీష్,గంగాధర్,అజహర్,గోపి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత లక్ష్యంగా కృషి

**దండేపల్లి, నవంబర్ 8 (ప్రజాజ్యోతి) :** మహిళలు ఆరోగ్యంగా ఉండడంతో పాటు ఆర్థికంగా సాధికారత సాధించేలా స్వయం సహాయక సంఘాలు కృషి కృషి చేయాలని ఐకెపి రాష్ట్ర రిసోర్స్ పర్సన్ లు ఎం. నాగలక్ష్మి, ఆర్. లక్ష్మి, పేర్కొన్నారు.శనివారం దండేపల్లి మణికంఠ గ్రామైక్య సంఘం సమావేశం నిర్వహించారు.భారతదేశ పటం వేసి ఆరోగ్యాన్నీ పెంచే కూరగాయలు, పప్పు దినుసులు, బియ్యం, పాలు తదితర పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఆరోగ్యంతోనే సంఘాలు మరింత బలోపేతం అవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ.కె.పీ.ఏపీఎం లక్ష్మి ,జిల్లా సమాఖ్య అధ్యక్షులు అల్లంల అనిత, సీసీ తిరుపతి గౌడ్, గ్రామైక్య సంఘం వివోఏ అనంతలక్ష్మి, కార్యదర్శి లావణ్య, కోశాధికారి అంజలి ,తదితరులు పాల్గొన్నారు..

## ఉచిత చేప పిల్లల పంపిణి

**దండేపల్లి, నవంబర్ 8 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం శనివారం దండేపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించరు. ఈ కార్యక్రమంలో 35-40 ఎంఎం పరిమాణం గల మొత్తం 3,42,000 (మూడు లక్షల నలభై రెండు వేల) నాణ్యమైన చేప పిల్లలు పంపిణీ చేశారు.ఈ చేప పిల్లలు దండేపల్లి, రెబ్బనపల్లి, కన్నెపల్లి, తాళ్లపేట మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు అందించరు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగరాణి త్రిమూర్తులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు, దండేపల్లి సర్పంచ్ చంద్రకళ, తాళ్లపేట సర్పంచ్ కే.లింగారావు, మత్స్యశాఖ నుండి ఫిషరీస్ అసిస్టెంట్ శ్రవణ్ కుమార్, నీల, రాజేష్, అలాగే కన్నెపల్లి పంచాయతీ సెక్రటరీ వి.సత్యనారాయణ, రెబ్బనపల్లి సెక్రటరీ గంగారం, తాళ్లపేట సెక్రటరీ పీ.సత్తయ్య, వ్యవసాయ విస్తరణాధికారి మౌనిక ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నల్లమల్ల వాసి.. కందూర్
# సుధాకర్‌కి స్పెషల్ సెర్మని అవార్డు

**నాగర్ కర్నూల్ నవంబర్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్నానికి చెందిన మాజీ ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ కందూరు సుధాకర్ కి ప్రగతి ఫౌండేషన్.. తెలంగాణ ప్రభుత్వ భాష సంస్కృతిగా శాఖ సౌజన్యం తో.. గతంలో ఉమామహేశ్వర క్షేత్ర అభివృద్ధికి చేసిన సేవలకు గాను స్పెషల్ సెరమణి జూరి అవార్డు ఇవ్వనున్నట్టు ఆ సమస్త చైర్మన్, ఫౌండర్ డాక్టర్ శ్రీనివాస్ రాజ్ పేర్కొన్నారు. అవార్డులకు ఎంపికైన వారికి అవార్డుల మహోత్సవ కార్యక్రమం సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం తరపున ఆదివారం మధ్యాహ్నం ఒకటి నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ అవార్డులు ప్రధానం చేయనున్నట్టు ఆయన వ్యాఖ్యానించారు. అవార్డుకు ఎంపికైన కందూరు సుధాకర్ మాట్లాడుతూ నా సేవలను గుర్తించి ప్రగతి ఫౌండేషన్ హైదరాబాద్ వారు స్పెషల్ సెర్మని అవార్డుకు ఎంపిక చేసినందుకు ఆ సమస్త ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రివర్యులు బండారు దత్తాత్రేయ, రాజకీయ నాయకుడు ఆర్ కృష్ణయ్య, సినీ ప్రముఖులు బాబు మోహన్ తో పాటు ఉన్నతమైన వ్యక్తుల మధ్య అవార్డు తీసుకోవడం సంతోష దగ్గ విషయమని కందూరు సుధాకర్ పేర్కొన్నారు. కాగా ఈ అవార్డుకు ఎంపికైనందుకు నల్లమల్ల ముద్దుబిడ్డ కందూరు సుధాకర్ కి కవులు మేధావులు స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా ముఖ్యమంత్రి
# రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 08:** అలంపూర్ నియోజకవర్గం ఐజా మండల కేంద్రంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శ డాక్టర్ ఎస్ ఎ.సంపత్ కుమార్ ఆదేశాలమేరకు శనివారం రోజున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఐజ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉత్తనూర్ జయన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ సంకాపురం రాముడు, సీనియర్ ఎక్స్ ఎంపిటిసి ఆర్ శ్రీధర్,ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షుడు ఎస్ మద్దిలేటి, మాజీ కౌన్సిలర్లు గిత్తల దేవరాజు,ఆంజనేయులు,అధికార ప్రతినిధి మైనర్ బాబు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాలి రెడ్డి భూమి పురం నరసింహారెడ్డి, తిమ్మారెడ్డి,ఉప్పల తిప్పన్న,దేవేంద్ర,మహేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ లాల్ గౌడ్,రవీందర్, శంకర్ గౌడ్,మాజీ సర్పంచ్లు భాస్కర్ గౌడ్,లక్ష్మన్న,నాయకులు కృష్ణారెడ్డి,రఘు గౌడ్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శుక్లాల
# శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి
### – అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి

**నాగర్ కర్నూల్ నవంబర్ 8 (ప్రజా జ్యోతి జిల్లాప్రతినిధి)** నాగర్ కర్నూలు జిల్లా లింగాల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో, అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ శంకర నేత్రాలయ శాఖ చెన్నై వారి సౌజన్యంతో ఈనెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించే , కంటిలో శుక్లాలు ఉన్నవారు.. ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం అనూష ప్రాజెక్ట్ లిమిటెడ్ హైదరాబాద్ సోదరులైన అండపల్లి రామకృష్ణారెడ్డి, జలంధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ లింగాల మండల కేంద్రానికి సంబంధించిన కంటి శుక్లాలతో బాధపడుతున్న వారు తోపాటు నియోజకవర్గంలోని కంటి శుక్లాలతో కంటి చూపు మందగించిన ప్రజలువారు కూడా ఈ శిబిరంలో పాల్గొనవచ్చు అని. అట్టి వారికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. దీంతోపాటు కంట్లోశుక్లాలు ఉన్నవారికి వైద్యుల ఆధ్వర్యంలో ఆపరేషన్ నిర్వహించబడును అని అండపల్లి జలంధర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## సోమశిల - శ్రీశైలం క్రూయిజ్
# లాంచీ ప్రయాణం పున: ప్రారంభం
### – జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ

**కొల్లాపూర్ నవంబరు 8 ప్రజా జ్యోతి.** సోమశిల గ్రామం నుండి శ్రీశైలానికి శనివారం రోజు ఉదయం 10 గంటల 15 నిమిషాలకు లాంచిని ప్రారంభించిన జిల్లా పర్యట శాఖ అధికారి కల్వరాళ్ల నరసింహ వారితో కొల్లాపూర్ సిఐ మహేష్ ఎస్సై రిషికేష్ కొబ్బరికాయలు కొట్టి పూలు సముద్రంలో చల్లి పూజలు జరిపించి పచ్చ జెండా ఊపి లాంచిని ప్రారంభించారు. గత నాలుగు నెలల క్రితమే ప్రారంభం కావలసి ఉన్న ఈ లాంచీ ప్రయాణం కృష్ణా నదికి వచ్చిన వరదల కారణం గా వాయిదా పడుతూ శనివారం ప్రారంభం అయినది. లాచీ ప్రయాణం కు టూరిస్టులు ఆన్లైన్ గతంలో బుకింగ్ చేస్తున్న హైదరాబాద్ వైజాగ్ ఇతర ప్రాంతాల వాసులు. టూరిస్టులు హైదరాబాదు నుండి వివిధ ప్రాంతాల నుండి వేకు జాము వరకు సోమశిల పుణ్యక్షేత్రానికి చేరుకొని అక్కడి నుండి లాంచీలో శ్రీశైలం మల్లన్న స్వామిని దర్శించుకోవడానికి 65 మంది టూరిస్టులు ఈరోజు సోమశిల దగ్గర నుండి శ్రీశైలానికి లాంచిలో ప్రయాణం. చుట్టుపక్కల దట్టమైన అడవులు కృష్ణానది సముద్రంలో ఎగిసిపడే అలను తిలకిస్తూ టూరిస్టులు. ఆరు గంటల పాటు లాంచీలో జర్నీలో ఉంటారు. చుట్టుముట్టు పక్కల కొండలను ఎత్తయిన చెట్లను ప్రకృతి వాతావరణాన్ని తిలకిస్తూ లాంచీలో ప్రయాణం. కార్యక్రమంలో. టూరిజం యూనిట్ ఇన్చార్జి ప్రేమ్ కుమార్. డిప్యూటీ మేయర్ ప్రభుదాస్. గ్రామ మాజీ సర్పంచ్ బింగి మద్దిలేటితో పాటు టూరిజం పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 08:** అలంపూర్ నియోజకవర్గం ఐజా మండల కేంద్రంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శ డాక్టర్ ఎస్ ఎ.సంపత్ కుమార్ ఆదేశాలమేరకు శనివారం రోజున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఐజ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉత్తనూర్ జయన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ సంకాపురం రాముడు, సీనియర్ ఎక్స్ ఎంపిటిసి ఆర్ శ్రీధర్, ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షుడు ఎస్ మద్దిలేటి, మాజీ కౌన్సిలర్లు గిత్తల దేవరాజు, ఆంజనేయులు, అధికార ప్రతినిధి మైనర్ బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాలి రెడ్డి భూమి పురం నరసింహారెడ్డి, తిమ్మారెడ్డి, ఉప్పల తిప్పన్న, దేవేంద్ర, మహేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ లాల్ గౌడ్, రవీందర్, శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్లు భాస్కర్ గౌడ్, లక్ష్మన్న, నాయకులు కృష్ణారెడ్డి, రఘు గౌడ్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 08( ప్రజజ్యోతి)** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం నారాయణ పేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సివిఆర్ భవన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం, మాజీ మార్కెట్ చైర్మన్ బండి.వేణుగోపాల్ లు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధి కోసం ఆహర్నిశలు కృషి చేస్తున్నారని,పాలమూరు జిల్లా ముద్దు బిడ్డ గా ముఖ్యమంత్రి హోదాలో నారాయణపేట ప్రజల చిరకాల కోరికయినటు వంటి 'పేట' కొడంగల్ ఎత్తిపోతల నిర్మాణం మరియు రైల్వే లైన్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి గారికి దక్కుతుందన్నారు. వారి జన్మదినం సందర్భంగా పూర్తి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్టివో బోర్డ్ సభ్యులు పోషల్ రాజేష్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహిముద్ ఖురేషి, మాజీ కౌన్సిలర్ అమీరుద్దీన్, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు రహమాన్ చాంద్, పోర్ల మైనొద్దీన్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్వ మనోజ్, అఖిల్ రెడ్డి,కార్తీక్, పల్లా అనిల్, బండి అనంద్, సిద్ధన్ లక్ష్మణ్, జనార్దన్, బస్సప్ప, రామ్ గోపాల్, జనార్దన్ గౌడ్, అఖిల్ ,రవి గౌడ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి
# అండగా నిలిచిన వెన్న ఈశ్వరప్ప

**గండిడ్ నవంబర్ 08(ప్రజా జ్యోతి)** గండీడ్ మండలం,వెన్నచేడ్ గ్రామానికి చెందిన అలికే దస్తమ్మ గారు అనారోగ్యం కారణంగా అకాల మరణం చెందిన విషయం గ్రామ బిజెపి నాయకుల ద్వారా తెలుసుకొని మన ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.వెన్న ఈశ్వరప్ప గారు వారి కుటుంబ సభ్యులకు రూ.5000/- ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. లిఈ కార్యక్రమంలో గండీడ్ మండల ఉపాధ్యక్షులు గడ్డమీది మల్కయ్య, శక్తి కేంద్రం ఇన్చార్జులు రాములు, నరేందర్,బూత్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ మరియు వెంకటేష్, రాజు, అంజిలయ్య, గణేష్, నర్సింలు, వెంకటయ్య మరియు బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో
# నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నర్వ నవంబర్8(ప్రజాజ్యోతి)** జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న బై ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ కి మద్దతుగా ప్రచారంలో భాగంగా వెంగల్ రావు నగర్ డివిజన్ ఇంచార్జ్ గౌరవ రాష్ట్ర మంత్రి వర్యులు పశు సంవర్ధక,పాడిపరిశ్రమాభివృధి, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ. డా.వాకిటి శ్రీహరి అన్న గారి ఆదేశాల మేరకు ప్రచారంలో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి గారు, నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, నారాయణ పేట జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నాగన్న శ్రీనివాస్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు నంగి మహేశ్వర్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్, పాతర్ చెడు గ్రామఅధ్యక్షులు మహేష్ , నాగిరెడ్డి పల్లి గ్రామ అధ్యక్షుడు చంద్ర శేఖర్, యా%శీ%కి గ్రామ అధ్యక్షులు రాము ,కుర్వ చిన్న ఆశన్న గారు,కల్వాల్ మాజీ ఎంపీటీసీ విజయ్ కుమార్ ,,పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల కేంద్రంలోని కొట్టం పెద్ద మౌలాలి శుక్రవారం రోజు ఉదయం 10 గంటలకు చేపలు పట్టడానికి ఇంట్లో నుంచి వెళ్లి రాత్రి 7 గంటల సమయం వరకు తిరిగి ఇంటికి రాలేదు అని కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతకగా బీమా కాల్వ పక్కన అతని యొక్క బట్టలు మరియు చెప్పులు కనపడ్డాయి. శనివారం ఉదయం ఏడు గంటలకు సమయంలో బీమా కాలువలో శవం తేలుతూ కనిపించగా కుటుంబ సభ్యులు బోరుమని ఏడ్చారు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై కే రాణి కేసు నమోదు చేయడం జరిగిందని వారు అన్నారు.

## ఘనంగా శ్రీ స్వయంభూ
# తిమ్మప్ప స్వామికి పూజలు

**మల్దకల్ నవాబు08(ప్రజా జ్యోతి డివిజన్):** నడిగడ్డ భక్తుల ఇలవేల్పు మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.దేవాలయం ఈ వో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో దేవాలయ సిబ్బంది భక్తులకు అందుబాటులో ఉండి సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం ఐజ గడిగ జంబయ్య దంపతులు భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు,వీరారెడ్డి, గోవర్ధన్ గౌడ్,అరగిద్ద రాముడు, నాగర్ దొడ్డి సవరన్న తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి జన్మదిన
## శుభాకాంక్షలు తెలిపిన మంత్రి వాకిటి శ్రీహరి

**నర్వ నవంబర్ 8 ప్రజాజ్యోతి** రాష్ట్ర అభివృద్ధి పట్ల దృఢ సంకల్పంతో,నిరంతరం ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఆయనతోపాటు నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ నాగన్న గారు శ్రీనివాస్ రెడ్డి, నర్వ మండల పార్టీ అధ్యక్షులు వీసం చెన్నయ్య సాగర్, తదితరులు ముఖ్యమంత్రిముఖ్యమ మంత్రిని కలిసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రైతాంగానికి ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి
### – బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లాల సుఖాంత రెడ్డి

**నర్వ నవంబర్ 8 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని ఆయన అన్నారు, శనివారం నర్వ మండల కేంద్రంలోని ఆయన వ ఫామ్ హౌస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన నెరవేర్చాలన్నారు, అనేక హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను సక్రమంగా నెరవేర్చలేక పోతున్నదన్నారు, ప్రస్తుతం నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో అభివృద్ధి పేరుతో శిలాఫలతలకు పూజలు చేసి వదిలేసి ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు, రైతులకు వరి కొనుగోలు పై కింటాకు 500 బోనస్ రైతులకు అందడం లేదన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలు కావడంలేదని ఆయన అన్నారు, నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో సాగునీటి కాలువలు ఎత్తిపోతల పథకాల మరమ్మత్తులకు నిదిలిస్తామని ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారని అన్నారు, నర్వ మండలంలోని నర్వాటు రాంపూర్ గేటు డబుల్ రోడ్డు అన్నాడు సింగిల్ రోడ్డు కూడా గతి లేదని చేశారు, జగన్ పల్లె నుండి నర్వకు వీటి రోడ్డు అన్నారు ఎక్కడుంది అన్నారు, శిలాఫలకలకే పరిమితమైంది శిలా పలకలే తప్ప శాశ్వత పరిష్కారాలు కానరావడం లేదని ఆయన అన్నారు, స్థానిక ఎన్నికలను వాయిదాల మీద వాయిదాలు వేయడంతో గ్రామాల్లో సర్పంచులు లేక గ్రామాభివృద్ధి పనులన్నీ కుంటుపడిపోతున్నాయని ఎద్దేవ చేశారు, నర్వ మండల కేంద్రంలోని జాంద్రగుట్ట స్థలములో జూనియర్ కాలేజీ పనుల పేరుతో 40 లక్షల నిధులను దుర్వినియోగం చేశారని ఆయన అన్నారు, కాంగ్రెస్ పాలన రెండేళ్లు గడుస్తున్నప్పటికీ గ్రామాలలో ఇచ్చిన హామీ లకు శాశ్వత పరిష్కారాలు లేవని ఆయన అన్నారు , మంత్రి మూడు నెలల నుండి నర్వ మండలం కు వచ్చిన దాఖలాలే లేవని ఆయన అన్నారు, గ్రామపంచాయతీలకు వచ్చే నిధులు అన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నవేనన్నారు, రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు రావడం లేదని ఆయన అన్నారు, ఇచ్చినామీలలో ఆడపడుచులకు 2500 రూపాయలు ఏమయ్యాయి అన్నారు, కొత్త పింఛన్ల ఊసే లేదన్నారు, సదరన్ క్యాంపు ద్వారా ఎంతో ఇబ్బందులు ఎదుర్కొనే సర్టిఫికెట్లు తెచ్చుకుని దరఖాస్తులు చేసుకున్నా వీకలాంగులకు ఇంతవరకు కొత్త పింఛన్లు ఎందుకు ఈ చెల్లించడం లేదని ఆయన ప్రశ్నించారు, గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఉన్నత నడకన ఎందుకు సాగుతున్నాయి అన్నారు అవసరమైన వారి కల్లా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం లేదని ఆయన అన్నారు, ఇలా నోటికి వచ్చిన మాటలతో సంవత్సరాల తరబడి కాలయాపన చేస్తూ ఉంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలే మీకు బుద్ధి చెబుతారని ఆయన అన్నారు, అనంతరం బిజెపి జాతీయ అధ్యక్షుడు ఎల్కే అద్వానీ గారి 92వ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు ఈ సందర్భంగా కేకును కోసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు అజిత సింహారెడ్డి, రామ్ రెడ్డి హనుమంత్ రెడ్డి, మిట్టీ హనుమంతు, విజయ్, దాసరి కొండన్న తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పరకాల, నవంబర్ 08, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణ కేంద్రం లోని బస్టాండ్ కూడలి వద్ద పరకాల నియోజవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న ప్రజానాయకుడిగా నిలిచారు. ఆయన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా,వైద్య,వ్యవసాయ రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోంది. ముఖ్యంగా "ప్రజల పాలన – ప్రజా సంక్షేమం కోసం మహిళలకు ఉచిత బస్సు,పది లక్షల ఆరోగ్యశ్రీ పథకం"కళ్యాణ లక్ష్మి","రైతు రుణ మాఫీ",రైతు భరోసా,"తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 6కిలోలు ప్రతి ఒక్కరికి కుటుంబాలకు "సన్న బియ్యం, అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి,"200 యూనిట్ ఉచిత విద్యుత్,60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు"ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డులు, కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్థాపన వంటి వివిధ అనేక సంక్షేమపథకాల ద్వారా ప్రజల సంక్షేమానికి పాటుపడుతూ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.రేవంత్ రెడ్డి నాయక త్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని, ఆయనకు దీర్ఘాయుష్మత్వం కలగాలని కోరుకుంటున్నాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు చిన్నాల గోనాథ్, దుబాసి వెంకటస్వామి, పసుల రమేష్, పర్నెం మల్లారెడ్డి, అల్లం రఘు నారాయణ, పాడి ప్రతాప్ రెడ్డి, నిట్టే బాలరాజు, చందుపట్ల రాఘవరెడ్డి, మడికొండ సంపత్, మడికొండ శ్రీను, మంద నాగరాజు, మార్క రఘుపతి, ఉడుత సంపత్, నల్లెల్ల అనిల్, లక్కం వసంత, పసుల విజయ, దాట్ల కోమల, బొచ్చు జెమిని, గోవింద సురేష్, బొచ్చు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారంలో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**హసన్‌పర్తి, నవంబర్ 8 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలను హసన్‌పర్తి మండలం నాగారం గ్రామ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హసన్‌పర్తి మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు తంగళ్ళపల్లి తిరుపతి, బీసీ సెల్ అధ్యక్షులు నక్క రవి, మైనార్టీ సెల్ అధ్యక్షులు అన్వర్, నాయకులు సందరాజు సంతోష్, కుక్కమూడి మల్లయ్య, కుక్కమూడి మొగిలి తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున గ్రామస్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఎల్కతుర్తి నవంబర్ 08 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కూడలి వద్ద ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిపించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఆదేశాల మేరకు వేడుకలను ఘనంగా నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. యువజన కాంగ్రెస్ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత రాష్ట్రంలో విద్య, వైద్యం, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ఆరు గ్యారంటీలు సమర్థంగా అమలవుతున్నాయి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతోంది అని పేర్కొన్నారు గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వసతులు వైద్య సేవలు రైతులకు మద్దతు మహిళలకు ప్రోత్సాహం ప్రతి వర్గానికీ సమాన న్యాయం జరుగుతుంది అన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హనుమకొండ ఎస్ఎల్ జిల్లా అధ్యక్షులు గొర్రె మహేందర్ కిషన్ సెల్ మండల అధ్యక్షులు పెండ్యాల తిరుపతి కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు సభ్యులు అంబాల స్వామి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ శనగరపు సాహూ, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మండల సుమన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా మండల్ కన్వీనర్ అంబాల జగన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద గొల్ల రాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీ ఇంద్రనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రమేష్, బొంకూరి రమేష్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## హసన్‌పర్తిలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**హసన్‌పర్తి, నవంబర్ 8 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని హసన్‌పర్తి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. గ్రేటర్ 66వ డివిజన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు 66వ డివిజన్ అధ్యక్షులు కానపర్తి కిరణ్ నేతృత్వం వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ సంస్థల చైర్మన్లు, డైరెక్టర్లు, జడ్పిటిసిలు, సర్పంచులు, ఉపసర్పంచులు, యువజన నాయకులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ముఖ్యమంత్రి ఆరోగ్య సుభీక్షతలు, దీర్ఘాయుష్షు కలగాలని పలువురు ఆకాంక్షించారు. జన్మదినోత్సవం అనంతరం స్థానిక ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.

## ముఖ్యమంత్రి జన్మదినోత్సవం

**– శ్రీ భద్రకాళీ అమ్మవారికి ప్రత్యేక పూజలు**

**హనుమకొండ 08 నవంబర్ (ప్రజాజ్యోతి) :** చారిత్రాత్మిక శ్రీ భద్రకాళి దేవాలయంలో తెలంగాణ రాష్ట్రముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఆయనకు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని కోరుతూ భద్రకాళీ దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు భద్రకాళీ శేషు పూజలను నిర్వహించగా, ఈవో రామల సునీత, ధర్మకర్తలు తోనుపునూరి మోత్కూరి మయూరి రామేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే ఐఎన్‌టీయూసీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కూర వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వరంగల్ కోశాధికారి గోల్డ్ వెంకన్న, పిల్లల మర్రిశ్రీధర్ తదితరులు పాల్గొని ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎల్కతుర్తి సిద్దిపేట్ రోడ్డు సమీపంలోని పంట పొలాల్లో కోళ్ల సందడి

**– ఒక్కసారిగా 2000 నాటు కోళ్లు ఎల్కతుర్తిలో కొక్కొరోకో కలకలం – 2000 నాటు కోళ్లను ఎవరు వదిలారు..? గ్రామంలో సంచలనం – ఇది ఏదైనా వ్యాపార కుట్ర..? – లేక వైరస్ వ్యాప్తి వెనుక దాగిన ప్రణాళిక..?– అని స్థానికులు సందేహిస్తున్నారు.**

**ఎల్కతుర్తి నవంబర్ 08 (ప్రజా జ్యోతి) :** పంట పొలాల మధ్య ఒక్కసారిగా వేల సంఖ్యలో నాటు కోళ్లు కనిపించడంతో ఎల్కతుర్తి మండలంలో వివాదాస్పద పరిస్థితులు తలెత్తాయి సుమారు 2000 పైగా నాటు కోళ్లను గుర్తుతెలియని వ్యక్తులు పంట పొలాలు పత్తి చేనులో వదిలేసిన ఘటన స్థానికుల్లో కుతూహలం భయాలకు తావు కలిగించింది ఉదయం పొలాలకు వెళ్లిన రైతులు కోళ్లను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు ఎవరైనా ఉచితంగా వదిలేశారా! అని భావించి కోళ్ల వేటకు పరుగులు పెట్టారు పిల్లలు పెద్దలు సంచులు పట్టుకొని పంట పొలాల్లో కోళ్లను పట్టుకునేందుకు హోరాహోరీగా పరుగులు తీశారు. కొందరు ఒక్కొక్కరు సంచుల్లో నింపుకొని ఇంటికి తీసుకెళ్లినట్లు తెలుస్తుంది అయితే ఈ ఘటనపై వైరస్ అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి పక్షుల వ్యాధులు వ్యాప్తి చెందుతున్న ఈ సమయంలో ఇలా పెద్ద ఎత్తున నాటు కోళ్లను వదిలేయడం అనుమానస్పదం, ఆ కోళ్లకు ఏదైనా వైరస్ వచ్చి ఉండొచ్చని భయపడుతున్నాము అని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కోళ్లను ఎవరు, ఎందుకు వదిలేశారు..? :** ఎవరైనా వ్యాపారులు అమ్ముడుపోని కోళ్లను పారేసారా.?లేదా దొంగ కోళ్ల రవాణా జరుగుతుండగా భయంతో వదిలేశారా.? అన్న కోణాల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్థానికులు ఘటనపై పశు సంవర్ధక శాఖ అధికారులు విచారణ చేసి కోళ్ల ఆరోగ్యంపై నివేదిక ఇవ్వాలని కోరుతున్నారు. గ్రామంలో అయితే ఒక్కసారిగా నాటు కోళ్ల హంగామా హైలెట్ అయింది ఎల్కతుర్తిలో ఇప్పుడు ఒక్క మాటే.. నాటు కోళ్ల కబురు ఏంటి..? అని. ఆ నాటు కోళ్లను ఎవరు తినవద్దు దీపిక పశు వైద్యురాలు ఎల్కతుర్తి ఇందిరా నగర్ వద్ద దొరికిన నాటు కోళ్లను ప్రజలు ఎవరు తినొద్దు శనివారం ఉదయం ఇంద్ర నగర్ గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తులు నాటు కోళ్లను వదిలి వెళ్లారు అయితే ప్రజలు వీటిని తీసుకెళ్లారు తీసుకెళ్లిన ప్రజలు ఎవరు వాటిని వండి తినొద్దు వాటికి ఏమైనా వ్యాధులు ఉన్నాయా అనే విషయంపై కొన్ని కోళ్లను ల్యాబ్ కు పంపించాము ల్యాబ్లో కోళ్లు సంపూర్ణంతో ఉన్నాయని ఎటువంటి వైరస్ వ్యాధులు లేవు అని ల్యాబ్ వారు ధృవీకరించారు కావున ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురి కావద్దు అని వెటర్నటీ డాక్టర్ దీపికరెడ్డి తెలిపారు. ఎల్కతుర్తి ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ శనివారం ఉదయం దాదాపు 7 గంటల ప్రాంతంలో దాదాపు1000 కోళ్లు ఎల్కతుర్తి పంట చేనులో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వదిలి వెళ్లారనేటువంటి విషయము తెలిసి ప్రజలు వాటిని తీసుకోవడానికి వెళ్లిన విషయంలో ముందుగా పోలీసులకి సమాచారం ఇవ్వాలి అని ఆ కోళ్లకు ఏదైనా జబ్బు ఉంటే వాటిని తినడం వల్ల అనారోగ్యము, ప్రాణహాని కలిగే అవకాశాలు ఉన్నందున ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు బాధ్యతగా స్థానిక పోలీసులకు తెలియజేయాలని కోరారు అయితే ఈ సంఘటనలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని దర్యాప్తు జరుపున్నామని తెలిపారు.

## ఎంజీఎం ఆసుపత్రి దుస్థితిపై కల్వకుంట్ల కవిత ఆగ్రహం

**– ఎంజీఎం ఆసుపత్రికి సూది ఉంటే దూది లేని పరిస్థితి**

**హనుమకొండ, 08 నవంబర్ (ప్రజాజ్యోతి) :** తెలంగాణ జాగృతి "జనం బాటలో" కార్యక్రమం భాగంగా శనివారం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రిని మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత సందర్శించారు. ఆస్పత్రిలో ఉన్న పలు సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన కవిత, అక్కడి దుస్థితిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉత్తర తెలంగాణకే తలమానికమైన ఎంజీఎం ఆసుపత్రికి సూది ఉంటే దూది లేని పరిస్థితి" అని వ్యాఖ్యానించిన ఆమె, గత మూడేళ్లుగా ఆస్పత్రికి కొత్త పరికరాలు అందలేదని విమర్శించారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చి, ప్రజలను అంధకారంలోకి నెడుతున్నారని ప్రభుత్వంపై ఎద్దేవా చేశారు.జిల్లాలో ఇద్దరు మహిళా మంత్రులు ఉన్నా, మహిళా ప్రసూతి ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేకపోవడం దురదృష్టకరమని ఆమె పేర్కొన్నారు. "ఇలాంటి పరిస్థితి ఏ ప్రభుత్వం ఉన్నా వస్తుందా?" అంటూ సూటి ప్రశ్న విసిరారు.జాగృతి బృందం పర్యటించిన జిల్లాల్లో సేకరించిన వివరాలపై "టేక్ యాక్షన్ రిపోర్ట్" రూపొందించి, దానిపై కార్యాచరణ చేపట్టనున్నట్లు కవిత తెలిపారు.

## డిజె సౌండ్ లతో దద్దరిల్లుతున్న గ్రామాలు, బిక్కుబిక్కుమంటున్న ప్రజలు

**– రాత్రిళ్ళు అయితే ప్రాణ భయంతో హృద్రోగులు,వృద్ధుల అవస్థలు – అరచేతిలో ప్రాణాలను పెట్టుకుంటు బిక్కు బిక్కు మంటూ కాలం వెళ్లదీస్తున్న రోగులు – దీర్ఘకాలిక రోగుల్లో భయాందోళనలు, ఎప్పుడు ప్రాణం పోతుందో అని ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు – డీజేల నియంత్రణలో అధికారుల విఫలం**

**రాయపర్తి నవంబర్ 8 ప్రజాజ్యోతి :** తాతలు మారినా తలరాతలు మారలేదన్న చందంగా ఉంది రాయపర్తి మండల కేంద్రం పరిస్థితి. గ్రామాల్లో డీజేల శబ్దాలతో ఊర్లన్నీ భయాందోళనలో ఉన్న అధికారులు పట్టించుకోకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాలను గుర్తించి డీజేలను ప్రభుత్వం నిషేధించినప్పటికీ రాయపర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో పెళ్లిళ్ల సీజన్ వస్తే చాలు రాత్రి లేదు పగల్లేదు డిజె సౌండ్ లతోనే తెల్లవారుతుంది అని ప్రజలు తల్లడిల్లుతున్నారు. ప్రతీ గ్రామంలో ఇంటి కొక్కరు దీర్ఘకాలిక వ్యాధులతో, ఎంతోమంది వృద్ధులు వైద్యులు ఇచ్చిన సూచనలు మేరకు మందులు వేసుకుంటూ కాలం వెల్లదిస్తున్న, ఇబ్బందులు పడుతున్న పట్టించుకున్న నాధుడే కరువయ్యారని వాపోతున్నారు. డీజే శబ్దాలతో ఎప్పుడు గుండెలు ఆగిపోతాయని ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుంటున్నామని ఆవేదన చెందుతున్నారు. పెళ్లిళ్ల సీజన్ వస్తే చాలు రాత్రి 9:00 నుండి తెల్లవారుజామున 3 గంటల వరకు ఫుల్ సౌండ్స్ పెట్టి భూమి అదిరేలా గుండెలు చెదిరేలా డీజే పాటలతో పాటలు పేట్టీ డాన్సులు చేస్తూ ఉంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ప్రభుత్వం డిజేలను పెట్టి గ్రామాల్లో ప్రజలకు అసౌకర్యం కల్పించొద్దని ఆదేశాలను ఇచ్చినప్పటికీ వాటిని గాలికి వదిలేసి ఇష్టారీతిగా తమ సంతోషమే లక్ష్యంగా డిజేలను ఫుల్ సౌండ్స్ పెట్టి రాయపర్తి మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం హైవే నుండి ఆంజనేయుని గుడి, బురుజు ఏరియా శివాలయం సెంటర్ రామాలయం సెంటర్లలో కోతులోని చింతవరకు అర్ధరాత్రి అంకమ్మ శివాలు అన్నట్లు గంటల తరబడి డీజే లను పెడుతుంటే ప్రజలు ఎవరికి చెప్పుకోవాలి. మండల కేంద్రానికి కూత వేటు దూరంలో పోలీస్ స్టేషన్ ఉన్న అధికారులు పట్టించుకోకపోవడంతో హృద్రోగులు, బీపీ పేషెంట్, టీబి పేషెంట్లు గుండెలు అరచేతిలో పెట్టుకుని ఎప్పుడు ఆగుతుందో తెలియని గుండెలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులకు చీమకుట్టినట్లైనా లేదని మామూళ్లతో సరిపెట్టుకొని డీజేలను విచ్చలవిడిగా నడిపేందుకు అనుమతులు ఇస్తున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని డీజేలను వెంటనే సౌండ్లను నియంత్రించి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు. లేకపోతే రోగులు ఈ శబ్దాలతో ఎప్పుడు ప్రాణాలను విడిస్తారో తెలియని పరిస్థితి నెలకొని ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండుటాకుల బాధలను గుర్తించి ఇప్పటికైనా డీజేలను నియంత్రించి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నారు. శబ్ద కాలుష్యాన్ని నియంత్రించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శాయంపేట నవంబర్ 8 ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఎన్ని అవరోధాలు ఎదురైనా తాను ఎంచుకున్న లక్ష్యం కోసం ఓ జడ్పిటిసి స్థాయి నుంచి సీఎం పీఠాన్ని అధిరోహించిన లక్ష్యసాదకుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతిపక్షాలు ప్రభుత్వం కూలిపోవాలని ఎన్ని కుట్రలు చేసినా, సీనియర్ లు అయిన తన సహచర మంత్రులకు స్వేచ్ఛనిచ్చి, సమన్వయం చేసుకుంటూ రెండేళ్లుగా పాలన కొనసాగిస్తూ ప్రజల మన్నలను పొందుతున్నారు అన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులలో ఉన్న రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఏకకాలంలో 2 వేల కోట్ల రుణమాఫీ చేశారని, వరి వేస్తే ఉరే,అన్న గత ప్రభుత్వ ప్రకటనలను పక్కనపెట్టి, వరి పండించిన రైతులకు 500 బోనస్ తో సహా చెల్లించిన ఘనత కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. క్రమక్రమంగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఓ పక్క అభివృద్ధి, మరో పక్క సంక్షేమానికి పాటుపడుతున్న రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంటూ ఈ రాష్ట్రానికి మరో 10 ఏళ్లు సేవలందించాలని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్ల చక్రపాణి శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, కుమారస్వామి, కృష్ణమూర్తి, రఘుపతి రెడ్డి,రమేష్, సాంబయ్య, వీరన్న,రాజు, చిరంజీవి, పైడి, కుమారస్వామి, మధుసూదన్, వరదరాజు, సుధాకర్ రెడ్డి,పత్తి శీను,సుకుమార్,సదయ్య, రవి, నాగరాజు, రమేష్, రజనీకాంత్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానకు కుర్చీలు, టేబుళ్లు పంపిణి

**– ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి నవంబర్ 8 (ప్రజా జ్యోతి) :** రాయపర్తి మండలం లోని మైలారం గ్రామంలోపల్లె దవాఖాన సిబ్బంది వినతి మేరకు వారికీ ఇటీవల ఇచ్చిన హామీ మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6 కుర్చీలు, 1 టేబుల్‌ను పంపిణి చేసినట్లు ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సామాగ్రిని శనివారం పల్లె దవాఖాన సిబ్బంది కి అందించిన ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు సంధి వంశీధర్ రెడ్డి, గాడిపెల్లి రాములు, బోయిని కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికి నెక్కొండ నేతల శుభాకాంక్షలు

**పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు**

**నెక్కొండ నవంబర్ 8 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, నెక్కొండ మండల కాంగ్రెస్ నాయకత్వం గెస్ట్ హౌస్‌లో ప్రత్యేక వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల అధ్యక్షులు బక్కి అశోక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు కేక్ కట్ చేసి, రాష్ట్ర ముఖ్యమంత్రికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శులు పెండ్యాల హరిప్రసాద్, కుసుమ చేన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదటి శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్ పాల్గొన్నారు. అలాగే రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ.జీ.పి. బండి శివ, మార్కెట్ డైరెక్టర్లు తాల్లూరి నర్సింహా స్వామి, బొమ్మేరాబోయిన రమేష్ యాదవ్, రామాలయం డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు, మైనారిటీ నాయకులు మహమ్మద్ అన్వర్ హాజరయ్యారు. వీరితో పాటు గంధం సుధాకర్, కక్కెర్ల నాగయ్య, ఇదునూరి ప్రభాకర్, బత్తుల సుబ్బారెడ్డి, సంగని వెంకన్న తదితర ముఖ్య నాయకులు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, దుర్గాల అశోక్, రామరాపు రాము, బానోత్ శ్రీకాంత్, లావుద్య రమేష్, మాజీ ఉపసర్పంచ్ ఉడుగుల అశోక్తో పాటు పార్టీ కార్యకర్తలు వడ్డే యాకంభ్రం, ఇటికలా సంజీవ, బానోత్ బాలాజీ, వడ్డే సంతోష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రిపై తమ అభిమానాన్ని ప్రదర్శించారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

## జోనల్ అధికారి అరుణకుమారి డిసిఒ శోభారాణి.. అట్టహాసంగా ముగిసిన జోనల్ స్థాయి క్రీడలు

తుంగతుర్తి, నవంబర్ 8,(ప్రజా జ్యోతి): విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, క్రీడలు మానసిక శారీరక దృఢత్వానికి దోహదపడతాయని గురుకుల పాఠశాల జోనల్ అధికారి అరుణ కుమారి స్పష్టం చేశారు.మూడు రోజుల పాటు కొనసాగిన 11 వ జోనల్ లెవెల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ గురుకులాల క్రీడలు శనివారం అట్టహాసంగా ముగిశాయి. రెండవ రోజు వేడుకలకు జోనల్ అధికారి అరుణ కుమారి శుక్రవారం రాత్రి ముఖ్య అతిథిగా హాజరవ గా శనివారం శనివారం జరిగిన ముగింపు వేడుకలకు నల్గొండ డి సి ఓ జె శోభారాణి ముఖ్య అతిథిగా హాజరై ముగింపు వేడుకలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని వారితో పాటు కబడ్డీ ఆడి అందరిని ఆకట్టుకున్నారు.మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల

పాఠశాల/కళాశాలలో సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, జనగాం జిల్లాలకు చెందిన 09 గురుకుల పాఠశాలలకు చెందిన 765 మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. ముగింపు సందర్భంగా విద్యార్థుల ఆటపాటలతో సందడి నెలకొంది. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు, బతుకమ్మ ఆడారు. అనంతరం వివిధ విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి శు భాకాంక్షలు తెలిపారు.ముగింపు వేడుకలో పాఠశాల ప్రిన్సిపాల్ కే. సంధ్యారాణి, నకిరేకల్, తిప్పర్తి, కట్టంగూర్, నిడమానూరు , చండూరు ప్రిన్సిపాల్ లు,స్పోర్ట్స్ ఓవరాల్ ఇన్చార్జి జ్యోతిర్మయి, డాక్టర్ విజయ్ కుమార్, హెచ్ ఈ ఓ రవికుమార్, తల్లిదండ్రుల కమిటీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండగడుపుల ఎల్లయ్య,పీడీ లు, పీఈటీ లు,మూడు జిల్లాల గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్ లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చెస్‌లో రన్నర్‌గా నిలిచిన పోలేపాక తనుశ్రీ

### అభినందించిన జోనల్ అధికారి అరుణకుమారిబీ ప్రిన్సిపాల్ కే. సంధ్యారాణి

తుంగతుర్తి, నవంబర్ 8,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండల కేంద్రంలో నీ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో మూడు రోజులపాటు కొనసాగిన 11వ జోనల్

లేబర్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ లో అండర్ 17 చెస్ విభాగంలో అకాడమి క్రీడాకారిణితో తలపడి తుంగతుర్తి గురుకుల పాఠశాలకు చెందిన పోలెపాక తనుశ్రీ రన్నర్ గా నిలిచారు. మొదటి స్థానంలో జాజిరెడ్డి గూడెం గురుకుల పాఠశాల చెందిన అకాడమి క్రీడాకారిణి కె కుశాలి మొదటి స్థానంలో నిలిచారు. ఈ మేరకు శనివారం గురుకుల పాఠశాల జోనల్ అధికారి అరుణకుమారి చేతుల మీదుగా షీల్డ్ బహుకరించి తనుశ్రీ ని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కే.సంధ్యారాణి మాట్లాడుతూ.. మా పాఠశాలకు చెందిన తనుశ్రీ అకాడమీ ప్లేయర్ తో తలపడి రెండవ స్థానంలో నిలవడం చాలా సంతోషమని, ఇదే స్ఫూర్తితో చెస్ లో జిల్లా రాష్ట్రస్థాయిలో రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తేవాలని ఆకర్షించారు. తమ పాఠశాల విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా తమ వంతు ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్ లు, పీడీ లు, పీఈటీ లు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, క్రీడాకారులు పాల్గొన్నారు.

## 11 వ జోనల్ స్పోర్ట్స్ మీట్ లో ప్రభంజనం సృష్టించిన పాలకుర్తి, అడ్డగూడూరు గురుకులం

తుంగతుర్తి, నవంబర్ 8,(ప్రజా జ్యోతి): మూడు రోజులపాటు కొనసాగిన జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో జనగాం జిల్లా పాలకుర్తి గురుకుల పాఠశాల ఛాంపియన్‌గా నిలిచింది.ఓవరాల్

ఛాంపియన్ చిప్ అండర్ 14 విభాగంలో పాలకుర్తి 30 పాయింట్లతోబీ అండర్- 17 జాఫర్ గాడ్ 30 పాయింట్లతోబీ అండర్- 19 అడ్డగూ డూరు- 35 పాయింట్లతో విజేతగా నిలిచింది. ఓవరాల్ ఛాంపియన్ అండర్- 14 వలిగొండ గురుకుల పాఠశాల 25 పాయింట్లుబీ అండర్ 17 ఆలేరు 39 పాయింట్లుబీ అండర్- 19 విభాగంలో వలిగొండ గురుకుల పాఠశాల 34.లతో విజేతగా నిలిచింది. అథ్లెటిక్స్ విభాగంలో అండర్- 14 విభాగంలో 44 మా ఇంట్లో రాగా,అండర్- 17 విభాగంలో ఆలేరు 49 పాయింట్లుబీ అండర్-19 విభాగంలో వలిగొండ గురుకుల పాఠశాల 59 పాయింట్లతో విజేతగా నిలిచింది. వ్యక్తిగత ఛాంపియన్ చిప్ విభాగంలో అండర్- 14 నాగ పూజిత (పాలకుర్తి)బీ అండర్- 17 తేజశ్రీ 45 పాయింట్లు (ఆలేరు)బీ అండర్- 19 దివ్య (ఆలేరు) విజేతలుగా నిలిచారు.మూడు విభాగాల్లో ఆత్యధిక పాయింట్లు సాధించి విజేతగా నిలవడంతో జోనల్ స్థాయి చాంపియన్‌గా పాలకుర్తి, అడ్డగూడూరు గురుకుల పాఠశాలలకు ట్రోఫీలు అందజేశారు.

## 30.000మెజారిటీ తో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

### డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్

భువనగిరి నవంబర్ 8(ప్రజాజ్యోతి): హైదరాబాద్,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి

నవీన్ యాదవ్ గెలుపు కోరుతూ వివిధ డివిజనల్ లలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించిన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రేవంత్ రెడ్డి సర్కార్ నిరు పేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తుందని అన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ 10యేండ్లలో చేయలేని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని ముఖ్యంగా మైనారిటీ ల మద్దతు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉందని తెలిపారు.అలాగే నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో నవీన్ యాదవ్ చేతి గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ప్రచారం లో షాది ఖానా చైర్మన్ ఏజాస్,యాదాద్రి జిల్లా యువజన నాయకులు బర్రె నరేష్ మైనారిటీ నాయకులు ఇసాఖ్ జలీల్,ఆదిల్ కార్యకర్తలు పాల్గొన్నారు..

## సర్వేల్ నల్లచెరువు కట్టకు గండి



- గండ్లు పడి వృధాగా పోతున్న నీరు
- పట్టింపు లేని ఇరిగేషన్ అధికారులు
- నిర్లక్ష్యపు సమాధానాలతో దాటవేత
- సెలవులో ఉన్నామంటూ బుకాయింపు

**కరువు కాటకాలతో ఉన్న ప్రాంతంలో వర్షపు నీటితో చెరువులు నిండటాన్ని ప్రజలు అదృష్టంగా భావిస్తారు. అలాంటిది ఐదేళ్ల తర్వాత నిండిన చెరువులకు గండ్లు పడి నీరంతా వెళ్ళిపోతున్న అధికారులు పట్టించుకోకపోవడం వింతగా మారిపోయింది.**

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 08, (ప్రజాజ్యోతి) :** కరువు కాటకాలతో ఉన్న ప్రాంతంలో వర్షపు నీటితో చెరువులు నిండటాన్ని ప్రజలు అదృష్టంగా భావిస్తారు. అలాంటిది ఐదేళ్ల తర్వాత నిండిన చెరువులకు గండ్లు పడి నీరంతా వెళ్ళిపోతున్న అధికారులు పట్టించుకోకపోవడం వింతగా మారిపోయింది. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలోని నల్లచెరువు కట్టకు భారీ గండి పడింది. కట్టకు గండి పడడంతో చెరువులో నీరంతా వృధాగా వెళ్ళి వాగులో కలుస్తున్నది. ఐదేళ్ల తర్వాత ఈ చెరువులు నిండడంతో ప్రజలు ఆనందంలో మునిగిపోతున్నారు. గత మూడు నెలలుగా కురుస్తున్న భారీ వర్షాలకు సర్వేలు గ్రామం చుట్టూ ఉన్న చెరువులన్నీ నీటితో నిండి అలుగులు పోస్తున్నాయి. వర్షాలకు చెరువులు నిండడంతో కొందరి పంటలు నష్టపోయినా మరో రెండు మూడు సంవత్సరాల పాటు భూగర్భ జలాలు పెరిగి వరి పంటలు, పుష్కలంగా పండుతాయి అని రైతన్నలు ఆనందంలో మునిగిపోయారు. కానీ ఈ చెరువుకు గండి పడి మెల్లమెల్లగా పెరిగి కట్ట

తెగిపోయి నీరంతా వృధాగా వెళ్ళిపోతుండడంతో రైతులు నిరాశకు గురి అవుతున్నారు. ఈ విషయాన్ని రెవెన్యూ ఆర్ ఐ కట్ట పాండు ఇరిగేషన్ అధికారులకు వివరించారు. విషయం తెలిసినా ఇరిగేషన్ అధికారులు పట్టించుకునే పరిస్థితిలో లేకపోవడం విడ్డూరంగా మారింది. శని, ఆదివారం సెలవులు ఉన్నందున సోమవారం వచ్చి కట్టను పరిశీలిస్తామని ఇరిగేషన్ డి ఈ మాట్లాడడం వింతగా మారింది. అత్యవసర పరిస్థితులలో సైతం ఇరిగేషన్ అధికారులు పనిచేయలేని పరిస్థితిలో ఉండడం ఈ ప్రాంత ప్రజల దురదృష్టంగా రైతన్నలు ఆరోపిస్తున్నారు. చెరువు కట్టలను ఎప్పటికప్పుడు పరిశీలించి పటిష్టంగా చేయాల్సిన ఇరిగేషన్ శాఖ అధికారులు నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారిపోయారు. ఒకవైపు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెరువు కట్టలపై సమీక్ష నిర్వహించి వర్షపు నీటిని ఒడిసి పట్టాలని ప్రజలకు వివరిస్తూ ఉండగా ఇరిగేషన్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం విమర్శలకు దారి తీస్తున్నది. ఐదేళ్ల కు ఒకసారి నిండిన చెరువులను సైతం వచ్చి చూసే పరిస్థితిలో ఇరిగేషన్ అధికారులు లేకపోవడం విడ్డూరంగా మారిందని ప్రజలు విమర్శిస్తున్నారు.

## అమరవీరుల " ఆశయాల సాధనకు పోరు సాగిద్దాం "

### సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జనార్ధన్

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 08 (ప్రజాజ్యోతి): రాజ్యహింసలో,శత్రు దాడులలో అసువులు బాసిన అమర వీర యోధుల ఆశయాల సాధనకు పోరు సాగిద్దాంమని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు.

శనివారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో అలాగే మండలంలోని దంతూరు గ్రామంలో అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ, గోరుగంటి ముత్యాలు జెండాలను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో భిక్షపతి,జనార్ధన్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టుటకు తక్షణ కర్తవ్యంగా ప్రజలను ప్రజా ఉ ద్యమాలలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, పోతగల్ల నర్సింహా, పి.సతీశ్, మోహనరెడ్డి, బుచ్చయ్య, పాక లింగుస్వామి, పందుల సత్తయ్య, కొత్త బాబు, కొత్త యాదయ్య, ఎర్ర వెంకటయ్య, డాక్టర్ సైదులు, బోదాసు యాదగిరి, గంగదారి అంజయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## హలో మాల చలో ఢిల్లీ పోగ్రాం కరపత్రాలు విడుదల

### రాజ్యాంగ హక్కుల సాధన సభ కు వేలాదిగా తరలాలి

మిర్యాలగూడ, నవంబర్ 08,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని వినోబా నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం కరపత్రాలను

తెలంగాణ జాతీయ మాల మహానాడు జాతీయ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు,జిల్లా అధ్యక్షులు బోగరి విజయ్ కుమార్ లు విడుదల చేశారు. ఈ సందర్భంగా గోలి సైదులు మాట్లాడుతూ రాజ్యాంగ హక్కుల సాధన కోసం జరిగే హలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సభకు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో మాలలు తరలి రావాలన్నారు. నియోజకవర్గం నుంచి ప్రతి గ్రామ గ్రామాన మాలలు తరలిరావాలన్నారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర నాయకులు కోడిరెక్క శౌరి లాయర్ పెయ్యల ప్రసాద్, రాష్ట్ర సోషల్ మీడియా నాయకుడు జోసఫ్, నియోజకవర్గ నాయకుడు భైరం గురవయ్య, శివనేని మట్టయ్య,గండమల్ల వికాస్,చింతపల్లి శివ, సామ రవి,బండ్ల వెంకన్న, గూడూరు రవి,వెలిజాల ఏడుకొండలు,భాస్కర్ పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో ఆండాళ్ అమ్మ ఊంజలి సేవోత్సవం

యాదగిరిగుట్ట నవంబర్ పి8 (ప్రజా జ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం

ఆండాళ్ అమ్మ ఊంజలి సేవోత్సవం ఘనంగా నిర్వహించారు. పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు భక్తిశ్రద్ధలతో జరిపించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.అమ్మవారిని ప్రధాన ఆలయం నందు అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం కన్నుల పండగ జరిపించారు. కార్యక్రమంలో టెంపుల్ ఈవో వెంకట్రావు ఐఏఎస్, ఆలయ అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిజిటల్ స్కిల్లింగ్‌లో పరివర్తన కోసం బైటెక్సల్ - సెయింట్ మేరీస్ గ్రూప్ అవగాహన ఒప్పందం

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 08 (ప్రజాజ్యోతి) విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులను

తీసుకురావడమే కాకుండా, భారతదేశంలోని ఇంజనీరింగ్ కళాశాలలకు కొత్త అవకాశాలను సృష్టించడం ద్వారా మార్గదర్శక ఎడ్‌టెక్ సంస్థ నిలుస్తోంది. పాఠ్య ప్రణాళిక, విషయం మరియు ఆచరణాత్మక అభ్యాసాన్ని సమగ్రంగా ఏకీకృతం చేయడంలో కళాశాలలు మరియు పరిశ్రమలతో భాగస్వామ్యం ద్వారా దీన్ని సాధిస్తోంది. దీని ఫలితంగా, విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు మరియు ఉపాధి సామర్థ్యంపై లోతైన అవగాహనతో, తమ కెరీర్‌లో విజయం సాధించేందుకు సాధికారత పొందుతారు. తన వినూత్న విద్యా విధానాల ద్వారా, బైటెక్సల్ విద్యార్థులకు సాధికారత కల్పించడం, పరిశ్రమల మధ్య ఉన్న అంతరాలను తగ్గించడం, అలాగే దేశ అభివృద్ధికి దోహదపడగల తదుపరి తరం అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులను తయారుచేయడం లక్ష్యంగా ముందడుగు వేస్తుందని సెయింట్ మేరీస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ రెవ్. కె.వి.కె. రావు అన్నారు. శనివారం రోజున భూదాన్ పోచంపల్లి మండలంలోని దేశముఖీ గ్రామంలోని సెయింట్ మెరిస్ గ్రూప్ కలశాలలో డిజిటల్ స్కిల్లింగ్‌లో పరివర్తన కోసం బైటెక్సల్ %-%సెయింట్ మేరీస్ గ్రూప్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైటెక్సల్ ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థికి పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు సమగ్ర మరియు అధునాతన విద్యా ప్రణాళికలను అందించే భవిష్యత్తును అందించాలనే దృష్టిలో ముందుకు సాగుతుందని అన్నారు. ఈ భాగస్వామ్యం, అకడమిక్ ఇంటిగ్రేషన్, డిజిటల్ స్కిల్లింగ్ మరియు ఉపాధి-కేంద్రీకృత అభ్యాసం ద్వారా 11,000

మందికి పైగా విద్యార్థులకు ప్రయోజనం చేకూరుస్తోంది.ఈ సమగ్ర చొరవ సాంకేతిక పరిజ్ఞానం మరియు ఉపాధి శిక్షణను నేరుగా విద్యా వ్యవస్థలోకి తీసుకువచ్చి, విద్యార్థులు బలమైన సాంకేతిక నైపుణ్యాలు మరియు ఉద్యోగ సిద్ధతతో పట్టభద్రులుగా అవతరించేందుకు మార్గం సుగమం చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ మేరీస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ రెవ్. కె.వి.కె.రావు, బైటెక్సల్ సీఈఓ సహ వ్యవస్థాపకుడు కరుణ్ తాడేపల్లి, బైటెక్సల్ సీఎస్ఓ సహ వ్యవస్థాపకుడు శ్రీచరణ్ తాడేపల్లి, సెయింట్ మేరీస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ సెక్రటరీ శ్రీహర్ష, కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో ఘనంగా
# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఎల్లారెడ్డి, నవంబర్ -8( ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఎల్లారెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన వేగం పెరిగిందన్నారు. ప్రజల అవసరాలకే ప్రాధాన్యత ఇచ్చే విధానంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవులు, సాయిలు, జక్కుల సంతోష్, సుధాకర్, నాగం శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంటలకు మద్దతు ధర కల్పించాలి
– బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ జువ్వడి శ్రీకాంత్

గాంధారి, నవంబర్ 8 (ప్రజాజ్యోతి) రైతులు పండించిన పంటలకు ధరలు లేకుండా కష్టాలు పడుతున్నారని జిల్లా కౌన్సిల్ సభ్యుడు జావ్వాడి శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన వరి, మక్కజొన్న, సోయాబీన్ వంటి పంటలకు ప్రభుత్వమే నిర్ణయించిన మద్దతు ధరలకే కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు.ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం దళారులు రైతుల వద్ద నుండి తక్కువ ధరలకు పంటలను కొనుగోలు చేస్తుండటంతో రైతులు నష్టపోతున్నారని ఆయన అన్నారు. క్వింటాకు 400 నుండి 500 రూపాయల వరకు నష్టపోతున్న పరిస్థితి ఏర్పడిందని వివరించారు.రైతు రాజ్యం అంటే రైతు పండించిన పంటకు న్యాయమైన ధర లభించాలన్నారు. రైతు రాజు అన్న నినాదానికి అనుగుణంగా వ్యవహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటలు పండించిన రైతులు ధాన్యం అమ్మకానికి కొనుగోలు కేంద్రాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి, రైతులకు న్యాయం చేయాలని శ్రీకాంత్ కోరారు.

# కమ్మర్‌పల్లి సిఎం జన్మదిన వేడుకలు

కమ్మర్‌పల్లి నవంబర్ 8,ప్రజా జ్యోతి. కమ్మర్ పల్లి మండల కేంద్రం లో శనివారం రోజున ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పుట్టిన రోజు పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కేక్ కట్ చేసి స%శీ%బరాలు చేశారు ఈసందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సు%శీ%కేట రవి మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా గ్రామగ్రామానా పాదయాత్ర చేసి పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసి అధికారంలోకి తీసుకువచ్చారని కొనియాడారు ఆయన నాయకత్వంలో రైతులకు మహిళలకు నిరుద్యోగ యువకులకు ఎన్నో సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు పాలేపు నర్సయ్య తిప్పిరెడ్డి శ్రీనివాస్, తక్కూరి దేవేందర్, పడిగేల ప్రవీణ్, సల్లూరి గణేష్, దులూరు కిషన్,బుచ్చి మల్లయ్య, పాషా, అజహార్, కుందేటి శ్రీనివాస్, నాగరాజు, పూజారి శేఖర్, అల్లోట్ రంజిత్, కౌడ అరవింద్, డాక్టర్ నరేష్, రాజేశ్వర్, ఉట్నూర్ నరేందరర్, పడల నడిపి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డు రకం వడ్లు తీసుకోవాలి
– ముందు వరుణుడి దెబ్బ ఇప్పుడు రైస్ మిల్లర్ల దెబ్బ మధ్యలో రైతు బలి

కమ్మర్‌పల్లి నవంబర్ 8,ప్రజా జ్యోతి. కమ్మర్‌పల్లి మండలంలోని పలు గ్రామాల్లో వడ్ల రైతులు అవస్థలు పడుతున్నారు. వివరాల్లోకి వెళితే.. మొన్నటివరకు తుఫాన్ అంటూ వరుణుడి దెబ్బతో ధాన్యం నీళ్ల పాలు, నేల పాలు అయ్యింది, ఇప్పుడైనా ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు ప్రారంభించినప్పటికీ ముందు జోకిన వడ్లు సన్నాలకు బోనస్ ఇవ్వాలనే తాపత్రయం తో సన్నం వడ్లు తీసుకొని, కొందరికి ప్రభుత్వం బోనస్ పేరిట డబ్బులు వేసింది. ఇక మిగిలిన దొడ్డు రకం వడ్లు రైస్ మిల్లర్ల దగ్గరకు వెళ్ళి ఆగిపోతున్నాయని, రైస్ మిల్లర్లు దొడ్డు రకం వడ్లు తీసుకోక గ్రామాల్లో వడ్ల కళ్లాలపై కుప్పలు, కుప్పలు దొడ్డు రకం వడ్లు అలాగే ఉండిపోతున్నాయని దొడ్డు రకం పంట వేసిన సదరు రైతులు తమ దొడ్డు వడ్లు కొనుగోలు చేయాలని మీడియా ముఖంగా విన్నవిస్తున్నారు. ప్రభుత్వం ఒకపక్క తడిసిన రంగు మారిన ధాన్యాన్ని అన్నిటిని కొనాలని ప్రకటనలు చేస్తున్న ప్రకటనలకు మాత్రమే పరిమితంగా ఉంది, క్షేత్ర స్థాయిలో మాత్రం ప్రభుత్వం చెప్పినట్లు జరగక రైతులు తీవ్ర ఆవేదనతో ఇబ్బందులు పడుతున్నామని కమ్మర్పల్లి మండల అమీర్ నగర్ రైతు తోట ప్రసాద్ అన్నారు. ఇప్పటికైనా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వెళ్లిన స్థానిక నాయకులు ఈ విషయం పై దృష్టి పెట్టి రైతులను పట్టించుకోవాలని ప్రసాద్ కోరారు.

## ఘనంగా గాంధారిలో సిఎం
# ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

గాంధారి, నవంబర్ 8 (ప్రజాజ్యోతి) గాంధారి మండల కేంద్రంలో శనివారం రోజు మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో జనహృదయ నేత, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు.నాయకులు మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రజల ఆవేదనలను గుర్తించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో తెలంగాణలో ప్రజల ఆశలు నెరవేరుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## గౌరారంలో పశువులకు
# గాలికుంటు వ్యాధి టీకాలు

గాంధారి, నవంబర్ 8 (ప్రజాజ్యోతి) గాంధారి మండలం గోరారం గ్రామంలో పశు వైద్యాధికారి వేణు ఆధ్వర్యంలో శనివారం రోజు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. పశువులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వాతావరణ మార్పుల వల్ల పశువులు రోగాలకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఓస్ గంగాధర్, మట్ట రెడ్డి, గోపాలమూర్తి, రాములు, రమేష్, శివాజీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సంబరాలు

మోర్తాడ్ నవంబర్ 8( ప్రజా జ్యోతి ) మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నామన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు రంగులహరి తెలుపుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని వేడుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు సీనియర్ కాంగ్రెస్ నాయకులు లడ్డు గంగాధర్ పట్టణ అధ్యక్షుడు పుప్పాలఅశోక్ డైరెక్టర్ నవీద్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కం అశోక్ దేవేందర్ శ్రీనివాస్ ఎంసీ గంగాధర్ సుంకేట్ రాజేష్ నాగభూషన్ దొనకల్ రవి మల్లికార్జున్ ఎర్రం శ్రీనివాస్ పాలెం గ్రామ అధ్యక్షుడు ఏనుగు మోహన్ తిమ్మాపూర్ అధ్యక్షుడు కుంట శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడ ధర్మం ఉంటుందో అక్కడ జయం ఉంటుంది
– ఉగాది నంది అవార్డు గ్రహీత గంగా ప్రసాద్ భువన దీక్షితులు



కమ్మర్పల్లి నవంబర్ 08. ప్రజాజ్యోతి. ధర్మం ఎక్కడ ఉంటుందో జయం అక్కడే ఉంటుందని గంగా ప్రసాద్ భువన దీక్షితులు అన్నారు. కమ్మర్పల్లి మండలం చౌటుపల్లి గ్రామంలో గుట్టమీద వెలసిన ఉమామహేశ్వర కోటిలింగేశ్వర ఆలయ పురోహితులు నంది అవార్డు గ్రహీత గంగా ప్రసాద్ భువన లు మాట్లాడుతూ, దేవుడుని నిత్యం పూజించే వారు, పూజించని వారిలో కూడా చాలా మంది అసలు దేవుడు ఎక్కడ ఉన్నాడు అనే ఆలోచన వస్తాది. ఆ భగవంతుడికి ఇష్టమైన వంటకాలు చేసి పెడతాము, ఆయనకు ఆలయం కట్టడానికి ఎందరో దాతలు చేయి వేసి కడతాము. ఆ స్వామీ గురించి చీమంత పని చేసినా అది మనకు ఆనందాన్ని, తృప్తిని ఇస్తుంది అని మనకు తెలుసు. అయితే దేవుడు మెచ్చిన నిజమైన గుడి ఏమిటో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవండి. %చౌటుపల్లి గ్రామంలో పేదవాడైన బ్రాహ్మణ కుటుంబానికి చెందిన భువన గంగాప్రసాద్ దీక్షితులు అనే వ్యక్తి ఉండేవాడు. చాలా దారిద్ర్యంలో ఉండేవాడు. కానీ తన ఇష్టదైవం శివుడికి అద్భుతమైన ఆలయం నిర్మించాలనేది అతని కల. రోజూ ఒక్కో ఇటుకు పేర్చుతూ ఆలయం నిర్మాణం చేయాలని అనుకునేవాడు. ఒక వెనుకబడిన ప్రాంతంలో చిన్న ఇంటిలో నివసిస్తున్న భువన గంగా ప్రసాద్ దీక్షితులు దగ్గరున్నది ఒకే ఒక్క ఆలయం అదే ఆయన హృదయం. దక్షిణ భారతదేశం యొక్క ఈ ప్రసిద్ధ పురాణం ఒక గొప్ప సత్యాన్ని మనకు గుర్తుచేస్తుంది. భక్తి అనేది మనస్సులో ఉంటే చాలు అనే బోధనను మనకు తెలియజేస్తుంది. భగవంతుడికి అన్నిటి కంటే ఇష్టమైన గుడి మన హృదయమే. అందులో ఆయాన్ని కొలువుంచి, ఆయన నిండి ఉన్న ఆ హృదయంతో మంచి తలంచుకుని మంచి మాత్రమే చెయ్యాలి. అందుకే ఎవరైనా ఎదుటివారి మీద జాలి చూపించకపోతే%ొ% నీకు హృదయం లేదా అని అడుగుతారు. కళ్ళు, కాళ్ళు అన్ని అవయాలు వదిలేసి హృదయం గురించి ఎందుకు అడుగుతారు అంటే, హృదయం లేదా అంటే అందులో ఆ దేవుడు లేదా అని అర్థం. అందుకే మానవత్వం విలువలు తెలుసుకుని, మనిషిలో దైవం ఉన్నాడని తలంచి, ఆ దైవం మన మన మధ్యలో ఉండాలంటే%ొ% కనీసం మానవత్వం చూపించాలని, దానితోనే దైవాన్ని మన హృదయ కోవెలలో ఉంచగలమని తెలుసుకుని, నలుగురికి మంచి జరగాలని బలంగా కోరుకుని తన తాతగారు వంశపరంపర గా ఇచ్చిన శ్రీ స్వయంభు లింగేశ్వర స్వామి ఆలయం ప్రక్కన సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కోటి మట్టి లింగాలు తయారు చేసి ఒకే చోట నిక్షిప్తం చేసి శ్రీ అన్నపూర్ణ ఉమాపార్థివ కోటిలింగేశ్వర ఆలయం నిర్మించారు ఇక్కడికి ఎందరో మహాత్ములు వచ్చి వారి పాద స్పర్శ తో ఈ కోటి లింగేశ్వర క్షేత్రం పునీతమవుతున్నది దేశ విదేశాల నుండి వచ్చి భక్తులు ప్రత్యంగిరా మాత, బ్రహ్మ దేవుడు, కోటి లింగేశ్వర స్వామి అనుగ్రహాన్ని పొందుతున్నారు ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి భువన గంగాప్రసాద్ దీక్షితులు పేద విద్యార్థుల కు ఆర్థిక సహాయంచేస్తు ఉంటారు ఎందరో విద్యార్థులు ఇప్పుడు మంచి ఉన్నత స్థాయిలో ఉన్నారు ఇంకా గ్రామంలో ఉన్న యువకుల కోసం అనేక సేవ కార్యక్రమాలు చేస్తారు స్వామి వివేకానంద విగ్రహాన్ని నెలకొల్పారు ప్రతి సంవత్సరం యువజన దినోత్సవం రోజు ఆటల పోటీలు నిర్వహిస్తు బహుమతులు అందిస్తున్నారు ఇప్పటికీ ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఒక వెయ్యి కి పైగా దేవాలయ విగ్రహ ప్రతిష్టా నిర్వహించారు రెండు సార్లు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉగాది నందిపురస్కారం అందుకున్నారు పుట్టపర్తి శ్రీ సత్య సాయిబాబా గారి విశ్వశాంతి యాగం లో పాల్గొని వారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు విదేశాల్లో దుబాయ్ లో సైతం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర మరియు శ్రీ సీత రాముల కళ్యాణం నిర్వహించి కరాటే మాస్టర్స్ అసోసియేషన్ తరపున అవార్డు పొందారు.ప్రతి సంవత్సరం ఉత్తర తెలంగాణ జిల్లాల్లో శ్రీ శ్రీ శ్రీ జగద్గురువులు శంకరాచార్య శ్రీ విద్యారణ్య భారతీ మహాస్వామి హంపీ పీఠాధిపతి కర్ణాటక గారి ఆశీస్సులచే మరియు శ్రీ శ్రీ శ్రీ సద్గురువులు శ్రీ మాధవానంద సరస్వతీ స్వామివారి ఆశీస్సులచే ఎన్నో వైదిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు
# 16 వరకు చెల్లించకపోతే 17 నుండి వంట బంద్
– సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ – జిల్లా మహాసభలో నూతన కమిటీ ఎన్నిక

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 8. (ప్రజాజ్యోతి) మధ్యాహ్న భోజన కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా మహాసభ శనివారం పట్టణంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది మహాసభకు ముఖ్యఅతిథిగా సిఐటియు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న రెండు కోట్ల 28 లక్షల బిల్లులు వెంటనే చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 5వ తేదీ లోపు వంట బిల్లులు వేతనాలు చెల్లించాలని కార్మికులందరికీ ఇన్సూరెన్స్ పిఎఫ్ ఈఎస్ఐ యూనిఫారం గుర్తింపు కార్డులో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంటే వాటిని చెల్లించకుండా ఎమ్మెల్యే హెడ్మాస్టర్లు టీచర్లు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టమని ఒత్తిడి చేయడం సరికాదన్నారు ఇప్పటికే అప్పుల పాలైనటువంటి కార్మికులకు మెనూ అమలు చేయడం సాధ్యం కాదని తెలియజేశారు. మధ్యాహ్న భోజన వంట కార్మికుల్లో మెజార్టీ కార్మికులు ఎస్సీ ఎస్టీ బీసీలకు సంబంధించిన పేద కిందిస్థాయి తరగతి ప్రజలు వాళ్ళు ఈరోజు ఈ అప్పుల బాధలు భరించలేక ఇంట్లో ఉన్న సామాన్లు తాళిబొట్లు తాకట్టు పెట్టి బతుకుతెరువు కోసం ఈరోజు వంట కార్మికులుగా కొనసాగుతున్నారు కాబట్టి అధికారులైనా ఎమ్మెల్యే నైన మానవత దృక్పథంతోని వాళ్ళ బిల్లులు ఇచ్చేందుకు కృషి చేయాలని అప్పటివరకు ఒత్తిడి చేసి వాళ్లను మానసిక వేదన గురిచేసి ఇబ్బందులకు నెట్టకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో ముదాం అరుణ్ రాజనర్సు మోహన్ దశరథ్ కృష్ణ మరియు వంట కార్మికులు పాల్గొన్నారు మధ్యాహ్న భోజన కార్మిక సంఘం(సీఐటీయు)జిల్లా నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా సరస్వతి కార్యదర్శిగా వెంకటేష్ కోశాధికారిగా వాణి ఉపాధ్యక్షులుగా దుర్గయ్య రాజమణి ప్రమీల సహాయ కార్యదర్శులుగా పరశురాములు సత్తయ్య లావణ్య రజిత ప్రచార కార్యదర్శిగా ఆంజనేయులు మొత్తం 23 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది.

## ముఖ్యమంత్రి పుట్టినరోజును
# ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ

నిజామాబాద్ రూరల్: నవంబర్, 8 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజును ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు. శనివారం మండల కేంద్రమైన తెలంగాణ చౌరస్తాలో కేక్ కట్ చేసి ఒకరికొకరు కేక్ అందించుకొని టపాకాయలు పేల్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్ వీర్, వైస్ ప్రెసిడెంట్ మొట్టల రామ్, ఓబిసి జనరల్ సెక్రెటరీ గ్యామ శోభన్, మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అసిఫ్, చేపూరి రాజేందర్ గౌడ్, కొలిప్యాక రాజు, సలీం, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గణితఫోరం (టీఎంఎఫ్) జిల్లా నూతన అధ్యక్షులుగా కొండల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక

**మెదక్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 08:** మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల మెదక్ లో శనివారం తెలంగాణ గణిత ఫోరం మెదక్ జిల్లా నూతన శాఖ ఏర్పడింది. టీఎంఎఫ్ మెదక్ జిల్లా నూతన అధ్యక్షులుగా జడ్పీహెచ్ఎస్ కూచన్ పల్లి పాఠశాలకు చెందిన బి .కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గోపాల్ జెడ్పిహెచ్ఎస్ ఝాన్సీ లింగాపూర్, కోశాధికారిగా శివ్వ నాగరాజు జడ్పీ హెచ్ ఎస్ శంకరంపేట్ (ఆర్), కోశాధికారి గా ఉ పాధ్యక్షు లుగా బాలరాజు జడ్పిహెచ్ ఎస్ కుర్తివాడ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా గౌరవ అధ్యక్షులు సదన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు కొండల్ రెడ్డి మాట్లాడుతూ గణిత ఉ పాధ్యాయుల ద్వారా విద్యార్థుల్లో గణిత నైపుణ్యా లు పెంపొందించ డానికి వివిధ కార్యక్రమాలు చేపట్ట డానికి కృషి చేస్తామని గణిత బోధనలో ఉ పాధ్యాయులకు సహాయ సహకారాలు అందించటానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు వర ప్రసాద్, పంతంగి శ్రీనివాస్, ధనుంజయ్ , తదితర గణిత ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజల రక్షణకై రక్షకభట నిలయాలు అంకితభావంతో పనిచేయాలి
### – గుజ్జపు మచ్చేందర్

**కాల్వేర్, నవంబర్ 8 (ప్రజా జ్యోతి):** ప్రజల భద్రత, సంక్షేమం కోసం ప్రతి గ్రామంలో రక్షకభట నిలయాలు సేవా స్ఫూర్తితో పనిచేయాలని జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్ అన్నారు. శనివారం నాడు ఆయన నారాయణఖేడ్‌లో మాట్లాడారు. అత్యవసర పరిస్థితులు, ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు లేదా వైద్య అత్యవసరాల సమయంలో ప్రజలకు వెంటనే సహాయం అందించేందుకు రక్షకభటులు సిద్ధంగా ఉండాలని సూచించారు. రాత్రింబగళ్లు తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల రక్షణ కోసం సేవచేసే రక్షకభటులు సమాజానికి అమూల్యమైన ఆస్తి అని ఆయన పేర్కొన్నారు. "ప్రజలకు ఆపదలో అండగా నిలిచే రక్షకభటులు దేశం యొక్క నిజమైన రక్షకులు. వారు చేసిన సేవకు ప్రతిఫలంగా ప్రజలు వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలి," అని గుజ్జపు మచ్చేందర్ అన్నారు. ప్రజల రక్షణకు అంకితభావంతో పని చేసే రక్షకభటుల ధైర్యం, క్రమశిక్షణ, మరియు సేవా మనోభావం అందరికీ ఆదర్శమని ఆయన అభిప్రాయపడ్డారు. ఫౌండేషన్ తరపున భవిష్యత్తులో ప్రతి మండల కేంద్రంలో రక్షకభట శిక్షణ శిబిరాలు, అత్యవసర సేవల బృందాలు ఏర్పాటుచేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కల్వేర్ మండల నూతన ఎస్సై రవి గౌడ్, సిర్గాపూర్ మండల ఎస్సై గుజ్జపు నారాయణలను గుజ్జపు మచ్చేందర్ సన్మానించారు. కార్యక్రమంలో కృష్ణాపూర్ మాజీ ఎంపీటీసీ అంజయ్య సాగర్, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, అలీఖాన్పల్లి మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకుల రాములు, గుజ్జపు శ్రీనివాస్ , హర్షవర్ధన్ రెడ్డి, తుకారాం, శ్రీనివాస్, అభి, పవర్, కుసంగి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## భవనిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టం తీసుకురావాలి
### – కార్మికులకు సంక్షేమ నిధిని కేటాయించాలి
### ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి

**కల్వ్ ర్. 8. నవంబర్ ట ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని భవనిర్మాణ కార్మికులకు అమాలి ఆటో కార్మికులకు సంక్షేమ చట్టం తీసుకురావాలని ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి మాట్లాడుతూ కార్మికులకు సంక్షేమ చట్టాలు తీసుకురావాలని పనులు చేస్తూ అనేకమంది మరణిస్తున్న వారి కుటుంబానికి ఆదుకోవాలని అన్నారు లేబర్ కార్డుకు సంబంధించి పెండింగ్ ఫైలు క్లియర్ చేయాలన్నారు అనేక పెండింగ్ ఉన్న అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుంది అన్న పనిచేస్తున్న కార్మికులకు వెంటనే ప్రభుత్వం గుర్తింపు కార్డు ఇవ్వాలి ఉచితంగా లేబర్ కార్డు ని అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో నర్సింలు సాయిలు లక్ష్మణ్ యాకూబ్ మోష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సిద్దిపేట రూరల్, నవంబర్ 08,(ప్రజా జ్యోతి) :** సిద్దిపేట రూరల్ మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలను గ్రామ ప్రజలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో టపాసులు కాల్చి, కేక్ కట్ చేసి, సీఎంకి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ ప్రజాసంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా మన్నారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన ప్రజల ఆశయాలకు అనుగుణంగా కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు గ్యార రఘుపతి మహారాజ్, గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల వెంకటి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంయోద్దీన్, గ్యార కిషన్, కంతుల వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు గ్యార నవీన్, గ్యార రవి, గొడుగు రాంచంద్రం, అనపురం మహేష్, రేణికుంట నర్సయ్య, బండి కనకయ్య, మత్తడి, పోచయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న మురళీధర్ శాస్త్రీయ నృత్య ప్రదర్శన
### – రవీంద్ర భారతిలో వెంకట్రావుపేట పాఠశాల ఉపాధ్యాయుని శాస్త్రీయ నృత్యప్రదర్శన

**తొగుట నవంబర్ 07,(ప్రజాజ్యోతి):** హైద్రాబాద్ లోని రవీంద్రభారతి లో తొగుట మండలం వెంకట్రావుపేట గ్రామ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఐ. మురళీధర్ చేసిన నృత్య ప్రదర్శన ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. తెలంగాణ రాష్ట్ర బాషా, సాంస్కృతిక శాఖ, డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం అఖిల భారత సివిల్ సర్వీసెస్ విభాగం 2025 సంవత్సరానాకి గాను ఈ నెల 6, 7 తేదీలలో సంగీతం, నృత్యం, నాటక ప్రదర్శనలు నిర్వహించగా మురళీధర్ శాస్త్రీయ నృత్య ప్రదర్శనతో తన నాట్య ప్రదర్శనతో చూపరులను పరవశింప జేశారు. సినిమా పాటల ప్రదర్శనకు అనుమతి లేని ఈ ప్రదర్శనలో అన్ని విభాగాలు కలిసి వివిధ శాఖలలో పనిచేస్తున్న సుమారు మూడు వందల మంది ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని తమ కళను ప్రదర్శించారు. ఈ పోటీలలో సిద్దిపేట జిల్లా, తొగుట మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సాంఘిక శాస్త్ర ఉ పాధ్యాయులు ఐ.మురళీధర్ ప్రదర్శించిన శివ స్తోత్రం పాటలో తాండవం, లాస్యం కలయికతో రౌద్రం, కరుణ, అద్భుత రసాలతో చేసిన శాస్త్రీయనృత్యం జడ్జిలను, ప్రేక్షకులను ఆకట్టుకుని, న్యాయ నిర్ణేతలతో ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా వెంకటరావుపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నయీమ కౌసర్, ఉ పాధ్యాయబృందం, మండల నాయకులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మురళీధర్ ని అభినందించారు.

# సామాన్య ప్రజల భద్రత పట్టింపు లేని భద్రతాధికారులు

- తమ నిర్లక్ష్యంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు చేస్తున్న సంబంధిత శాఖ అధికారులు ఎందరో ఉన్న ఒకరికి కూడా పట్టింపు లేదు
- కనీస భద్రత ప్రమాణాలు పాటించని దుకాణములు సంస్థలు
- పర్మిషన్ల కాగితాలకే పరిమితం అవుతున్న నిబంధనలు
- నిత్యం వేల మంది సందర్శించే వ్యాపార సంస్థల వద్ద ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులు
- జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాములు నేత

**జహీరాబాద్, నవంబర్ 08( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలో రోజురోజుకు చిన్నచిన్న వ్యాపార సంస్థలు పెద్ద ఎత్తున విస్తరించడంతో జహీరాబాద్లో దాదాపు ఒక 500 వ్యాపార సంస్థలు ఉన్నాయి. ఆ వ్యాపార సంస్థలలో ప్రజా సంక్షేమం కోసం ప్రజా శ్రేయస్సు కోసం పాటించాల్సిన ఎలాంటి నిబంధనలను కూడా పాటించకుండా వ్యాపార సంస్థలు నడి పిస్తున్నారు. ముఖ్యంగా పెట్రోల్ పంపులు పెద్దపెద్ద షాపింగ్ మాల్స్ తినుబండారాలను తయారు చేసే మిఠాయి షాపులు హోటల్లు లాడ్జిలు మొదలగు సంస్థల వద్ద ఏవైనా ప్రమాదాలు జరిగితే నివారించడానికి ఎలాంటి భద్రతపరమైన వస్తువులు లేకుండానే సంస్థలు నిర్వహిస్తున్నారు. వీటన్నింటినీ చూస్తూ మామూళ్ల మత్తులో నిశ్శబ్దంగా ఉంటున్న అగ్నిమాపక శాఖ కొన్ని పెట్రోల్ పంపులు వద్ద పెట్రోల్ పంపు నిర్వహించడానికి కావలసిన నిబంధనలు ఏవి పాటించకుండా ఉన్నప్పటికీ అగ్నిమాపక సిబ్బంది వారికి అనుమతులు ఇచ్చి వారి వద్ద ఎలాంటి నిబంధనలు లేకపోయినా కూడా ప్రతి సంవత్సరం వారి యొక్క లైసెన్సులు రెన్యు వల్ చేస్తున్నారు. ముఖ్యంగా పెద్దపెద్ద షాపింగ్ మాల్స్ నిర్మాణం చేస్తే దానికి నాలుగు దిక్కుల ఫైర్ ఇంజన్ కూడా తిరగాల్సిన నిబంధనలు ఉన్నాయి. అయినప్పటికీ నీ ఏ ఒక్క ఫీట్ స్థలం లేకపోయినా అనుమతులు ఇస్తా నన్నారు. వీరి అనుమతులతో మున్సిపల్ వాళ్లు కూడా భవనం నిర్మించడానికి అనుమ తిస్తున్నారు భవనం నిర్మించడానికి అదే విధంగా తినుబండారాలను విక్రయించే మిఠాయి షాపులు చిన్న చిన్న షాపులను అద్దెకు తీసుకొని అందులో పెద్ద ఎత్తున గ్యాస్ పోయిల మీద తినుబండారాలను తయారు చేస్తున్న క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే అక్కడికి వెళ్ళిన ప్రజలకు పెద్ద ఎత్తున నష్టం సంభవించే పరిస్థితి ఉ న్నప్పటికీని కూడా అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరం సూచనీయం అదేవిధంగా అనేక ప్రైవేట్ పాఠశాలల వద్ద కూడా వాళ్ళ ఇష్టం వచ్చినట్లు నిర్మాణాలు చేపడతావున్నారు. కనీస భద్రత ప్రమాణాలు కూడా పాటించడం లేదు ఎవరైనా అధికారులు తనిఖీకి వెళితే చాలా దర్జాగా అవినీతి అధికారులు ఇచ్చిన ధ్రువ పత్రం చూపిస్తా ఉన్నారు. పెయింట్ షాపులు హార్డ్వేర్ షాపులు పెద్ద పెద్ద గోదాము లలో ఎలాంటి భద్రత ప్రమాణాలు లేవు ఏవైనా ప్రమాదాలు జరిగిన నివారించడానికి కనీస వస్తువులు కూడా లేవు ఈ మధ్యకాలం లో జహీరాబాద్ పోలీసులు కొన్ని సంస్థలపై దాడి చేసి కేసులు రిజిస్టర్ చేసిన కూడా ఏమాత్రం భయం భక్తి లేకుండా మిగతా సంస్థల వారు నిర్భయంగా తమ వ్యాపారా లను కొనసాగిస్తున్నారు. ఇకనైనా అధికారులు కార్యాలయంలో నుండి బయటకి కదిలి ప్రతి వ్యవస్థ పై క్షుణ్ణంగా పరిశీలించి భవిష్యత్తులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని జహీరాబాద్ ప్రజల పక్షాన జాగో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఇమ్రాన్ అరవింద్ సన్నీ మాదినం శివప్రసాద్ ప్యార్ల దశరథ్ బాలు చినుకు కోరడం జరుగుతుంది.

## అన్ని రకాల సహాయ సహకారాలకు ముందుండే వారు రక్షకభటులు పోలీస్ శాఖ
### – గుజ్జపు మచ్చేందర్

**కల్వ్ ర్., నవంబర్ 8 (ప్రజా జ్యోతి):** ప్రజల భద్రత, సంక్షేమం కోసం ప్రతి గ్రామంలో రక్షకభట నిలయాలు సేవా స్ఫూర్తితో పనిచేయాలని జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్ అన్నారు. శనివారం నాడు ఆయన నారాయణఖేడ్‌లో మాట్లాడారు. అత్యవసర పరిస్థితులు, ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు లేదా వైద్య అత్యవసరాల సమయంలో ప్రజలకు వెంటనే సహాయం అందించేందుకు రక్షకభటులు సిద్ధంగా ఉండాలని సూచించారు. రాత్రింబగళ్లు తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల రక్షణ కోసం సేవచేసే రక్షకభటులు సమాజానికి అమూల్యమైన ఆస్తి అని ఆయన పేర్కొన్నారు. "ప్రజలకు ఆపదలో అండగా నిలిచే రక్షకభటులు దేశం యొక్క నిజమైన రక్షకులు. వారు చేసిన సేవకు ప్రతిఫలంగా ప్రజలు వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలి," అని గుజ్జపు మచ్చేందర్ అన్నారు.ప్రజల రక్షణకు అంకితభావంతో పని చేసే రక్షకభటుల ధైర్యం, క్రమశిక్షణ, మరియు సేవా మనోభావం అందరికీ ఆదర్శమని ఆయన అభిప్రాయపడ్డారు. ఫౌండేషన్ తరపున భవిష్యత్తులో ప్రతి మండల కేంద్రంలో రక్షకభట శిక్షణ శిబిరాలు, అత్యవసర సేవల బృందాలు ఏర్పాటుచేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కల్వేర్ మండల నూతన ఎస్సై రవి గౌడ్, సిర్గాపూర్ మండల ఎస్సై గుజ్జపు నారాయణలను గుజ్జపు మచ్చేందర్ సన్మానించారు. కార్యక్రమంలో కృష్ణాపూర్ మాజీ ఎంపీటీసీ అంజయ్య సాగర్, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, అలీఖాన్పల్లి మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకుల రాములు, గుజ్జపు శ్రీనివాస్ , హర్షవర్ధన్ రెడ్డి, తుకారాం, శ్రీనివాస్, అభి, పవర్, కుసంగి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రవి గౌడ్‌కి టిఆర్ఎస్ పార్టీ బృందంచే సన్మానం

**కల్వేర్, నవంబరు 8(ప్రజా జ్యోతి)** కల్వేర్ ఎస్ఐగా రవి గౌడ్ నియమి తులయ్యారు. సదాశివపే టలో ఎస్ఐగా విధులు నిర్వహి స్తున్న ఆయనను కల్వేర్ బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. . గత కల్వేర్లో విధులు నిర్వహిం చిన మధుసూదనరెడ్డి సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్కు బదిలీ కాగా, ఎస్. ఐ స్థానంలో కల్వేర్ ఇన్చార్జి ఎస్ఐగా సిర్గాపూర్ రెండవ ఎస్.ఐ నారాయణ కొనసా గారు. శుక్రవారం రవి గౌడ్ బాధ్యతలు స్వీకరించారు.. బి ఆర్ ఎస్ పార్టీ బృందం. తాజా మాజీ జడ్పిటిసి.నరసింహారెడ్డి. రామ్ సింగ్ రామిరెడ్డి మైనార్టీ కో ఆప్షన్ మెంబర్ మొహమ్మద్ అబ్దుల్ ఘని. కుమ్మరి సాయిలు పెరుమళ్ళ బాలయ్య. టిఆర్ఎస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు తదితరులు ఎస్ఐ ని కలిసి పుష్పగుచ్చమిచ్చి శాలువాతో సన్మానం చేయడం జరిగింది.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు కెవిఆర్ ఫౌండేషన్ చేయూత
### – కెవి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు

**సిద్దిపేట, నవంబర్ 08,(ప్రజా జ్యోతి) :** ప్రతిభావంతులైన విద్యార్థులు తమ విద్యను ఆపకుండా ముందుకు సాగేందుకు కెవిఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల వంశీధర్ రావు తెలిపారు. సిద్దిపేట అంబేద్కర్ నగర్‌కు చెందిన పెర్క శ్రీను కుమార్తె పెర్క శ్రీజ గవర్నమెంట్ %ూజ% కోటాలో కరీంనగర్‌లోని చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. కానీ కాలేజ్ ఫీజు మరియు హాస్టల్ ఫీజు పూర్తిగా సమకూర్చుకోలేని పరిస్థితి ఏర్పడడంతో శ్రీజ కుటుంబం కె.వి.ఆర్ సంప్రదించారు. వెంటనే స్పందించిన కె వి ఆర్ ఫౌండేషన్ తరఫున రూ. 95,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎన్. సత్యం, ఖదీర్, ఏజస్ పటేల్, సురేందర్ గౌడ్, వెంకట్ , ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**నంగునూర్,నవంబర్ 8(ప్రజా జ్యోతి):–** మండల కేంద్రమైన నంగునూరులో శనివారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు జన్మదిన సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి దేవలపల్లి యాదగిరి మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అన్ని నెరవేర్చడం జరుగుతుందని పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేయడం జరుగుతుందన్నారు రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమంత్రితో కలిసి ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ఇచ్చిన హామీల తో పాటు అత్యవసర పనులు కూడ చేయటం జరుగుతుంది అన్నారు అటువంటి మంచి వ్యక్తి పార్టీ తో పాటు యవత్తు ప్రజలు అండగా నిలిస్తే అభివృద్ధి పరుగులు పెడుతుందాన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శంకర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య చెలికాని యాదగిరి, అనరాజు నాగరాజు, బాగు శ్రీకాంత్,గౌరబోయిన సంపత్,రాగుల కృష్ణ, రాగుల కనకయ్య,సందెబోయిన తిరిపతి, సీచ్ బాలయ్య,భాస్వరాజ్ రాములు, తుపాకుల శ్రీనివాస్, దేవులపల్లి శ్రీకాంత్,అనుముల జైపాల్ రెడ్డి, పంగ శేఖర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ఆరెపల్లి సురేష్, ముక్కెర లింగం, గౌరబోయిన రాజు, బడే సాంబయ్య, మ్యాక రజినీకాంత్ ఆదిమూలం మైసయ్య, జెల్ల పోచయ్య, ఆడెపు ఆనందం, దేవులపల్లి శంకర్ రాజయ్య, నాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిఎం జన్మదిన వేడుకలు

**కొల్చారం (ప్రజాజ్యోతి ) నవంబర్ 08 :** రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆయురారోగ్యా లతో ఎల్లపుడు సుఖసంతో షాలతో ఉండాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్ అన్నారు. శనివారం సిఎం జన్మదినం పురస్కరించుకొని మండల కేంద్రం కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేషంట్లకి పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ వేడుకలలో మధుసూదన్ రెడ్డి,గోవర్ధన్, మాజీ సర్పంచ్ లు గడ్డమిది నర్సిములు, మాధవి శ్రీశైలం,రాంరెడ్డి, గడ్డ మీది శ్రీను, గొండ కృష్ణ, శేఖర్,పహాడ్, ప్రవీణ్ రెడ్డి,తుడుం రామకిష్టయ్య, సురేష్ గౌడ్,తదితరులు ఉన్నారు.

## ముగిసిన 11 వ జోనల్ గేమ్స్
### హాజరైన డీఎస్పీ ప్రసన్న కుమార్

**మెదక్ (ప్రజాజ్యోతి), 08 నవంబర్ :** గత మూడు రోజులుగా మెదక్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కళాశాలలో జరుగుతున్న రాజన్న సిరిసిల్ల జోనల్ స్థాయి గేమ్స్ ముగింపు కార్యక్రమానికి మెదక్ డీఏస్పీ ప్రసన్న కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, గెలుపొందిన విద్యార్థినులకు బహుమతు లను అందచేశారు. ఈ కార్యక్ర మంలో మెదక్ జిల్లా ప్రిన్సిపాల్‌లు పద్మావతి, సత్యవతి, అనురాధ,సంధ్యారాణి,వర్గల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, వివిధ స్కూల్‌ల పి ఈ టి,పీడీ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత
### – పండు పౌండేషన్ ఆధ్వర్యంలో నర్సాగౌడ్ కుటుంబానికి చేయూత

**తొగుట నవంబర్ 07, (ప్రజాజ్యోతి):** తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణంగా మరణించిన దూలం నర్సాగౌడ్ కుటుంబానికి పండు పౌండేషన్ సభ్యుడు చిక్కుడు స్వామి ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని ఫౌండేషన్ సభ్యులతో కలిసి శనివారం మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా పండు పౌండేషన్ సభ్యుడు చిక్కుడు స్వామి మాట్లాడుతూ అనారోగ్యంతో దూలం నర్సాగౌడ్ మరణించడం ఆ కుటుంబానికి తీరని లోటు అని, కుటుంబ సభ్యులకు తాము అందగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పండు పౌండేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి అధికారంలో ఉంటే.. సంక్షేమం నిరుపేదల వెంటే

## మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్

**శామీర్ పేట్, నవంబర్ 08,(ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారం లో ఉంటే అభివృద్ధి, సంక్షేమం నిరుపేదల వెంటే ఉంటుందని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. శనివారం సీఎం రేవంత్ రెడ్డి జన్మది నాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోస కాయల వెంకటేష్ ఆధ్వర్యంలో మూడుచింతలపల్లి చౌరస్తాలోని వీరారెడ్డి విగ్రహం వద్ద అభిమా నులు కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి, రేవంత్ రెడ్డి జన్మదిన వేడు కలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన నర్సింలు యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయి నుంచి ఒక్కో మెట్టు ఎదుగుతూ ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన రేవంత్ రెడ్డికి సామాన్య ప్రజల కష్ట సుఖాలు తెలుసని అన్నారు. అందుకే అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని ఆయన రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. నిత్యం ప్రజల కోసం శ్రమించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నారని పేర్కొన్నారు.అనంతరం జగన్ గూడలోని అనాథ ఆశ్రమంలో పిల్లలకు దుస్తువులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి,వేణుగోపాల్ రావు, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచులు లక్ష్మారెడ్డి,బాల నరసింహా, బండి జగన్నాథ్, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, నాయకులు బస్వారెడ్డి, వెంకటరామిరెడ్డి, రాజేంద్ర ప్రసాద్ గౌడ్, ఏటావాలి లక్ష్మణ్, జెర్రీ పోతుల నరసింహులు, రవీందర్ నాయక్,వీరేశం గుప్తా,మహేష్, గోపి, దామోదర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జయాల పాండు, తిర్పిగల్ల శ్రీనాథ్, వెంకటేశం, ప్రవీణ్ రెడ్డి, హరిబాబు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## 15న జరగబోయే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**– న్యాయమూర్తులు అలేఖ్య, తిరుపతి**

**మేడ్చల్, నవంబర్ 8 (ప్రజాజ్యోతి) :** ఈనెల 15వ తేదీన జరగబోయే ప్రత్యేక లోక్ అదాలత్లో అధిక కేసులు రాజి కుదుర్చుకోవాలని మేడ్చల్ ఎనిమిది, తొమ్మిదవ మెట్రోపాలిటన్ న్యాయమూర్తులు అన్నారు. నేడు జాతీయ న్యాయ సేవ దినోత్సవం పురస్కరించుకొని శనివారం మేడ్చల్ న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో పడాల రామిరెడ్డి న్యాయ కళాశాల అమీర్పేట్ వారు మేడ్చల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో న్యాయ సేవ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మేడ్చల్ ఎనిమిది, తొమ్మిదవ మెట్రోపాలిటన్ న్యాయమూర్తులు అలేఖ్య, తిరుపతిలు జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు విస్తృతంగా న్యాయ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈనెల 15వ తేదీన జరగనున్న లోక్ అదాలత్లో సాధ్యమైనన్ని అధిక కేసులలో రాజీ కుదుర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చీదు హనుమంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, మాజీ అధ్యక్షుడు వేణు రాజు యాదవ్, పడాల రామిరెడ్డి కళాశాల చైర్మన్ పడాల శ్రీనివాస్, పలువురు న్యాయవాదులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న పాలనాదక్షుడు, పేదల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలిస్తున్న ప్రజానాయకుడు సీఎం రేవంత్ రెడ్డి

**– మీ నాయకత్వం, ధైర్యం, ప్రజల పట్ల ప్రేమ తెలంగాణకు కొత్త ఊపునిచ్చింది**

**– అభివృద్ధి, సంక్షేమంలతో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన అందిస్తున్న పాలమూరు పులి బిడ్డ**

**– టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, నవంబర్ 08 (ప్రజా జ్యోతి) :** జనహృదయ నేత భవిష్యత్తు తరాలకు ఆశాకిరణం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్ నగర్ వెంచర్ 3 లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల కార్యక్రమానికి గుత్తా అమిత్ రెడ్డి చైర్మన్ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ సారధిగా సమర్ధవంతంగా పని చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీరు చూపిస్తున్న మార్గం యువతకు స్ఫూర్తి, ప్రజలకు ఆశ. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలతో పాటు, మీ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజాపాలనలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా, ప్రతి ఇంటా వెలుగులు నింపి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత పని చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, తెలంగాణను సుభిక్షం వైపు నడిపించే శక్తిని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు, అరుణ గారపాటి, రత్నకుమారి, రాజేశ్వరీ, లక్ష్మి, రాజ్, జై సూర్య, నరసింహా యాదవ్, రాము గౌడ్, అరుణ్ గౌడ్, ఎం.రాము, శేఖర్ గజానంద్, కనకయ్య, శివ జెల్ల, మహేష్ ముదిరాజ్, అనూష, రమాదేవి, గుండ జ్యోతి, భారతమ్మ, రజిత, జోజమ్మ, విజయలక్ష్మి, లావణ్య, అనిత, కృష్ణవేణి, సాయి భారతి, అహ్మద్, సోను, శేఖర్ యాదవ్, పల్లపు వేణు, సుధీర్, చందు, యాదగిరి, సతీష్ రెడ్డి, రవి ముదిరాజ్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధికి కృషి చేస్తాను

**– కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** హిల్ కాలనీ లోని చంద్రశేఖర్ ఆజాద్ క్రాంతి సాంగ్ కమ్యూనిటీ హాల్లో ఫ్లోరింగ్ వర్క్, కాంపౌండ్ వాల్ హైట్ ఎక్స్టెన్షన్ మరియు పిల్లలు ఆట వస్తువులు ఏర్పాటు పనులను వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. జగదీష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి కొలిశెట్టి సంజయ్ కుమార్. అసోసియేట్ ప్రెసిడెంట్ బీరం శ్రీధర్, ఉపాధ్యక్షులు ఎంపీ నరసింహారాజు, సంయుక్త కార్యదర్శి కట్టం క్రాంతి గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి సాయికిరణ్ గౌడ్, సత్యనారాయణ వనస్థలిపురం సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు పి రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం. రాంప్రసాద్, కోశాధికారి కీసర కృష్ణారెడ్డి, ఆజాద్ క్రాంతి సభ్యులు బాలు, గణేష్, పాండురంగారెడ్డి, కరుణాకర్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంజయ్య గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి అన్నదాన కార్యక్రమం

**– ప్రతి రోజు 600 మంది అయ్యప్ప స్వామి భక్తులకు ప్రసాదం పంపిణీ**

**సికింద్రాబాద్, నవంబర్ 8 (ప్రజాజ్యోతి) :** బౌద్ధనగర్ శ్రీ అయ్యప్ప మాలధారణ సందర్భంగా భక్తి శ్రద్ధలతో బౌద్ధనగర్ ప్రాంతంలో 23వ ఏట జరుగుతున్న అయ్యప్ప స్వామి అన్నదాన కార్యక్రమం గొప్పగా కొనసాగుతోంది. అంజయ్య గురుస్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సేవా కార్యక్రమం ప్రతిరోజు మధ్యాహ్నం పడి పూజ జరగుతుందిని తెలిపారు. ప్రతిరోజూ 600 మంది అయప్ప స్వాములు, భక్తులు పాల్గొంటూ, భక్తి భావంతో నామస్మరణ, హరినామ కీర్తనలు చేస్తూ, అనంతరం భోజన ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు అన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహణలో స్థానిక యువకులు, సేవా దళాలు, బౌద్ధనగర్ వాసులు సక్రమంగా సహకరిస్తున్నారు. అంజయ్య గురుస్వామి మాట్లాడుతూ అన్నదానం అనేది మహాదానం. భక్తుల సేవే నిజమైన అయ్యప్ప పూజ, ఏ ఒక్క భక్తుడైనా ఇక్కడకు వస్తే ప్రేమగా, గౌరవంగా సేవ చేస్తున్నాం అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, సంఘ నాయకులు, దాతలు కూడా కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలిపారు. మకరజ్యోతి, మహాపూజలు జరిగే వరకు రోజువారీగా ఈ అన్నదానం సేవా కార్యక్రమం కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## పంచారామ క్షేత్రాలకు అన్నదాన సమారాధనకు రూ. 5 లక్షలు అందజేత

**– సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్ కుమార్**

**కూకట్ పల్లి, నవంబర్ 08 (ప్రజాజ్యోతి) :** సామాజిక కార్యక్రమాలలో ఎల్లప్పుడూ ముందుంటు ఆలయాలకు తన వంతు ఆర్థిక సహాయం అందిస్తూ తన దైవభక్తిని పుప్పాల అజయ్ కుమార్ తన సేవా భావం నిదర్శనమని ఆలయ పెద్దలు అన్నారు. సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్ కుమార్ కార్తీక మాసం సందర్భంగా అమరారామం, సోమారామం, క్షీరారామం, ద్రాక్షారామం, కుమారారామం, పంచారామ క్షేత్రాల్లో ఒక్కో ఆలయంలో రూ. 1 లక్ష చొప్పున అన్నప్రసాదం కోసం 5 లక్షలు అందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ పుప్పాల జ్యోతి రాణి, డా.గంటా యశ్వంత్ రావు, దత్త ప్రసున్న, ఆలయ అధికారులు, ఆలయ ఈవో తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ ఉద్యమంలో వందేమాతరం ప్రముఖ నినాదం

**– వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్య సమరయోధులలో దేశభక్తిని రగిలించింది**

**– దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావులను స్మరించుకోవడం ప్రతి ఒక్క భారతీయుడు కర్తవ్యం**

**– బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**

**కూకట్ పల్లి, నవంబర్ 08 (ప్రజాజ్యోతి) :** స్వదేశీ ఉద్యమంలో వందేమాతరం ప్రముఖ నినాదంగా మారిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఈగీతం పాత్రను దృష్టిలో ఉంచుకొని, జాతీయ గీతం వందేమాతరం స్వరపరిచి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు అక్టోబర్ 1' వ తేదీ నుంచి దేశం నలుమూల సామూహిక వందేమాతరం గీతాలాపన చేస్తున్న నేపథ్యంలో కూకట్ పల్లీ నియోజకవర్గం బీజేపీ శాఖ ఆధ్వర్యంలో శనివారం కూకట్ పల్లీ బీజేపీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి వందే మాతరం జాతీయ సామూహిక కార్యక్రమంలో పాల్గొని గీతాలపన చేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వ రరావు మాట్లాడుతూ వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్య సమరయోధులలో దేశభక్తిని రగిలించిన ప్రేరణామూర్తి అని పేర్కొన్నారు. ఈ గీతం ద్వారా స్వదేశీ ఉద్యమం ఉత్సాహభరితంగా సాగిందని, తల్లిదే శం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావులను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి కర్తవ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, అర్నపల్లి సూర్యరావు, కన్వీనర్ శ్రీకర్ రావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, కూకట్‌పల్లీ నియోజకవర్గం బిజెపి అధ్యక్షులు, స్థానిక నాయకులు, మహిళా మోర్చా, యువ మోర్చా కార్యకర్తలు, అలాగే స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హృదయాలను జ్ఞాపకాలతో నింపుకొనే ఆత్మీయ కలయిక, మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించే వేడుక

**– ఐటీ పరిశ్రమ, వాణిజ్యం శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**కూకట్ పల్లి, నవంబర్ 08 (ప్రజా జ్యోతి) :** కళ్యాణ్ నగర్ వెంచర్ 3 లో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వివేకానంద ఉద్యానవనం లో మల్లాడి విజయలక్ష్మి ఆధ్వర్యంలో బ్రాహ్మణ కార్తీక వనసమారాధన మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఐటీ, పరిశ్రమ, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మాజీ కేంద్ర మంత్రి డా. సముద్రాల వేణుగోపాల చారి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ కార్తీక మాసంలో నిర్వహించే ఆత్మీయ భోజనాలతో అందరిలో ఐక్యత పెంపొందుదని, కార్తీక వనసమారాధనలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఆధాత్మిక చింతనతో పాటు ఆనందం, ఆరోగ్య సందేశం కార్తీక వనసమారాధనలు మనకు అందిస్తాయని అన్నారు. బ్రాహ్మణ కులస్తులు విద్య, రాజకీయ, ఆర్థిక వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో తులసి శ్రీనివాస్, ఎంవీఎస్. కైలాష్ నాథ్, ఎం.వి. రజిని, పి. వీణ, పి. జయసూర్య, పి. పార్వతి, కె. శంకరనారాయణ, కె. సుధాకర్, ఎం.శాంతి ప్రియా, ఎన్. రామకృష్ణ, ఎన్. లీలా, బ్రాహ్మణ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జీవో కాగితాలు కాల్చివేసి నిరసన తెలిపిన కేడీపీ జేఏసీ సభ్యులు

**కొడంగల్ నవంబర్ 8 ప్రజాజ్యోతి :** కెడిపి జెఏసి ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ కూడలిలలో మెడికల్ కాలేజీ,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల భవనాలు హకీంపేట్, పోలేపల్లికి తరలించినట్లు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓ కాగితాలను కాల్చివేసి నిరసన తెలిపారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, మాట్లాడుతూ కెడిపి జెఏసి ఆధ్వర్యంలో జరుగుతున్న కొడంగల్ అభివృద్ధి పోరాటం లో స్థానిక అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు గళం విప్పాలని అన్నారు. మెడికల్ కాలేజీ, గురుకుల భవనాలు నిర్మాణం కొరకు ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతి రెడ్డి శంఖుస్థాపన చేసి పనులు ప్రారంభించి మధ్యలో ఆపి హకీంపేట్, పోలేపల్లికి తరలిస్తుంటే స్థానిక కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు.తమ ఆర్థిక స్వలాభాలకోసం, అభివృద్ధి కి కృషి చేయలేని కాంగ్రెస్ నాయకుల ఇళ్ళు ముట్టడిస్తామని హెచ్చరించారు. తాము అభివృద్ధి కి అడ్డుకాదనీ, కొడంగల్ లో జరగాల్సిన అభివృద్ధి మారు మూల ప్రాంతాలకు తరలిస్తుంటే చూస్తూ ఊరుకోమని, రేపు రేపు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అన్నారు. ఈకార్యక్రమంలో కెడిపి జెఏసి కో–కన్వీనర్లు గంటి సురేష్ కుమార్, ఎర్రన్ పల్లి శ్రీనివాస్, యు.రమేష్ బాబు, భీమరాజు, డా"నవాజ్, పవన్ లాహోటి, మాజీ సర్పంచ్ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన అడ్వికేట్‌గా పదోన్నతి పొందిన రవి కుమార్

**– శుభాకాంక్షలు తెలిపిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**

**పరిగి, నవంబర్ 08 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు జేఏసీ రవి కుమార్ నూతన ఎన్రోల్ మెంట్ అడ్వికేట్ పత్రాన్ని అందుకున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తో మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ చేతుల మీదుగా ఎన్రోల్ మెంట్ అడ్వికేట్ పత్రాన్ని జేఏసీ రవి కుమార్ తెలియజేశార శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న అదం సంతోష్

**సికింద్రాబాద్ నవంబర్ 8 (ప్రజాజ్యోతి) నవంబర్ :** సికింద్రాబాద్ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్‌చార్జ్ అదం సంతోష్ కుమార్ దర్శించుకున్నారు. దేవాలయ ఈఓ, కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదం దేవుని కరుణతో ప్రజాసేవలో మరింత శక్తి సమకూరాలని కోరుకుంటున్నాను. ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను అని తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఘనంగా పుట్టినరోజు వేడుకలు

**– మణికేశ్వర్ నగర్‌లో సంతోష్ కుమార్ నేతృత్వంలో కేక్ కటింగ్**

**సికింద్రాబాద్, నవంబర్ 8, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నగరంలో శుభాకాంక్షల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కంటెస్టెడ్ ఎమ్మెల్ నియోజకవర్గ ఇంచార్జి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అదం సంతోష్ కుమార్ మణికేశ్వర్ నగర్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజలకు చేరువగా పనిచేస్తోంది. విద్య, వైద్యం, రైతుల సంక్షేమం, ఉద్యోగాల కల్పన దిశగా రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారు. తెలంగాణ యువతకు రేవంత్ రెడ్డి ఆదర్శ నాయకుడు అని అన్నారు. అలాగే ఆయన మరింతగా మాట్లాడుతూ, పార్టీ బలోపేతం కోసం స్థాయి నుంచి కార్యకర్తలకు ప్రోత్సాహం ఇచ్చే విధంగా నిర్ణయాలు తీసుకుం టున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం సమర్థవంతమైన పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి సేవలు గుర్తుండేలా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేసుకుంది.

## సీఎం రేవంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేటర్ రాగుల

**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 08 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ వేడు కలను పురస్కరించుకొని వనస్థలి పురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయనను కలుసుకుని అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మరో 20 సంవత్స రాలు సీఎంగా కొనసాగుతూ తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

# ప్రజా జీవితం లో బురద జల్లే ప్రయత్నం చేయడం పరిపాటిగా మారింది

-మాట్లాడే ముందు నిరాధార ఆరోపణలు చేయటం మానుకోవాలి.

- ఎమ్మెల్యే డాక్టర్.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,నవంబర్ 08,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణంలోని మోతే రోడ్డులో గల పార్టీ పట్టణంలోనికార్యాలయం లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడతూ ప్రజా జీవితం లో బురద జల్లే ప్రయత్నం చేయడం పరిపాటిగా మారింది.మాట్లాడే ముందు నిరాధార ఆరోపణలు చేయటం మానుకోవాలి.73ఏండ్ల క్రితం జరిగిన విషయాన్ని 7 ఏండ్ల క్రితం ఎమ్మెల్యే అయిన నాపై మాజీ మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి ఆరోపణలు అర్థరహితం వారి విజ్ఞతకే వదిలేస్తున్నా.జగిత్యాలలో నాకు అన్ని వర్గాల స్నేహితులు ఉన్నారు వ్యాపారవేత్తలు కూడా ఉన్నారు.ప్రభుత్వ ఆస్తుల అన్యాక్రాంతం కావడంలో నా మద్దతు ఎప్పటికీ ఉండదు.నాపై ఆరోపణలు చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ వివాద కాంప్లెక్స్ లో వ్యాపార ప్రారంబానీకి వెళ్లారు.మాజీ మంత్రి కూడా ఎంపీ ఎన్నికల ఓట్ల సందర్భంగా వ్యాపారవేత్త ఇంటికి వెళ్ళి అల్పాహారం చేశారు.నా పై అసత్య ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నా ఆరోపణలు చేసే ముందు ఆలోచన చేయాలీ.చట్ట వ్యతిరేక విధానాలకు మద్దతు నాకు నా కుటుంబానికి అవసరం లేదు ఉండదు.

నా జీవితం తెరచిన పుస్తకం జగిత్యాల ప్రజలందరికీ తెలుసు.బురద జల్లే ప్రయత్నం చేయడం వల్లనే బురద కడుక్కోవడానికి ప్రజలకు అన్ని విషయాలు తెలియాలని శనివారం రోజున ప్రెస్ మీట్.ఏ విషయం లో నైనా మీడియా ప్రతినిధులకు వివరణ ఇస్తా అసత్య ప్రచారాలు,వార్తలు రాయవద్దని కోరుతున్న.అన్ని వేళలా ప్రింట్ ఎలక్ట్రానిక్ మిత్రులు అండగా ఉన్నారు. అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ కింద బ్యాంక్ లోన్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు సేకరించి జగిత్యాల కు అత్యధికంగా 50 కోట్లు నిధులు మంజూరు,ఆర్మూరు 18.70 కోట్లు, బోధన్ 18.70 కోట్లు నిజామాబాద్ కు 32 కోట్లు మంజూరు చేయటం జరిగింది.నేషనల్ హౌసింగ్ బ్యాంక్ ద్వారా రాష్ట్రాలకు అప్పు గా వచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 7 ఏండ్ల లో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.నేషనల్ హౌసింగ్ బ్యాంక్ ద్వారా రాష్ట్రం జగిత్యాల కు 50 కోట్లు,రాష్ట్ర ప్రభుత్వం నిధులు 12 కోట్లు మొత్తం గా 62.50 లక్షల కోట్లు,రాయికల్ పట్టణ అభివృద్ధి కి 15 కోట్లు మంజూరు చేయటం జరిగింది అన్నారు.కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేశారని చెప్పడం వారి అవగాహన లోపం.జగిత్యాల అభివృద్ధి కి అందరితో కలిసి పనిచేస్తా ప్రజల డబ్బు ప్రజలకు అందించే విదంగా కృషి చేయటం ప్రజా ప్రతినిధులు బాధ్యత నిధులు తెస్తే ఓర్వలేకనే జగిత్యాల అభివృద్ధికి అడ్డు పడే ప్రయత్నం చేస్తున్నారు.కేంద్రీయ విద్యాలయం జగిత్యాల తిప్పన్న పెట్ బ్లాక్ స్పాట్ రోడ్డు, రోళ్ళవాగు పర్యావరణ అనుమతులు పరిష్కారం తదితర ప్రతిపాదనలు ఎంపీ దృష్టికి తీసుకెళ్లడం నా వంతు బాధ్యత కేంద్ర రాష్ట్రాలు కలిసి పనిచేస్తే అభివృద్ధి సాధ్యం రాజకీయాల్లో విలువలు ప్రదానం నష్ట పరిహారం చెల్లించి యావర్ రోడ్డు విస్తరణ చేయటం నా ప్రధాన అతి ముఖ్యమైన లక్ష్యం జగిత్యాల ప్రజలు చైతన్య వంతులు వారికి అన్ని తెలుసునని అన్నారు.138 సర్వే నంబర్ భూమిలో ఉన్న కృష్ణ పెట్రోల్ బంక్,బాలకృష్ణ బార్ స్వాగత్ బార్ లు ఇతర వ్యాపార సముదాయాలు జగిత్యాల మున్సిపల్ భూమికి సంబంధించి చట్ట విరుద్ధం గా ఉన్నట్లయితే అట్టి సముదాయాల పై తగుచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరుతున్నా అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోలి శ్రీనివాస్ బాలే శంకర్ క్యాదసు నాగయ్యా చెట్పల్లి సుధాకర్ ముస్కు నారాయణ రెడ్డి కుసరి అనిల్ దుమాల రాజ్ కుమార్ బద్దం జగన్ పంబల రాము శ్రీనివాస్ తిరుమలయ్య బోడ్ల జగదీష్ అహమ్మద్ కోరే గంగమల్లు రామ్మోహన్ రావు గుర్రం రాము క్యాదసు నవీన్ కూతురు శేఖర్ అరుముల్ల పవన్ దాసరి ప్రవీణ్ పోతునుక మహేష్ లవంగ రాజేందర్ రామకృష్ణ రెడ్డి శరత్ రావు రంగు మహేష్ శ్రీరామ్ భిక్షపతి ప్రవీణ్ రావు గౌస్ వంశీబాబు గంగాధర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఇంటర్ డిస్టిక్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, నవంబర్ 08,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం గీతా విద్యాలయం మైదానం లో తెలంగాణ రాష్ట్ర

మహిళల ఇంటర్ డిస్టిక్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ 2025-26 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. అంతకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా క్రీడాకారులతో కలసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి శోభన్ బాబు, జగిత్యాల సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సభ్యులు సుధాకర్ రవి బాబు రాజ్ కుమార్ పురుషోత్తం అశోక్ రావు శరత్ రావు వేణు గోపాల్ మోహన్ వెంకటేష్,యం ఏ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

మెట్ పల్లి, నవంబర్ 8, ప్రజా జ్యోతి:
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 56వ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టి పిసిసి నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కోసి

మిఠాయిల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా లింగ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలలో గత ప్రభుత్వం చేయని సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందే విధంగా చొరవ తీసుకొని అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రేషన్ కార్డుల సన్న బియ్యం, పంపిణీ రైతులకు రుణమాఫీ 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ రైతులకు సబ్సిడీ పరికరాలను పంటకు గిట్టుబాటు ధర బోనస్ ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి పాలనకు నిదర్శనం అని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు పేదలకు అందే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు కంబ నాగరాజు, పుప్పాల శంకర్, సంధిల మల్లేష్ అలియాస్ బన్నీ ,ఏషాల రాజశేఖర్ రెడ్డి, గౌడ సంఘం ప్రతినిధి పాకాల మహేష్ గౌడ్, మేడిపల్లి మాజీ సర్పంచ్ తనయుడు అవుట్ల రాహుల్, దొమ్మాటి అక్షయ్,యువ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆపద కార్యక్రమాలకు ముందుంటారు

సంస్కరణ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు

ముస్తాబాద్: నవంబర్ 8 ( ప్రజా జ్యోతి )
ముస్తాబాద్ గ్రామానికి చెందిన గడప మాధవి – బాలకిషన్ కుమారుడు విగ్నేష్, అరుదైన వ్యాధితో బాధపడుతున్న విషయం తెలిసిన సందర్భంగా "సంస్కరణ ఆర్గనైజేషన్" హైదరాబాద్ వారు స్పందించి, దాతలు

(బొండుగుల పద్మారెడ్డి) కొండాపూర్, ముస్తాబాద్ వారి సహకారంతో విగ్నేష్ తల్లితండ్రులకు 5000 నగదు అందించారు ఇలాంటివి మరికొన్ని సేవలు చేయడానికి "సంస్కరణ ఆర్గనైజేషన్" వ్యవస్థాపకురాలు వాణి ముందుంటామని తెలిపారు. కాగా సంస్థకొరకు సహకరించదలచిన వారు 9573671017 నంబర్‌కి సంప్రదించగలరని కోరారు.

## నారాయణపూర్ లో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్ నవంబర్ 8 (ప్రజా జ్యోతి)
పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జన్మదినం సందర్భంగా శనివారం సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ కాలనీ వాసులు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల రమేష్ కల్లేపల్లి

దేవేందర్ సింగిల్ విండో డైరెక్టర్ అన్నమనేని మాధవరావు వర్ధినేని సాగర్ రావు వేగోళం మల్లికార్జున్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎలిగేటి సదానందం కల్లేపల్లి శంకర్ మారెడుగుండ సదినంబయ్య కుమార్ , కొండ కుమార్ చంద్రయ్య రమేష్ రవి మహేష్ సాయి తారక్ స్వామి రాజయ్య తారమ్మ కౌసల్య తో పాటు కాలనీ ప్రజలు అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు

## గవర్నర్ పర్యటన బిసి నాయకుల ముందస్తు అరెస్టు

ఇల్లందకుంట,నవంబర్07 ( ప్రజాజ్యోతి ): కరీంనగర్ లో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన నేపథ్యంలో బీసీ సంఘాల

నాయకులను ఇల్లందకుంట పోలీస్ లు శుక్రవారం ముందస్తు అరెస్టు చేశారు. గవర్నర్ శాతవాహన యూనివర్సిటీకి సంబంధించిన 2 వ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వస్తున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వారిని అరెస్టు చేశారు.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన 42 శాతం బీసీ రిజర్వేషన్ యధావిధిగా కొనసాగించాలని బిసి సంఘాల నాయకులు గవర్నర్ ని అడ్డుకుంటారనే ముందస్తు సమాచారంతో tనేడు తాటిపెల్లి

## సురభి గోశాలలో గోపూజ మహోత్సవం

జగిత్యాల రూరల్, నవంబర్08,ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లా రూరల్ మండలం తాటిపెల్లి గ్రామంలోని సురభి గో శాలలో గోపూజ గోదాన మరియు వైతరిని నది దాటుట కార్తీక వన భోజన కార్యక్రమాలు నిర్వహించబడును అని ఒక ప్రకటనలో తెలిపారు
2025 నవంబర్ 09 ఆదివారం రోజున ఉదయం 8-45 ని.ల నుండి ప్రారంభం అవును అని సురభి గోశాల తాటిపల్లి నిర్వాకులు తెలిపారు ఈ కార్యాక్రమం గురించి వివరిస్తూ శివ కేశవులకు ప్రీతికరమైన పవిత్రమైన ఈ కార్తీకమాసములో ఆదివారం, ఆరుద్ర నక్షత్రం కలసిరావడమే కాకుండా నవంబర్ 9 సురభి గోశాల ఆవిర్భావ దినోత్సవం కూడా ఇట్టి పరమ పవిత్ర విశేష రోజును పురస్కరించుకొని సురభి గోశాల నందు సామూహిక గోపూజ-గోదానము, గోమాత ప్రదక్షణ మరియు సామూహిక కార్తీక వనభోజనాలు సురభి గోశాల వారిచే ఏర్పాటు చేయనైనది కార్తీక మాసంలో కార్తీక దామోదరుని ప్రీతికై చేసే ఈ గోపూజ,గోదానము,గోప్రదక్షణము, వైతరిని నది దాటడము,సాధారణ రోజులలో చేసినదానికంటే వేలరెట్ల ఫలితాన్ని ఇస్తుందని శాస్త్ర వచనం.కావున ఇట్టి కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని సకల శుభములు పొందగలరని కోరారుహక్కు అందరికీ ఉందని బీసీ సంఘం మండల అధ్యక్షుడు మోత్కూరు శ్రీనివాస్ అన్నారు. ముందస్తుగా అరెస్టు అయిన వారిలో మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోత్కూరు శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి జంపాల రితీష్, ఉపాధ్యక్షులు తోడేటి మధుకర్ గౌడ్, కారింగుల రాజేందర్, కోశాధికారి చింతల కౌశిక్ , మురహరి రాజు, మేకల తిరుపతి, నల్లగొండ రాజు, గుండారపు సాయి, తోట రాజు, గడ్డి గోవర్ధన్, గైకోడి రాజు, గంధం రవీందర్, శ్రావణ్, హరికృష్ణ, రమేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

ముస్తాబాద్: నవంబర్ 8 ( ప్రజా జ్యోతి )
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మ దిన వేడుకలు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు మరియు యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల విజయ్ రెడ్డి మాట్లాడుతూ జడ్పిటిసి స్థాయి నుండి 17 సంవత్సరాల

కాలంలో ప్రతిపక్షాల నుండి ఎదురైన ఎన్నో అనుభవాలను ఎన్నో దిక్కారాలను ఎదిరించి ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగిన జననేత రేవంత్ రెడ్డి గారు అన్నారు
పేద బడుగు బలహీన వర్గాల యొక్క జీవితాలు చదువు ద్వారా మాత్రమే మారుతాయి అని నమ్మి పేదవారికి కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలి అని యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ మరియు ప్రభుత్వ బడుల దశ దిశను మార్చే విధంగా చర్యలు తీసుకోవడం వారి విజన్ ఏంటో స్పష్టంగా కనిపిస్తుంది హైడ్రాతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాడు కబ్జా అంటేనే భయపడేలా చేశాడు అన్నారు పేదల కోసం ఆరోగ్యశ్రీ సేవలను 5లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడం గర్వకారణం అన్నారు
మహిళా మణులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసిన ప్రజల అండతో మరో 10 ఏళ్లు మీరే ముఖ్యమంత్రిగా ఉంటారు అన్నారు
కేక్ కటింగ్ అనంతరం స్థానికంగా ఉన్న పీపుల్స్ హాస్పిటల్ లో డాక్టర్ శంకర్ సార్ మరియు రాజారాం సార్ ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ మరియు మహిళలకు అందిస్తున్న పథకాలు బీసీలకు న్యాయం జరగాలని ఉద్దేశంతో వారు పడుతున్న తపన అభినందనీయం అన్నారు వారు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు
ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే దిక్సూచి

-ఘనంగా సీఏం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.
-రేవంత్ రెడ్డి పాలన లో రాష్ట్రం అభివృద్ధి.
-రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేయడమే లక్ష్యంగా అందరూ కృషి చేయాలి.
-మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్, నవంబర్ 08,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారు అని కొనియాడారు ఎన్నికల హామీలు అమలు చేస్తూ,అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు. జీవన్ రెడ్డి నిబద్ధత, నిజాయితీ అందరికీ ఆదర్శప్రాయం జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గౌరవం కల్పించారు ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు.ప్రజల పక్షం ఉండాలని సూచిస్తూ అందరిని ముందుకు నడుపుతున్నారు.

అనంతరం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాక్షించారు.తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష నెరవేర్చాలని యూపీఏ చైర్పర్సన్ సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు పని చేసినా, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చలేదు. రేవంత్ రెడ్డి పీ సి సీ అధ్యక్షుడుగా ప్రజల్లో విశ్వాసం నింపి ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు అతి చిన్న వయసులో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ లు అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.మహిళలకు ఏవిధమైన ఆంక్షలు లేకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారు.నిరుపేద కుటుంబానికి అండగా నిలిచేందుకు సిలిండర్ 500 లకే అందిస్తున్నారు. దివంగత ముఖ్యంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తే, రేవంత్ రెడ్డి గృహ అవసరాలకు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో 75 శాతం ప్రజలు గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ను సద్వినియోగం చేసుకుంటున్నారు.దశాబ్ద కాలంగా కనుమరుగైన గృహ నిర్మాణ సంస్థకు జీవం పోశారు.సీఏం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తున్నారు. దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచేలా సామాజిక వెనకబాటుతనానికి గురి అవుతున్న రిజర్వేషన్ కల్పించడమే లక్ష్యంగా బీసీలకు రిజర్వేషన్ల కోసం అసెంబ్లీ లో తీర్మానం చేసి, రిజర్వేషన్ అమలు కోసం కృషి చేశారు.రైతులకు రైతు భరోసా అందిస్తూ, పంటలకు మద్దతు ధర, బోనస్ కల్పిస్తూ అండగా నిలుస్తున్నారు. మొక్కజొన్న క్వింటాల్ కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయకపోయినా,రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.అర్హులకు రేషన్ కార్డులు అందిస్తూ,సంక్షేమ పథకాలు అందిస్తున్నారు.రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేయడమే లక్ష్యంగా అందరూ ముందుకు సాగాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండ శంకర్, కల్లేపల్లి దుర్గయ్య గాజుల రాజేందర్,గాజంగి నందయ్య, కొంద్ర జగన్, రమేష్ రావు, తాటిపర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి, అనుమల్ల జయశ్రీ, పుప్పాల అశోక్, చందా రాధాకృష్ణ, పిప్పరి అనిత, బీరం రాజేష్, నేహాల్, మున్నా, మొగిలి, గంగాధర్, ఎలిగేటి నర్సయ్య, గుండా మధు, నక్క జీవన్, బొల్లి శేఖర్, శీలం సురేందర్ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నగునూర్ లో ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కరీంనగర్ రూరల్, నవంబర్ 08,ప్రజాజ్యోతి:
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం నగునూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు,కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి కస్తూరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి పుట్టినరోజు

వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు,పంపిణీ చేశారు.అనంతరం కస్తూరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆయన నాయకత్వం యువతకు ప్రేరణగా నిలుస్తోంది అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కార్యకర్తలు ఇట్టిరెడ్డి సుధాకర్ రెడ్డి,కోట కరుణాకర్,శ్రీనివాస్ గౌడ్, సురేందర్,రాజేష్,కన్నా,మాజీ యూత్ ప్రెసిడెంట్ గడ్డల అజయ్,గ్రామ ప్రెసిడెంట్ శేఖర్,మండల ప్రెసిడెంట్ కామ్ రెడ్డి రాంరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

చొప్పదండి, నవంబర్ 8 (ప్రజాజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 57వ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజనపురం చందు ఆద్వర్యం లో శనివారం చొప్పదండి ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్ ,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమాండ్ల గంగయ్య గౌడ్,మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగల రాజేందర్,నాయకులు వొళ్లల కృష్ణాహరి,మునీగాల చందు,గుర్రం రమేష్ గౌడ్,ముద్దం తిరుపతి గౌడ్, ముద్దసని రంగన్న, మవూరపు రాములు,నెరుమాట్ల మల్లేశం,కళ్లెం రవీందర్, బీర్ల ఐలయ్య,చిల్ల ఐలయ్య,మారు తిరుపతి రెడ్డి, దూస కైలాషాపతి,నూనె చందు,యువజన కాంగ్రెస్ నల్లాల అఖిల్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఇర్ల స్వామి,పెరుమండ్ల రవీందర్,గ్రామ శాఖ అధ్యక్షులు సత్తు శ్రీనివాస్,గడమల్ల గంగారం, జడి రాజు,మారం శ్రీనివాస్,ఓరుగుల శేఖర్, కనుమల్ల రాజశేఖర్,ఆకుల సురేష్,కొట్టే చంద్రయ్య,బొడిగే తిరుపతి,పాలూరి ప్రసాద్, పల్లపు కుమార్,శేఖర్, నెల్లి సంతోష్,సంబోజీ సునీల్, చంద్ పాషా,పెద్ది శ్రీనివాస్, ఎండి. రజాక్,జహంగీర్,ఎలుగు రాజేందర్,విద్యాసాగర్,సోమిడి శ్రీనివాస్,బండారి రాజేష్,గుర్రం రాజేందర్,బండారి అఖిల్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న యువకులు.. దొరికిన పూస్తేలు పోలీస్ స్టేషన్ లో అందజేత

యువకులను అభినందించిన పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్

జమ్మికుంట, నవంబర్08( ప్రజాజ్యోతి):
రోడ్డుపై దొరికిన బంగారు పుస్తెలతాడు ని ఇద్దరు యువకులు నిజాయితీగా పోలీసులకు అందజేసిన ఘటన జమ్మికుంట పట్టణంలో చోటు చేసుకుంది. జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మాచనపల్లి కి చెందిన కనవేనా తిరుపతి, కనవేనా ప్రశాంత్ ఇద్దరు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డుపై పుస్తెలతాడు కనపడడంతో పోలీసులకు అందజేశారు.

అనంతరం వాట్సప్ ద్వారా వివిధ గ్రూప్స్ లో షేర్ చేశారు. దింతో ఇల్లందకుంట మండలం మల్యాలకి చెందిన నేరెళ్ల స్రవంతి తన పుస్తెలతాడు పోయిందని దొరికిన పూస్తేలు తనదేనని తెలుపగా వివరాలు కనుకొని ఆమెకు సీఐ రామకృష్ణ గౌడ్ అందజేశారు. నిజాయితీని చాటుకున్న ఇద్దరు యువకులని పోలీసుల తో పాటు, పట్టణ ప్రజలు అభినందించారు.

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...

### హాజరైన కాంగ్రెస్ నాయకులు...

ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :
తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు

దయాకర్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ..... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన వేగం పెరిగిందన్నారు. ప్రజల అవసరాలకే ప్రాధాన్యత ఇచ్చే విధానంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు, ఖమ్మంతో పాటు జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లారీ -బస్సు డీ తృటిలో తప్పిన ప్రమాదం

### బస్సు డ్రైవర్ కు స్వల్ప గాయాలు

వేంసూరు:నవంబర్ 8(ప్రజాజ్యోతి)
మర్లపాడు రింగ్ సెంటర్ నందు తృటిలో ప్రమాదం తప్పింది ఉదయం ఆరు గంటల సమయం లో భీమవరం నుండి తిరువూరు వెళుతున్న ఆర్ టీ సి బస్సు ను సత్తుపల్లి నుండి విజయవాడ వెళుతున్న లారీ డీకోట్టింది ప్రయాణికులు తక్కువ ఉండటం వలన ఎవరికి ఎటువంటి ప్రమాదం

జరగలేదు బస్సు డ్రైవర్ కు మాత్రం స్వల్ప గాయాలు అయ్యాయి రెండు వాహహనాలుకు చిన్న చిన్న డామేజ్ జరిగింది
ప్రయాణికులు మాత్రం భయంతో పరుగులు తీసారు రెండు వాహనాలు చాలా తక్కువ వేగంతో రావటం వలన పెద్ద ప్రమాదం తప్పింది అని స్థానికులు చెప్పారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

సత్తుపల్లి నవంబర్08(ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు, స్థానిక క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకు కట్ చేసి,మిఠాయిలు పంపిణీ చేసి,బాణసంచా కాల్చి, ఒకరికొకరు మిఠాయిలు పంచుకుంటూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో ముందుగా నడుపుతున్న

ముఖ్యమంత్రి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని,ఆ భగవంతుడు ఆయనకు అష్టైశ్వర్యాలు, ఆరోగ్యాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివవేణు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, మానుకోట ప్రసాద్,ఆంగోతు రామారావు, షరీఫ్,పింగళి సామేలు,దూది పాల రాంబాబు,ఒంటెద్దు సాయిలు,ఏలూరు రవి, బత్తుల భరత్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఉన్నారు.

## జి.వి మాల్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు బిక్ష

సత్తుపల్లి నవంబర్08(ప్రజా జ్యోతి)
పట్టణ శివారులో గల శ్రీ హరి హరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం నందు శనివారం 320 మంది దీక్షాదారులకు జీవి మాల్ అధినేత గుర్రం ఉమామహేశ్వరరావు, రాధికా దంపతులు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు దోసపాటి అమరలింగేశ్వర రావు మాట్లాడుతూ గత 25 రోజులుగా భక్తుల ఆర్థిక సహకారంతో దీక్షాదారులకు ప్రతిరోజు 300 నుండి 400 మందికి అన్న ప్రసాద వితరణ చేస్తున్నట్టు తెలిపారు.

ఆర్థికంగా వెనుక బడిన దీక్షాదారుల సౌకర్యార్థం మినీ పడిపూజ ప్రతిరోజు ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు కమిటీ కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు భక్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నప్రసాద కమిటీ ఇంచార్జ్ భీమిశెట్టి శ్రీనివాసరావు,ప్రచార కార్యదర్శి పోలిశెట్టి శివకుమార్, గోదా సురేష్, జివి మాల్ మేనేజర్ విజయ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

## జోరుగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం

### నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా తుమ్మల,మట్టా ప్రచారం

సత్తుపల్లి నవంబర్08(ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలకు అందించే అభివృద్ధి,సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ లో జరిగే ఉప ఎన్నికలలో బరిలో ఉన్న అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గడపగడపకు తిరుగుతూ,వాకర్స్ ను కలుస్తూ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగించారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ, హస్తం గుర్తుపై ఓటు వేస్తేనే అభివృద్ధికి ఇబ్బంది ఉండదని, కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తర్వాతే ప్రతి నిరుపేద అభివృద్ధి చెందుతున్నారని,ప్రజలకు తెలియజేశారు.
ఇంటింటికి వెళుతూ కాంగ్రెస్ అందించే సంక్షేమ పథకాలను అందరికీ వివరిస్తూ,ఓటు

పై అవగాహన కల్పించారు. కాంగ్రెస్తోనే అభివృద్ధి సంక్షేమం,సులువు అవుతాయని తెలియజేశారు. ఈనెల 11 జరిగే ఉప ఎన్నికలకు హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీ ఓట్లు నవీన్ యాదవ్ కు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని,గెలిపించాలని కోరారు. ఆయన వెంట సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, దీపక్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## పాండురంగపురం 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణంపై రైతుల ఆవేదన.

పాల్వంచ(రూరల్),నవంబర్ 8 (ప్రజా జ్యోతి): పాల్వంచ మండల పరిధిలోని పాండురంగపురంలో నిర్మాణంలో ఉన్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ పై స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పీనపాకపట్టి నగర్,పాండురంగపురం మరియు ప్రభాత్‌నగర్ గ్రామపంచాయతీలకు విద్యుత్ సరఫరా మెరుగుపర్చడమే లక్ష్యంగా ట్రాన్స్కో అధికారులు ఈ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు చేపట్టారు.
అయితే ఈ నిర్మాణ పనులలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆరోపిస్తున్నారు.
పాండురంగపురానికి చెందిన గిరిజన మహిళా రైతు గుగులోత్ బంతమ్మ తన సాగు చేనులో ఎటువంటి సమాచారం ఇవ్వకుండా స్థంబాలు నిర్మాణం చేపట్టారని,నిర్మాణం మూలంగా పంట నష్టం వాటిలింది, తన భూములో నిర్మాణం చేశారు అన్ని ఆవేదన వ్యక్తం చేశారు. "మా చేను పక్కన సబ్‌స్టేషన్

నిర్మాణం చేస్తున్నారు.అదే విధంగా ఎవరూ ముందస్తుగా చెప్పలేదు.అధికారులు గానీ,కాంట్రాక్టర్ గానీ మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు," అని ఆమె తెలిపింది.ఈ నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని,నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేసింది.
అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇతర రైతులు కూడా తమ పంటలు ధ్వంసం అవుతున్నాయని, ఎటువంటి నోటీసు లేకుండా సమాచారం వివకుండా స్థంబాలు నిర్మాణం చేపట్టడం దారుణమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
స్థానిక ప్రజలు సబ్‌స్టేషన్ అవసరాన్ని అంగీకరిస్తూనే,నిర్మాణం పారదర్శకంగా,రైతుల హక్కులను కాపాడే విధంగా జరగాలని కోరుతున్నారు.

## భద్రాచలం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరణ

### జిల్లాలో మీడియా పాత్ర అపారమైంది కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాచలం ,నవంబర్ 8,ప్రజాజ్యోతి : భద్రాచలం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా ముద్రించిన బ్రోచర్‌ను శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..
జిల్లా అభివృద్ధి, ప్రజలకు ప్రభుత్వ పథకాల సమాచారాన్ని అందించడంలో,సామాజిక సమస్యలను వెలుగులోకి తేవడంలో ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఖచ్చితత్వంతో వార్తలను అందించి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని సభ్యులను ఆయన సూచించారు.ఇటీవల శాటిలైట్ ఛానళ్ల ప్రతినిధులను కలుపుకుని నమోదు పూర్తి చేసుకున్న భద్రాచలం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ పత్రికా రంగంలో ప్రజా సేవకు కట్టుబడి ఉందని క్లబ్ ప్రతినిధులు తెలిపారు.కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా గౌరవాధ్యక్షులు కుప్పాల నాగరాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పోకల శ్రీనివాస్, కార్యదర్శి బాలకిరణ్, ఉపాధ్యక్షుడు జస్వంత్, సహాయ కార్యదర్శి తమ్మల రాజేష్, ప్రచార కార్యదర్శి ప్రేమ్

కుమార్, కోశాధికారి లంకా రాజేష్ పాల్గొన్నారు. అలాగే క్లబ్ సభ్యులు రాజు, సురేష్, రవి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.
జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యలు, ప్రజల ఆకాంక్షలను సమయానుకూలంగా ప్రజా దృష్టికి తీసుకెళ్లేందుకు భవిష్యత్తులో మరింత చురుకుగా పనిచేయాలని సభ్యులు సంకల్పించారు

## కాంట్రాక్టు కార్మికులకు రూ.50 లక్షల ప్రమాద బీమా...

### - ఉద్యోగుల సహజ మరణానికి కనీసం 20 లక్షల బీమా అమలు చేయండి

### - ఏడు ప్రధాన బ్యాంకులకు సింగరేణి సీఎండీ విజ్ఞప్తి

కొత్తగూడెం సింగరేణి , నవంబరు 8 – ప్రజాజ్యోతి:
రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణిలో ఉద్యోగులు, ఒప్పంద కార్మికుల కోసం ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల సహకారంతో దేశంలోనే తొలిసారిగా ప్రారంభించిన ఉచిత ప్రమాద బీమా పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు ఈ పథకాన్ని తమ సంస్థల్లో అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు. ఈ పథకాన్ని మొట్టమొదటగా సింగరేణిలో ప్రారంభించడంలో సహకారం అందించిన బ్యాంకుల యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సింగరేణి భవన్లో ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ఉచిత ప్రమాద బీమా పథకం ద్వారా సింగరేణి ఉద్యోగులకు గరిష్టంగా రూ.1.25 కోట్ల వరకు, పొరుగు సేవల సిబ్బందికి రూ.40 లక్షల వరకు బీమా అందించడం సంతోషకరం. ఇప్పటి వరకు వివిధ ప్రమాదాల్లో మరణించిన 34 మందికి దాదాపు రూ.30 కోట్ల బీమా సొమ్మును బ్యాంకుల ద్వారా అందించాం. ఇది వారి కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పించింది" అని అన్నారు. అయితే ఒప్పంద కార్మికులకు కనీసం రూ.50 లక్షల ప్రమాద బీమా అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సింగరేణి ఉద్యోగులు ఒక వేళ సహజ మరణంతో చనిపోతే కనీసం 20 లక్షల టర్మ్ ఇన్సురెన్స్ ఇచ్చే విషయంలోనూ సానుకూల నిర్ణయం తీసుకోవాలన్నారు. సింగరేణిలో అమలు చేస్తున్న ఈ బీమా పథకాన్ని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుం

టున్నాయని, ఇప్పటికే కోలిండియాలోనూ అమలైందని గుర్తుచేశారు. సింగరేణి సంస్థ ఒక మంచి సంక్షేమ కార్యక్రమాన్ని అమలు జరపటంలో సహకారం అందిస్తున్న బ్యాంకర్లకు తన ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్ పవర్ ప్లాంట్లను, సోలార్ ప్లాంట్లను, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ తదితర ప్రాజెక్టులను చేపడుతున్న నేపథ్యంలో రుణ సదుపాయం కోరనున్నట్లు, దీనివల్ల ఇరు సంస్థలకు వాణిజ్య పరమైన లబ్ధి చేకూరుతున్నందున, ఉద్యోగుల కోసం అందించిన ప్రమాద బీమా సదుపాయాన్ని మరింత పెంచే ప్రతిపాదనలపై సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. దీనిపై బ్యాంకర్లు సానుకూలంగా స్పందించారు. సింగరేణితో దీర్ఘకాల వాణిజ్య బంధాన్ని కొనసాగించేందుకు మెరుగైన ప్యాకేజీని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, ఏజీఎం(ఫైనాన్స్) చక్రవర్తి, పీఎన్బీ, ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్, ఇండియన్ ఓవర్ సీస్ బ్యాంక్, హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంకులకు చెందిన ఉన్నతాధికారులు సురేశ్ కుమార్, సుమంత్ రెడ్డి, సుజీత్ ఝా, రేఖారావు,రమేశ్, విక్రమ్ సింగ్, రాజేశ్ సిన్హా, ఎడ్రిక్ అజయ్డిసౌజా, శంకర్ కుమార్, రాజీవ్ కుమార్, వాణి, మాధురి, సైదులు, మణికందన్, మల్లి కార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు వేసిన తుమ్మల యుగంధర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం ఖమ్మం లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ

కార్యక్రమంలో చెక్కులను డాక్టర్ తుమ్మల యుగంధర్ తన చేతుల మీదుగా ఖమ్మం నియోజకవర్గంలోని డివిజన్ కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షులు,మండల నాయకులకు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ
సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి చెక్కులను స్వయంగా అందజేయమని కార్పొరేటర్లు,నాయకులను కోరారు.ఈ కార్యక్రమం ద్వారా పార్టీ ప్రజలకు మరింత చేరువ అవుతుందని అన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు రాపర్తి శరత్ పల్లెబోయిన చంద్రం ఖమ్మం మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు,నాగండ్ల దీపక్ చౌదరి,మండల ఇంచార్జి వాంకుడోత్ దీప్ల నాయక్ , నగర నాయకులు మహమ్మద్ ఆశ్రిఫ్ ఖాదర్ బాబా, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు వారాలుగా నిరంతర శ్రమదానం

### జోరుగా పారిశుద్ధ్య కార్యక్రమాలు

### 42వ డివిజన్లో పాకాలపాటి పర్యవేక్షణలో

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఖమ్మం ఖిల్లా ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, రాష్ట్ర యువజన నాయకుడు తుమ్మల యుగంధర్ పర్యవేక్షణలో ఖమ్మం ఖిల్లా పై పారిశుద్ధ్య కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. క్లీన్ ఖమ్మం– క్లీన్ ఖిల్లా నినాదాన్ని నిజం చేస్తూ, తుమ్మల యుగంధర్ పిలుపుమేరకు 42వ డివిజన్ కార్పొరేటర్ పాకాలపాటి

విజయనిర్మల శేషగిరి పర్యవేక్షణలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఖమ్మం మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది,డిఆర్ఎఫ్ సిబ్బంది వీటిలో చురుకుగా పాల్గొంటున్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకుడు పాకాలపాటి శేషగిరి తనతోపాటు కాంగ్రెస్ జిల్లా నాయకులు, షాదిఖానా చైర్మన్ ఖదీర్, డైరెక్టర్ సమద్, కాంగ్రెస్ పార్టీ వన్ టౌన్ ఇన్చార్జి ఖాదర్ బాబా,అప్పర్, సలీం తదితరులు స్వయంగా పాల్గొని శ్రమదానం చేస్తున్నారు. ఖిల్లా పై ఉన్న చెత్తాచెదారం, ముళ్ళపొదలు,పిచ్చి మొక్కలు, ప్రహరీ చుట్టూ ఉన్న జనావాసాలపై వేలాడుతున్న చెట్లు,వాటి కొమ్మలను తొలగిస్తున్నారు. మరో వారం రోజుల్లో పారిశుద్ధ్య డ్రైవ్ పూర్తయ్యే అవకాశం ఉంది.

## ఆడ కూతురు వివాహానికి ఆర్థిక సహాయం చేసిన షేక్ గౌసుద్దీన్.

కారేపల్లి, నవంబర్ 8, ప్రజా జ్యోతి:
సింగరేణి గ్రామానికి చెందన జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ సింగరేణి గ్రామం పంచాయతీలో మజీద్ బజార్ లోని పేద కుటుంబానికి చెందిన షేక్ జమీల్ , షేక్ పర్వీన్ కూతురుకి శనివారం వివాహం జరిగింది. పేద కుటుంబానికి చెందిన ఆడకూతురుకి వివాహం జరుగుతున్న విషయం తెలుసుకున్న జిల్లా మైనార్టీ నాయకుడుషేక్ గౌస్ ద్దీన్ సాంప్రదాయ ప్రకారం పెళ్లి కూతురికి పెళ్లిలో ఇవ్వవలసిన వస్తువులు,ఆర్థిక సాయం చేశారు. డబల్ కాట్ మంచం, డ్రెస్సింగ్ టేబుల్ దివాన్ కాట్, కుర్చీలు, సీలింగ్ ఫ్యాన్, కుకర్, సుమారు 23000 రూపాయల సామానులను అందజేశారు. ఈ సందర్భంగా జమిలే కుటుంబీకులు గౌసుద్దీన్ లాంటి వ్యక్తి ఊరికి ఒక్కడుంటే చాలు అని ఆనందం వ్యక్తం చేస్తూ వారికి దేవుడు ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో డొంకిన రవీందర్ గౌడ్, ఎండి కలియుల్లా ఖాన్, తెలగల్ల రామారావు, జడల కళ్యాణ్, షేక్ యాసిన్, షేక్ మోసిన్, షేక్ అబ్దుల్ వాహె, సోమందల నాగరాజు, షేక్ హత్, షేక్ జైన్ బి, షేక్ సోను తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయ యంత్రాల ఉచితపంపిణీ

### వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో

### 30 మంది గ్రూపుగా రైతులకు అవగాహన.

జూలూరుపాడు సెప్టెంబర్ 8 ప్రజాజ్యోతి.
వ్యవసాయ యాంత్రీకరణ పై అవగాహన కల్పించి యంత్రాల ఉపయోగంపై రైతులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ యాంత్రికరణ ద్వారా అమలు చేస్తున్నారు. అందులో భాగంగానే. జూలూరుపాడు క్లస్టర్ లోని రామచంద్రపురం కు చెందిన సుమారు 30 మంది రైతులను ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి గ్రూప్ సభ్యులకు కృషి విజ్ఞాన్ కొత్తగూడెం కేంద్రంలో యంత్రాలపై అవగాహన కలిగించి యంత్రాలను ఎలా ఉపయోగించాలో శాస్త్రవేత్తలు వివరించారు. గ్రూప్లో ఉన్న రైతులు యంత్రాల ను ఉచితంగా అందించారు ఉచితంగా అందించిన యంత్రాలు పవర్ టిల్లర్ ,తైవాన్ స్ప్రేయర్ ,బ్యాటరీ స్ప్రేయర్లు అందించారు రైతులు వారి అవసరాలను త్వరగా తీర్చేందుకు యంత్రాలు ఉపయోగపడతాయని రైతులను ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కెవికె వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రోగ్రాం కోఆర్డినేటర్ భరత్. హార్టికల్చర్ శాస్త్రవేత్త శివతోపాటు జూలూరుపాడు క్లస్టర్ ఏఈఓ ఎంఏ గౌస్ తో పాటు రామచంద్రాపురం కు చెందిన గిరిజన రైతులు మందెరకల జోగారావు ,మల్కం రాములు, పద్దం బాలకృష్ణ, కోడెం సాయి ఈసం రాములు తదిత రైతులు ఉన్నారు.

## మత్తు పదార్థాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దు: డిఎస్పీ

కొత్తగూడెం నవంబర్ 8 (ప్రజాజ్యోతి):
ఎస్పీ రోహిత్ రాజుఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు చేపడుతున్న చైతన్యం– డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా శనివారం కొత్తగూడెం 3టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ కళాజాత వారిచే రైల్వే స్టేషన్ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలలో ద్వారా అవగాహనా కార్యక్రమని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ పాల్గొని మాట్లాడారు. గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడి యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు.తల్లీదండ్రులు తమ పిల్లల కదలికలపై

నిత్యం ఒక కంట కనిపెడుతూ వారు చెడు మార్గంలో నడుచుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జిల్లా ప్రజలకు డ్రగ్స్ వినియోగం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకే జిల్లా ఎస్పీ ఆదేశాలతో నెల రోజుల పాటు చైతన్యం పేరుతో అవగాహనా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.డ్రగ్స్ రవాణా,వినయోగంపై ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు.అనంతరం జిల్లా పోలీస్ కళాజాత వారి చేత హాస్యాస్పదమైన స్కిట్లతో ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులను అలరించారు.ఈ కార్యక్రమంలో 3టౌన్ సీఐ శివప్రసాద్, 1టౌన్ సీఐ కరుణాకర్, 2టౌన్ సీఐ ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

పరకాల, నవంబర్ 08, (ప్రజాజ్యోతి):
పరకాల పట్టణ కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద పరకాల నియోజవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా

నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న ప్రజానాయకుడిగా నిలిచారు. ఆయన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా,వైద్య,వ్యవసాయ రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోంది. ముఖ్యంగా "ప్రజల పాలన %-% ప్రజా సంక్షేమం కోసం మహిళలకు ఉచిత బస్సు,పది లక్షల ఆరోగ్యశ్రీ పథకం"కళ్యాణ లక్ష్మి","రైతు రుణ మాఫీ",రైతు భరోసా,"తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 6కిలోలు ప్రతి ఒక్కరికి కుటుంబాలకు "సన్న బియ్యం, అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి,"200 యూనిట్ ఉచిత విద్యుత్,60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు"ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డులు, కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్థాపన వంటి వివిధ అనేక సంక్షేమపథకాల ద్వారా ప్రజల సంక్షేమానికి పాటుపడుతూ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని, ఆయనకు దీర్ఘాయుష్మత్వం కలగాలని కోరుకుంటున్నాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు చిన్నాల గోనాథ్, దుబాసి వెంకటస్వామి, పసుల రమేష్, పర్నెం మల్లారెడ్డి, అల్లం రఘు నారాయణ, పాడి ప్రతాప్ రెడ్డి, నిట్టే బాలరాజు, చందుపట్ల రాఘవరెడ్డి, మడికొండ సంపత్, మడికొండ శ్రీను, మంద నాగరాజు, మార్క రఘుపతి, ఉడుత సంపత్, నల్లెల్ల అనిల్, లక్కం వసంత, పసుల విజయ, దాట్ల కోమల, బొచ్చు జెమిని, గోవింద సురేష్, బొచ్చు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రహదారులకు మహర్దశ

మొదటిపేజీ తరువాయి..

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.తెలంగాణ చరిత్రలో ఎన్నడూ లేని రికార్డుగా అభివర్ణించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధితో తెలంగాణ బహుళజాతి సంస్థల కేంద్రంగా మారబోతోందని తెలిపారు. హైదరాబాద్ ? విజయవాడ హైవే విస్తరణకు రూ.10,400 కోట్లు కేటాయించడం జరిగిందని... దీనిని ఎనిమిది లైన్లుగా మార్పు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి రూ.36,000 కోట్లు మంజూరు అయ్యిందని.. ఇది రాష్ట్రానికి గేమ్‌చేంజర్ ప్రాజెక్ట్ అని వెల్లడించారు. రహదారులు లేని గ్రామాల్లో కొత్త రోడ్లు, సింగిల్ రోడ్ల స్థానంలో డబుల్ రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. హెచ్ఏఎమ్ ప్రాజెక్ట్ కోసం రూ. 11,399 కోట్లు కేటాయించడం జరిగిందని.. ఇందు కోసం త్వరలోనే టెండర్లను పిలువనున్నట్లు చెప్పారు. మన్ననూరు ? శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ 52 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి రూ. 8,000 కోట్లు కేటాయించడం జరిగిందని... అలాగే ఫ్యూచర్ సిటీ? అమరావతి-బందరు పోర్ట్ గ్రీన్ ఫీల్డ్ హైవేకు రూ.20,000 కోట్లు కేటాయించినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు.

## వేడెక్కుతున్న బీహార్ ఎన్నికల ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

మునిగిపోయేందుకు ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నారంటూ ఎద్దేవా చేశారు.బిహార్‌లో చేపలు పట్టడానికి ఇప్పుడు పెద్దపెద్ద వాళ్లు వస్తున్నారని, కొందరు ఎన్నికల్లో మునిగిపోయేందుకు ప్రాక్టీస్ చేస్తున్నారని ప్రధాని మోడీ ఛలోక్తులు విసిరారు.కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఇటీవల బిహార్ ఎన్నికల ప్రచారానికి వెళ్లినప్పుడు బెగుసరాయి జిల్లాలో మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగడం, చేపలు పట్టడంపై ప్రధాని నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లోని సీతామర్హిలో శనివారం నాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, ఒకానొక సమయంలో బిహార్ ఇతర రాష్ట్రాల నుంచి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి చేపలను సేకరించేదని, కానీ మత్స్యశాఖకు సంబంధించి తాము తీసుకున్న చర్యల కారణంగా బిహార్ ఇప్పుడు చేపల పెంపకంలో స్వయం సమృద్ధిని సాధించిందని చెప్పారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాలకూ ఎగుమతి చేస్తోందని అన్నారు. ఇక్కడి చేపలను చూసేందుకు పెద్దపెద్ద వాళ్లు కూడా వస్తున్నారని, కొందరు చెరువుల్లో డైవింగ్ చేస్తుంటే, మరికొందరు బిహార్ ఎన్నికల్లో మునిగిపోయేందుకు ప్రాక్టీస్ చేస్తున్నారంటూ పరోక్షంగా రాహుల్‌పై సెటైర్ వేశారు. కొన్నిరోజుల క్రితం బెగుసరాయ్ జిల్లాలో మత్స్యకారులతో కలిసి రాహుల్ చేపలు పట్టేందుకు వెళ్లారు. అప్పుడు ఆయన వెంట మాజీ మంత్రి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ వ్యవస్థాపకుడు, విపక్ష కూటమి డిప్యూటీ సీఎం అభ్యర్థి ముకేశ్ సాహ్నీ కూడా ఉన్నారు.

# రైతులకు తప్పని పరేషాను

**సొసైటీ తరుగు తరువాత రైస్ మిల్లర్ల తరుగు**

**పండించిన పంటకు వానదేవుడు నష్టం**

**గోదాములు సరిపోక రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యాలు**

**ఎండిన తడిచిన ధాన్యానికి తూకం తరుగులు**

**బిజెపి పార్టీ జిల్లా నాయకులు తమటం సాయి కృష్ణ గౌడ్**

కొల్లాపూర్ నవంబర్ 8 ప్రజా జ్యోతి: కొల్లాపూర్ మండలం వివిధ గ్రామాల రైతులు పండించిన మొక్కజొన్న ధాన్యాన్ని వ్యవసాయ మార్కెట్ యార్డ్ దగ్గర కు అమ్ముకోవడానికి రైతులు తెచ్చిన మొక్కజొన్నలను అధికారులు కమిషన్ ఇస్తే కొనుగోలు చేస్తారని కమిషన్ ఇవ్వని రైతుల మొక్కజొన్న ధాన్యం నెలలకు తరబడి కొనకుండా నిర్లక్ష్యం చేస్తు అధికారులు రైతుల నుండి అక్రమంగా కమిషన్లు వసూలు చేస్తున్నారని నాగర్ కర్నూల్ జిల్ల బిజెపి పార్టీ నాయకులు తమటం సాయి కృష్ణ గౌడ్ విమర్శించారు. కొల్లాపూర్ వ్యవసాయ కమిటీ ఆవరణలో శనివారం రోజు ఆయన రైతులతో కలిసి మాట్లాడుతూ.దేశానికి వెన్నెముకైనా అన్నదాతకు కష్టాలు మాత్రం తప్పడం లేదు పంట పండించినప్పటి ధాన్యం విక్రయించే అంతవరకు ఆయనకు పరేషాన్లు తప్పడం లేదు ఈ ఖరీఫ్ సీజన్లో వర్షం భారీగా పడటంతో పంటలు తీవ్రంగా నష్టపోయి దిగుబడి సగం కు పైగా తగ్గిపోవడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ముఖ్యంగా కవులు రైతుల పరిస్థితి ఆగమగోచరంగా మారింది పెట్టిన పెట్టుబడి డబ్బులు రాక అప్పులు పాలై వడ్డీ తీర్చలేక మనస్థాపానికి గురై

ఆత్మహత్యలు శరణుమంటున్నారు ఓవైపు రైతులు మరోవైపు కవులు రైతులు వర్షం భారీగా రావడంతో నీట మునిగిన పంటలకు ఇప్పటివరకు పాలకులు అధికారులు స్పందించిన దాఖలు లేవని నష్టపరారం ఇచ్చిన దాఖలు కనీసం పరిశీలించిన చేయలేదని రైతు కన్నీటి కష్టాలు

వినేవారు లేరని రైతులు లబోదిబోమంటున్నారు నూటికి వచ్చిన పంట హార్వెస్టింగ్ చేసినాక ధాన్యం ఆరబోయడానికి గోడౌన్లు లేక రైతులు చేసేది ఏమీ లేక ప్రధాన రహదారుల ఇరుపక్కల ధాన్యం ఆరబోసిన్రు, వర్షం భారీగా వస్తుంది ధాన్యం తడిసిపోయింది అనేకమార్లు ధాన్యం రైతులు ఎండబెట్టి వాటిని విక్రయించడానికి వ్యవసాయ మార్కెట్ కమిటీల దగ్గరికి రైతులు ధాన్యాన్ని తీసుకువస్తే ఇక్కడ అధికారులు కమిషన్లు ఇవ్వాలని రైతులనుభయభ్రాంతులకు గురవుతున్న రైతులు. వర్షం వచ్చినప్పుడు వాటి పైన కప్పుకోవడానికి పట్టాలు లేక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు పండించిన పంటను దళారులు తుకలా దగ్గర తరుగు.రైతులకు తరుగు వెంటాడుతుందని రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు మొరపెట్టుకుంటున్నారు. ఒక్కొక్క బస్తాకు కిలోన్నర చొప్పున తరువు ఒక్కొక్క బస్తా కు కిలో 500 గ్రాములు తరుగు తీయడం కొంతమంది దళారులు. 40 కిలోల బస్తా వెనుక కిలోన్నర తరువు రాష్ట్ర వ్యాప్తంగా ఉందని కొంతమంది చెప్పుకోవడం విశేషం రైతులు ధాన్యం విక్రయించేటప్పుడు సొసైటీ వారు కొనుగోలు చేసే సమయంలో నాణ్యత క్వాలిటీ లేదని ఏవోల సర్టిఫై ఇస్తేనే ధాన్యం కొనుగోలు చేయాల్సిన నిబంధనలు ఉన్నాయని ఇక్కడ రైతులు తెలిపారు అలా చేస్తే రైతులు తీవ్రంగా

నష్టపోతారని రాష్ట్ర ప్రభుత్వానికి రైతులతో కలసి బిజెపి పార్టీ నాయకులు తమటం సాయి కృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో రైతులు తరుగు పేరిట ఆందోళన చేసినప్పుడు దీనిపై ఎంక్వైరీ కి వచ్చిన అధికారులు కూడా దీనినే పరిగణనకు తీసుకొని ఎంక్వయిరీ రిపోర్టు జిల్లా స్థాయి అధికారులకు అందజేసినట్టు సమాచారం. దీనిని కొంతమంది రాజకీయం చేస్తున్నారని కొంతమంది విమర్శలు చేసుకోవడం సొసైటీ తరుగు తర్వాత రైస్ మిల్లర్లు కూడా భారీగా తరుగు తీస్తున్నారు. అసలే భారీగా వర్షం పడటం ధాన్యం తడిసి ముద్దవ్వడం దానిని అష్ట కష్టాలు పడి తేమశాతం వచ్చేంతవరకు రైతులు ఎండబెట్టడం తేమశాతం రావడం అనగా 17% మాయిశ్చరైజ్ రావడం కోసం రైతులు దినదినం కూలీలు పెట్టుకోవడం, పగలు రాత్రి అని తేడా లేకుండా రోడ్ల పక్కనే నిద్రించి అష్ట కష్టాలు పడుతుంటే రైతులకు తరుగు మరింత లాస్ చేసిందని రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. సొసైటీ వారు కిలోన్నర తరుగు తీయడంతో పాటు అనగా 40 కిలోల బస్తాకు ఇకనుంచి రైస్ మిల్లకు పోయిన తర్వాత రైస్ మిల్లర్లు తేమ శాతం లేదని ఏదో ఒక సాకు చెప్పి రెండు నుంచి మూడు ఆపై తరుగు తీస్తూ రైతులకు తీవ్రంగా మోసం చేస్తున్నారని హెచ్చరించారు.మండలంలోని రైతులకు అలాట్మెంట్ పూర్తిస్థాయిలో సొసైటీ ఇన్చార్జిలు కొంతమంది పైసలు లాలుచిలపడి నిరాశ నిష్పభాల మధ్య ఉన్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి.రైతులతో కమిట్మెంట్ అవుతూ వారి నుంచి పైసలు తీసుకొని మాయిశ్చరైజ్ వచ్చిన రాకుండా వారి ధాన్యం ముందుగా కాటా చేసి రైస్మిలకు పంపుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.అంతేకాకుండా చిన్న సన్న కారు రైతులకు తీవ్రంగా మోసం చేస్తూ వారి ధాన్యం కొనుగోలు చేయడంలో కాలయాపన నిర్లక్ష్యం

చేస్తున్నారని విమర్శలు ఇలాంటి విషయాలపై జిల్లాస్థాయి అధికారులు దృష్టి పెట్టి రైతులకు న్యాయం చేసే దిశగా చూడాలని రైతుల తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి పార్టీ జిల్లా నాయకులు తమటం సాయి కృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు వారితో పాటు చంద్రశేఖర రావు భాస్కర్ గౌడ్ పరమేష్ రమేష్ గౌడ్ రమేష్ యాదవ్ కురుమూర్తి బాలకృష్ణ ఆంజనేయులు ఉన్నారు.

# జోహ్రాన్ మమ్దానీ గెలుపు - నవచరిత్రకు మలుపు

కామారెడ్డి ప్రతినిది
నవంబర్ 8. (ప్రజాజ్యోతి)
అమెరికాలో ఇటీవల జరిగిన మేయర్ మరియు గవర్నర్ ఎన్నికల్లో డెమిక్రాట్స్ విజయ దుందుంభి మోగించారు. ఈ విజయాలను ట్రంప్ పాలనా విధానాలకు పెద్ద ఎదురుదెబ్బగా భావించవచ్చు. ముఖ్యంగా డోనాల్డ్ ట్రంప్ అమెరికాకు రెండవసారి అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత జరిగిన ఈ మొదటి ప్రధాన ఎన్నికల ప్రక్రియ ద్వారా ప్రజానీకం ఆయన విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని చాలా స్పష్టంగా విదితమవుతూనే ఉంది అని చెప్పవచ్చు.

అమెరికాలో అతిపెద్ద నగరం, ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ రాజధాని అయిన న్యూయార్క్ నగర మేయర్ ఎన్నికలలో డెమోక్రట్ పార్టీ తరపున డెమోక్రటిక్ సోషలిస్టుగా పరిగణించబడే మొదటి దక్షిణాసియా, మొదటి భారతీయ సంతతి, మొదటి ముస్లిం అభ్యర్థి మరియు క్వీన్స్ అసెంబ్లీ సభ్యుడు అయిన 34 ఏళ్ల జోహ్రాన్ మమ్దానీ తొలి సోషలిస్టు మేయర్‌గా విజయం సాధించి నవ చరిత్రకు మలుపుగా నిలిచారు. ఆయన అమెరికాలో సరికొత్త రాజకీయాలకు నాంది పలికాడు అని నిర్దిష్టంగా చెప్పవచ్చు.1892 తరువాత ఎన్నికైన ఒక యువ మేయర్‌గా కూడా జోహ్రాన్ మమ్దానీ సరికొత్త చరిత్ర సృష్టించి యువతకు ఆదర్శంగా నిలిచారు అని సగర్వంగా చెప్పవచ్చు. న్యూయార్క్ రాష్ట్ర మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమో మరియు రిపబ్లికన్ అభ్యర్థి కర్టిస్ స్లివాను ఓడించి జోహ్రాన్ మమ్దానీ విజయం సాధించడం యావత్ అమెరికా చరిత్రలోనే విశిష్ట ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.జోహ్రాన్ మమ్దానీ 1991 అక్టోబర్ 18 నాడు మహమూద్ మమ్దానీ, మీరా నాయర్ దంపతులకు ఉగాండాలోని కంపాలాలో జన్మించారు. ఆయన తల్లి మీరా నాయర్ ప్రముఖ భారతీయ అమెరికన్ దర్శకురాలుగా ప్రసిద్ధి పొందారు. జోహ్రాన్ మమ్దానీ ఏడేళ్ల వయసులో తల్లిదండ్రులతో కలిసి న్యూయార్క్‌కు వెళ్లి 2018 లో అమెరికా పౌరసత్వం పొందాడు. ఆయన బౌడోయిన్ కళాశాల నుండి ఆఫ్రికన్ స్టడీస్‌లో డిగ్రీతో పట్టభద్రులయ్యారు. 2020లో తొలిసారిగా న్యూయార్క్ రాష్ట్ర అసెంబ్లీ సభ్యుడిగా ఆయన ఎన్నికయ్యాడు.
జోహ్రాన్ మమ్దానీ సామ్రాజ్యవాద దేశంలో తనకు తాను 'డెమోక్రటిక్ సోషలిస్ట్' అని సగర్వంగా చెప్పుకున్నారు. అయితే డెమోక్రాటిక్ పార్టీ తరపున న్యూయార్క్ మేయర్ అభ్యర్థిత్వానికి పోటీపడిన పదకొండు మందిని వెనక్కునెట్టి జూన్ 24 నాడు మమ్దానీ ఎన్నిక కావడం నుండి మేయర్ ఎన్నికల చివరి నాటి వరకు అధ్యక్షుడు ట్రంప్ ఆయనను లక్ష్యంగా చేసుకుని 'జ్యూ హేటర్' గాను, 'కమ్యూనిస్ట్' గాను, రాడికల్ డెమోక్రటిక్ గాను, యూదు వ్యతిరేకుడు గాను రకరకాలుగా గాఢమైన విమర్శలతో అభివర్ణించాడు. 'జోహ్రాన్ మమ్దానీ గెలిస్తే అమెరికన్ సమాజంలో ఆర్థిక, సామాజిక విపత్తు సంభవిస్తుంది అని, భయోత్పాతాలు సృష్టించబడతాయి' అని అధ్యక్షుడు ట్రంప్ ప్రజలను ఆందోళనలకు గురి చేసిన తీరు అహేతుకతకు అద్దం పట్టింది అని సృష్టీకరించవచ్చు. అంతిమంగా న్యూయార్క్‌కు చట్టబద్ధంగా రావాల్సినవి తప్ప ఫెడరల్ ఫండింగ్ ఇవ్వకుండా ఆపివేస్తాను అని ట్రంప్ బెదిరించిననూ ఆ బెదిరింపులను ఖాతరు చేయని న్యూయార్క్ ప్రజలు జోహ్రాన్ మమ్దానీకే పట్టం కట్టడం పట్ల ప్రజలకు ఆయన పట్ల ఉన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తుంది అని ఘంటాపథంగా చెప్పవచ్చు.న్యూయార్క్ నగరంలో 'ప్రజా సంక్షేమమే ధ్యేయం' అని జోహ్రాన్ మమ్దానీ ప్రకటించారు. విద్య, వైద్యం, గృహ వసతి వంటి మౌలిక రంగాలు ప్రైవేటీకరించబడడం మూలంగా ముఖ్యంగా శ్రామిక ప్రజానీకం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై దృష్టి సారించి ఆరోగ్యం, పబ్లిక్ స్కూళ్ల బలోపేతం, ఇంటి అద్దెల నియంత్రణ, కనీసవేతన అమలు, ఉచిత ప్రజా రవాణా, కార్మిక హక్కుల అమలు మరియు వలస కుటుంబాల వారికి రక్షణ కల్పించడం మొదలైన హామీలు ఆయన ప్రకటించారు. ధనికులపై పన్నులు పెంచి, ఆ నిధులతో ప్రభుత్వ కార్యక్రమాలకు నిధులు సమకూరుస్తానని ఆయన వాగ్దానం చేయడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఆ రకంగా ఆయన ప్రకటించిన ప్రజా సంక్షేమ హామీలు ప్రజలను విశేషంగా ఆకట్టుకోవడం మూలంగా ఆయనను విజయం సులువుగానే వరించింది అని చెప్పవచ్చు. ఉదారవాద పురోగామి ఎజెండాతో ప్రచారం నిర్వహించిన జోహ్రాన్ మమ్దానీకి ప్రజలు పట్టం కట్టడం 'డెమాక్రటిక్ పార్టీకి నూతన ఉత్సాహాన్ని ఇచ్చింది' అని నిస్సందేహంగా చెప్పవచ్చు.జోహ్రాన్ మమ్దానీ మేయర్ గాను ఎన్నిక కాగానే భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ మాటలను గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా 'ఎన్నికల్లో విజయం ఓ చారిత్రాత్మక క్షణం. అణచివేతకు గురైన దేశ ఆత్మ జాగృతమై తన గొంతుక వినిపించిన అద్భుత క్షణం ఇది. ఈ కొత్త శకంలో న్యూయార్క్ ప్రజలు స్పష్టత, దార్శనికత, ధీరత్వంతో కూడిన నాయకత్వాన్ని చూస్తారు. పాత శకాన్ని వదిలి కొత్త శకాన్ని అనుసరించినప్పుడు సుదీర్ఘంగా అణచివేతకు గురైన జాతి గళం విప్పినప్పుడు ఇలాంటి క్షణాలు చాలా అరుదుగా మాత్రమే సంభవిస్తాయి. ఇప్పుడు మనం ఒక నవ శకంలోకి అడుగుపెడుతున్నాం. ఈ కొత్త శకంలో న్యూయార్క్ ప్రజలు స్పష్టత, దార్శనికత, ధీరత్వంతో కూడిన నాయకత్వాన్ని చూస్తారు' అనే నెహ్రూ వ్యాఖ్యలను ఆయన ఉటంకించడం తద్వారా నవచరిత్రకు మలుపుగా నిలిచారు అని చెప్పవచ్చు. ఆ క్రమంలోనే 'న్యూయార్క్ నగర మేయర్ ఎన్నిక రాజకీయ రాజవంశాన్ని కూల్చివేసింది. ఇకపై మా పోరు మరింతగా పెరుగుతుంది. ఈ తీర్పు మార్పుకు సంకేతంగా నిలిచింది. మా భవిష్యత్తు మా చేతుల్లోనే ఉంది' అని జోహ్రాన్ మమ్దానీ వ్యాఖ్యానించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు.
అమెరికాలో సంప్రదాయ వాద భావజాలం వేళ్లూనుకుంటున్న తరుణంలో వామపక్ష సమర్థకులు డెమోక్రటిక్ పార్టీ వైపుగా పయనించడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. 'డెమోక్రటిక్ పార్టీలో ఉన్న పురోగామి శక్తులు నీరుగారిపోకుండా మరింతగా తమ స్థానాన్ని పటిష్టపరుచుకొనేందుకు జోహ్రాన్ మమ్దానీ సాధించిన విజయం ఎంతగానో స్ఫూర్తినిస్తుంది' అని చెప్పవచ్చు. పెట్టుబడిదారి మరియు సామ్రాజ్యవాద విధానాలకు 'ప్రత్యామ్నాయ సంకేతం'గా జోహ్రాన్ మమ్దానీని భావించవచ్చు. అయితే ఆయన గెలుపుని స్వల్ప విజయంగానే భావించవచ్చు. ఏది ఏమైననూ డెమోక్రటిక్ పార్టీలోనే అనేక సవాళ్లను అధిగమించి ఆయనే సాధించిన విజయం ప్రపంచవ్యాప్తంగా 'కమ్యూనిస్టులకు కాంతిరేఖ'గా కనిపించడం మూలంగా హర్షాతిరేకాలు మిన్నంటాయి. మొత్తంగా న్యూయార్క్ మేయర్ ఎన్నిక అమెరికా చరిత్రలోనే విశిష్ట ప్రాధాన్యతని సంతరించుకుంది. నేడు అమెరికాలోని ప్రజానీకం ముఖ్యంగా యువతి కమ్యూనిజంపై ఆసక్తిని కనబరచడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఈ క్రమంలోనే 'అమెరికాలో సామ్రాజ్యవాద శక్తులు విజృంభిస్తున్న వేళ న్యూయార్క్ మేయర్ గాను జోహ్రాన్ మమ్దానీ గెలుపు ప్రపంచవ్యాప్తంగా వామపక్ష శక్తులకు ఎడారిలో ఒయాసిస్సుల నూతన ఉత్సాహాన్ని అందించింది' అని నిర్దిష్టంగా చెప్పవచ్చు. అంతిమంగా 'న్యూయార్క్ మేయర్ గాను జోహ్రాన్ మమ్దానీ గెలుపు ప్రపంచవ్యాప్తంగా సోషలిస్ట్ శక్తుల ప్రాముఖ్యతను ప్రపంచ వేదిక మీదికి తీసుకువచ్చి నవచరిత్రకు మలుపుగా నిలిచింది' అని ఘంటాపథంగా చెప్పవచ్చు.

-జె.జె.సి.పి. బాబూరావు
రీసెర్చ్ స్కాలర్

## నోబెల్ శాస్త్రవేత్త జేమ్స్ డి వాట్సన్ కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

ధ్రువీకరించింది మెలికలు తిరిగిన నిచ్చెన ఆకారంలో ఉన్న డీఎన్ఏ నిర్మాణాన్ని డబుల్ హెలికల్ స్ట్రక్చర్ అని పిలుస్తారు. ఈ అమరికను కనుగొన్నందుకు బ్రిటన్ శాస్త్రవేత్త ఫ్రాంసిస్ క్రిక్, మారిస్ విల్కిన్స్‌లతో కలిసి జేమ్స్ డీ వాట్సన్ 1962లో వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందారు. డీఎన్ఏకు సంబంధించి రొసాలిండ్ ఫ్రాంక్లిన్, మారిస్ విల్కిన్స్ రూపొందించిన ఎక్స్ రే చిత్రాల ఆధారంగా వాట్సన్, క్రిక్‌లు 1953లో డబుల్ హెలికల్ స్ట్రక్చర్‌ను వివరించారు. అయితే, 1958లోనే రోసాలిండ్ ఫ్రాంక్లిన్ కన్నుమూయడంతో ఆమెకు నోబెల్ బహుమతి దక్కలేదు. జేమ్స్ డీ వాట్సన్ 1928లో చికాగోలో జన్మించారు. యూనివర్సిటీ ఆఫ్ చికాగోలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఆయన ఆ తరువాత ఇండియానా యూనివర్సిటీలో జన్యుశాస్త్రంలో పీహెచ్‌డీ చేశారు. 1951లో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన కావెండిష్ లేబొరేటరీలో చేరారు. అక్కడే ఆయనకు క్రిక్ పరిచయమయ్యారు. ఆ తరువాత ఇద్దరూ కలిసి డీఎన్ఏ అమరిక గురించి తెలుసుకునేందుకు విస్తృత పరిశోధనలు చేశారు. చివరకు జీవం గురించి కీలక రహస్యాన్ని ఛేదించారు. మానవ జన్యుక్రమాన్ని తెలుసుకునేందుకు ప్రారంభించిన హ్యుమన్ జీనోమ్ ప్రాజెక్టుకు జేమ్స్ 1990లో నేతృత్వం వహించారు. అయితే ప్రభుత్వ విధానాలతో విభేదించి కొంత కాలానికే తప్పుకున్నారు. జేమ్స్ తీరు కొన్ని సార్లు వివాదాలకూ దారి తీసింది. 2007లో ఓ పత్రికా ఇంటర్వ్యూలో ఆయన కామెంట్స్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆఫ్రికా జాతీయులతో పోలిస్తే శ్వేతజాతీయుల మేధోసామర్థ్యం ఎక్కువని కామెంట్ చేయడంపై కలకలం రేగింది. ఇక వాట్సన్, క్రిక్‌ల ఆవిష్కరణ జీవశాస్త్రంలో అనేక మార్పులను తెచ్చింది. జెనెటిక్ ఇంజినీరింగ్, జీన్ థెరపీ, బయోటెక్నాలజీ వంటి ఆధునిక శాస్త్రాలకు పురుడు పోసింది. డీఎన్ఏ ఆవిష్కరణకు సంబంధించి తన అనుభవాలను వివరిస్తూ వాట్సన్ 1968లో ది డబుల్ హెలిక్స్ అనే పుస్తకాన్ని కూడా రాశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967